Published by Telangana
TS-25-0034017
# సత్యమేవ జయతే
తెలుగు దినపత్రిక
- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్
సంపుటి : 01 సంచిక : 164 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ సోమవారం 23-06-2025 పేజీలు :12 వెల :2/-

విలేఖర్లు కావలెను
ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో
జిల్లాలు,నియెజకవర్గాలు
మండలాల వారీగా
" సత్యమేవ జయతే "
తెలుగు దినపత్రికకు
రిపోర్టర్లు కావలెను
ఆసక్తి ఉన్నవారు ఈ నెంబర్ కి సంప్రదించగలరు
J.BHASKER
Managing Director
PH ; 9398191920
P.AARYA NAYAK
Joint MBNR District Bureau
PH ; 9281116767
SHADNAGAR

ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా యుద్ధ భయం నెలకొంది. ఇప్పటికే కొన్ని దేశాలు ఒకదానిపై ఒకటి దాడులు చేసుకుంటూ విధ్వంసం కలిగిస్తున్నాయి. ముఖ్యంగా రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయిల్- పాలస్తీనా, ఇజ్రాయిల్-ఇరాన్ మధ్య భీకరంగా దాడులు జరుగుతున్నాయి. దీంతో ఆయా దేశాల్లో విపరీతమైన ఆస్తి, ప్రాణ నష్టాలు సంభవిస్తున్నాయి. అప్పటి వరకూ భవనాల్లో విలాసవంతమైన జీవితం గడిపినవారు సైతం నేడు ఆస్తులు, డబ్బును పోగొట్టుకుని ఇతర దేశాలు అందించే ఆహారం కోసం ఎదురుచూస్తున్న ఘటనలు మనకు పేపర్లు, టీవీల్లో ప్రసారమవుతున్నాయి. ఈ నేపథ్యంలో మన దేశంలోని ఆర్థిక కొందరు నిపుణులు పలు విలువైన సూచనలు చేస్తున్నారు. భారతీయులు తమ పొదుపులను కాపాడుకోవడానికి, ఆస్తులను భద్రపర్చుకోవడానికి, యుద్ధ సమయంలో ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూసుకోవడానికి జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు.

## ప్రపంచాన్ని వణికిస్తున్న
# యుద్ధ భయం..



2



## జగన్ పబ్లిసిటీ కోసం ప్రజల ప్రాణాలు గాల్లో కలుపుతున్నారు: గొట్టిపాటి

అమరావతి: ప్రజల్లో ఆదరణ ఉందని చూపడం కోసం ఎపి మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి అమాయకులను బలిగొంటున్నారని ఎపి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. తన పబ్లిసిటీ కోసం ప్రజల ప్రాణాలు గాల్లో కలుపుతున్నారని మండిపడ్డారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బెట్టింగ్ లో డబ్బు(%వీశీఅవం ఎవ్‌ఱఅస్త్ర%) పోగొట్టుకుని చనిపోయిన వ్యక్తి విగ్రహావిష్కరణకు వెళ్లి%శొ%మరో రెండు నిండు ప్రాణాలు బలితీసుకున్నారని విమర్శించారు. వాహనం ఢీకొన్న వెంటనే ఆసుపత్రికి తరలిస్తే సింగయ్య ప్రాణం నిలబడేదని ఆవేదనను వ్యక్తం చేశారు. చేసిన పనికి కనీసం పశ్చాత్తాపం కూడా లేదని గొట్టిపాటి రవికుమార్ దుయ్యబట్టారు.

# బాంబు పేల్చిన ఇరాన్..



### 'హర్మూజ్ జలసంధి' మూసివేత!

టెహ్రాన్: తమ దేశంలోని అణుస్థావరాలే లక్ష్యంగా అమెరికా, ఇజ్రాయెల్ దాడులు చేస్తున్న నేపథ్యంలో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఇరాన్ ప్రపంచదేశాలకు షాక్ ఇచ్చింది. ప్రపంచ చమురు మార్కెట్‌కు కీలకంగా ఉన్న హర్మూజ్ జలసంధినిమూసివేస్తున్నట్లు తీసుకున్న నిర్ణయానికి ఇరాన్ పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ప్రపంచవ్యాప్తంగా రోజువారి చమురు అవసరాల్లో 20 శాతం హర్మూజ్ ద్వారానే రవాణా అవుతుంది. దీంతో దీన్ని మూసివేయడం ద్వారా శత్రువులపై ప్రతీకారం తీర్చుకోవడమే కాక.. ప్రపంచదేశాల మద్దతును కూడగట్టుకోవాలనే యోచనలో

మిగతా 2లో





## మూడున్నరేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి తీరుతాం

హైదరాబాద్: రానున్న మూడున్నరేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి తీరుతామని, లేకపోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగబోమని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లా, నకిరేకల్ మినీ స్టేడియంలో స్థానిక ఎంఎల్ఎ వేముల వీరేశం ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపిక చేసిన 3,500 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ నాయకులు రప్పా రప్పా అంటూ ఫ్లెక్సీలు వేసుకుంటున్నారని, ఇది దేనికి సంకేతమని రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శాంతిభద్రతలతో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ఏం చేయాలనుకుంటున్నారని ప్రశ్నించారు. తమ ప్రభుత్వానికి శాంతిభద్రతల విషయంలో చిత్తశుద్ధి ఉందన్నారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం

మిగతా 2లో

## కూటమి ప్రభుత్వం తొలి ఏడాది పాలనపై సమీక్షకు రంగం సిద్ధం



టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన తొలి ఏడాది పాలనను సమీక్షించేందుకు పూర్తి స్థాయిలో సన్నద్ధమవుతోంది. జూన్ 23న అమరావతిలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించనున్న సమీక్షా సమావేశం కీలకంగా ఉండనుంది.ఈ సమావేశంలో పాలనపరమైన ప్రగతి, అమలైన సంక్షేమ కార్యక్రమాలు, శాఖల పరిధిలో చేపట్టిన చర్యలు, భవిష్యత్ లక్ష్యాలపై మంత్రిమండలి సభ్యులు, ఉన్నతాధికారులతో సమగ్రంగా చర్చించనున్నారు. మూడు పార్టీల కూటమి అధికారంలోకి వచ్చిన తేదీ అయిన జూన్ 12న ఈ సమీక్షా కార్యక్రమం జరగాల్సి ఉండగా, అహ్మదాబాద్ సమీపంలో చోటు చేసుకున్న విమాన ప్రమాదం నేపథ్యంలో అది వాయిదా వేయాల్సి వచ్చింది.తాజాగా నిర్ణయించిన తేదీపై సమావేశం నిర్వహించి, తొలి ఏడాదిలో తీసుకున్న కీలక నిర్ణయాలు, సాధించిన పురోగతి,

మిగతా 2లో



2

## విశాఖ లో సరికొత్త రికార్డు : లోకేష్

## ఆయుధాలు వదిలి జన స్రవంతిలో చేరాలి.. లేదంటే మావోయిస్టులను లేకుండా చేస్తాం: అమిత్ షా



2



## కెసిఆర్‌కు రేవంత్ సర్కారే రక్షణ కవచం:బండి సంజయ్

2లో

## కూటమి ప్రభుత్వం మరోసారి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తోంది



2లో

# ప్రపంచాన్ని వణికిస్తున్న యుద్ధ భయం..

పొదుపు, పెట్టుబడులు, డాక్యుమెంట్లు, బీమా తదితర వాటి విషయంలో వారిచ్చే సూచనలు, సలహాలు ఇలా ఉన్నాయి.
ప్రతి కుటుంబం సుమారు ఆరు నుంచి ఏడాదికి అయ్యే ఖర్చును అత్యవసర నిధిగా దాచుకోవాలి. దాని కోసం సుమారు రూ.25 వేల నుంచి రూ.లక్ష వరకు పక్కన పెట్టుకోవాలి. దీనిలో పాటు బంగారు నాణేల కొనుగోలు, సావరిన్ గోల్డ్ బాండ్ల (ఎస్జీబీ)లో పెట్టుబడులు ఉపయోగంగా ఉంటాయి. 1962, 1967, 1971 యుద్ధ సమయాల్లో బంగారం అత్యంత నమ్మకమైన పెట్టుబడిగా మారింది. ముఖ్యమైన డాక్యుమెంట్లను భద్రపర్చుకోవడం అత్యంత కీలక అంశం. ఆధార్, పాన్, బీమా పత్రాలు, గుర్తింపు పత్రాలను వాటర్ ప్రూఫ్ కవర్లలో దాచుకోవాలి. అలాగే డిజిటల్ గా అంటే డిజిలాకర్, గూగుల్ డ్రైవ్, యూఎస్బీలతో స్టోరేజీ చేసుకోవాలి.అనుకోకుండా యుద్ధం సంభవిస్తే రూపాయి విలువ క్షీణించే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో మీ పొదుపులో కొంత మొత్తాన్ని యూఎస్ డాలర్, యూరో, సింగపూర్ డాలర్ వంటి విదేశీ కరెన్సీలలో పెట్టుబడి పెట్టండి. మన దేశంలో అనేక బ్యాంకులు విదేశీ కరెన్సీ ఖాతాలను, డిజిటల్ ప్లాట్ ఫామ్ లను అందజేస్తున్నాయి. అలాగే విదేశీ ఈక్విటీలు, బాండ్లలో పెట్టుబడి పెట్టే గ్లోబల్ మ్యూచువల్ ఫండ్స్, ఈటీఎఫ్ లలో డబ్బులను ఇన్వెస్ట్ చేసుకోవాలి.ఇంటిలోని కుటుంబ సభ్యులకు మూడు నుంచి ఆరు నెలల వరకూ సరిపోయేలా ఆహార ధాన్యాలు, పప్పుదినుసులు, బియ్యం, సిలిండర్లను కొనుగోలు చేసి నిల్వ చేసుకోవాలి. వీటిని ఇ-కామర్స్ సంస్థల నుంచి ఒకేసారి కొనుగోలు చేస్తే చాలా సొమ్ము ఆదా చేసుకోవచ్చు.స్థిరత్వాన్ని అందించే ఎఫ్ఎంసీజీ, ఫార్మాస్యూటికల్స్, ప్రభుత్వ రంగ యుటిలిటీలు తదితర రక్షణ రంగాల్లో పెట్టుబడులు పెట్టడం మంచిది. ప్రభుత్వ బాండ్లు, ఆర్ బీఐ ఫ్లోటింగ్ రేట్ బాండ్లు, పన్ను రహిత మౌలిక సదుపాయాల బాండ్లు మంచి రాబడినివ్వడంతో పాటు తక్కువ రిస్కు కలిగి ఉంటాయి.మీ కుటుంబ సభ్యులకు ఆరోగ్య, జీవిత బీమాలు తప్పనిసరిగా తీసుకోవాలి. అనుకోకుండా కలిగే నష్టాల నుంచి అవి ఉపశమనం కలిగిస్తాయి. సరిహద్దు ప్రాంతాల్లో నివసించే వారు వీటితో పాటు ఇంటి బీమా పాలసీలను తీసుకోవడం ఉత్తమం.ఒక జీతంపై ఆధారపడేవారు ప్రత్యామ్నాయ ఆధార వనరును కూడా వెతుక్కోవాలి. రిమోట్ ఫ్రీలాన్సింగ్, కంటెంట్ డెవలప్మెంట్, బోధన వంటిని ఎంపిక చేసుకోవాలి. ఎందుకంటే యుద్ధ సమయంలో రవాణా, ఆతిథ్యం, నిర్మాణ రంగాలు మూతపడతాయి. వాటిపై ఆధారపడిన వారికి ఉపాధి ఉండదు. అత్యవసర సమయంలో ప్రమాదకర ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లడం చాలా అవసరం. దాని కోసం ముందుగానే ప్రణాళిక వేసుకోవాలి.

# మూడున్నరేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి తీరుతాం

కలిగిస్తే ప్రజలే వాళ్లకు బుద్ధి చెబుతారని అన్నారు.మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. పేదోడి ఇంటికలను నెరవేర్చడమే ఇందిరమ్మ రాజ్యం, కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ముఖ్యమంత్రి సహచర మంత్రులు అందరం కలిసి ప్రణాళిక రూపొందించి ముందుకెళ్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల కాలంలో 93 వేలు ఇల్లు మొదలుపెట్టి 66 వేలు పూర్తి చేసి 30 వేలు మొండిగోడలు మిగిల్చిందన్నారు. ప్రతి ఎన్నికలు వచ్చినప్పుడు ప్రకటనలు, పబ్లిసిటీ తప్ప చేసింది శూన్యమని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని, ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లు చొప్పున మంజూరు చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలను ఎంపిక చేస్తున్నామని తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేద వాడి ఇంటి కలను నెరవేర్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందని విమర్శించారు. 8 లక్షల 19 కోట్ల రూపాయలు అప్పు చేసిందని చెప్పారు. దానికి నెలకు రూ.6,500 కోట్లు అసలు, వడ్డీ కలిపి తాము బ్యాంకులకు చెల్లిస్తున్నామని తెలిపారు.. అప్పు ఉన్న మాట వాస్తవం. అప్పు పుట్టని మాట వాస్తవం..అయినా ఎక్కడ కూడా తగ్గకుండా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో 8 లక్షల 60 వేల దరఖాస్తులు వచ్చాయని, ఆగస్టు 15 నాటికి వీటిలో న్యాయమైన వాటిని పరిష్కరించి రైతులకు స్వాతంత్ర్యాన్ని కల్పించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. నకిరేకల్ శాసనసభ్యుడు కోరిన విధంగా వారం రోజుల్లో రామన్నపేట, నకిరేకల్ తహసిల్దార్ కార్యాలయాలకు భవనాలను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం అధికార యంత్రాంగం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో నిబంధనలు సడలించాలని కోరారు. సన్న బియ్యం, రైతు భరోసా, బీమా అన్నింటి పట్ల ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతున్నదని తెలిపారు. భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క ఇల్లు కూడా కట్టలేదని విమర్శించారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ.. దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పిలుపునిచ్చిన గరీబీ హఠావోకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. భూమి ఉన్న ప్రతి వ్యక్తికి భూ భారతి చట్టం ఒక వరం అన్నారు. ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల జాబితా తయారుచేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్, నెల్లికంటి సత్యం, శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామేలు, శాసనమండలి మాజీ ఛైర్మన్ నేతి విద్యాసాగర్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్ఛార్జి అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమీత్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జెడ్పి సిఒఒ శ్రీనివాసరావు, బిసి కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పూజార్ల శంబయ్య, నకిరేకల్ మున్సిపల్ ఛైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, వ్యవసాయ కమిటీ మార్కెట్ ఛైర్మన్ గుత్తా మంజుల మాధవరెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బాంబు పేల్చిన ఇరాన్..

ఇరాన్ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ నిర్ణయం ద్వారా భారత్‌పై కూడా తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది.భారత్ తన అవసరాల్లో 90 శాతం ముడి చమురును విదేశాల నుంచి ఎగుమతి చేసుకుంటోంది. అందులో 40 శాతం హర్మూజ్ జలసంధి (%నశీతీఎబఓ 
ఫ్తీుఖ%) ద్వారానే రవాణా అవుతోంది. దీంతో ప్రభుత్వం తన 74 రోజుల చమురు నిల్వలను తగ్గించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అంతేకాక.. అంతర్జాతీయ మార్కెట్‌లో ఈ నిర్ణయం రూపాయి విలువపైనా పడుతుంది. ప్రపంచదేశాలు వినియోగించే లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్ఎన్జి)లోనూ 20 శాతం ఇక్కడి నుంచే సరఫరా జరుగుతోంది. ఈ నౌకలన్నీ హర్మోజ్ జలసంధి మీదుగానే రాకపోకలు సాగించాలి. ఇప్పుడు ఈ జలసంధిని మూస్తూ ఇరాన్ తీసుకున్న నిర్ణయం కారణంగా భారత్‌లో ఇంధన ధరలు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.ఇరాన్ అన్నంత పనీ చేసింది. భారత్‌తో సహా ప్రపంచ దేశాల నెత్తిన పిడుగు వేసింది. గత కొద్ది రోజులుగా హర్మూజ్ జలసంధిని మూసివేస్తామని బెదిరిస్తున్న ఇరాన్.. అన్నంత పనీ చేసింది. హార్ముజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు స్పష్టం చేసింది. హార్ముజ్ జలసంధి మూసివేతకు ఆ దేశ పార్లమెంట్ ఆమోద ముద్ర వేయడంతో ఇరాన్ ఈ నిర్ణయం తీసుకుంది.%ఇరాన్ అన్నంత పనీ చేసింది. భారత్‌తో సహా ప్రపంచ దేశాల నెత్తిన పిడుగు వేసింది. గత కొద్ది రోజులుగా హార్ముజ్ జలసంధిని మూసివేస్తామని బెదిరిస్తున్న ఇరాన్.. అన్నంత పనీ చేసింది. హార్ముజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు స్పష్టం చేసింది. హార్ముజ్ జలసంధి మూసివేతకు ఆ దేశ పార్లమెంట్ ఆమోద ముద్ర వేయడంతో ఇరాన్ ఈ నిర్ణయం తీసుకుంది.అమెరికా దాడుల తర్వాత ఓపిక నశించిన ఇరాన్ ఇక హార్ముజ్ జలసంధి మూసివేతే లక్ష్యంగా పావులు కదిపింది. దీనికనుగుణంగా పార్లమెంట్ ద్వారా ఆమోద ముద్ర వేయించుకున్న ఇరాన్.. ప్రపంచ దేశాలకు ఎంతో కీలకమైన ఆ జలసంధిని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యే అవకాశముంది. ఇరాన్ నిర్ణయం, ముడి చమురు ధరల పెరుగుదలకు దారితీయనుంది.హార్ముజ్ జలసంధి ద్వారా ప్రపంచానికి 20 శాతం ముడి చమురు సరఫరా అవుతుంది. క్రూడాయిల్, గ్యాస్ దిగుమతులపై ఆధారపడ్డ భారత్ లాంటి దేశాలపై ఇరాన్ తీసుకున్న నిర్ణయం తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. నిత్యం హార్ముజ్ జలసంధి ద్వారా భారత్‌కు చేరే ముడి చమురు సుమారు 15 లక్షల బ్యారెళ్లు. ఈ రవాణా ఆగిపోయిందంటే.. రోజుకు 10 నుంచి 12 కోట్ల లీటర్ల పెట్రోలు ఉత్పత్తి నిలిచిపోనుంది. అయితే భారత్ ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తోంది. అమెరికా, రష్యాల నుంచి చమురు దిగుమతి పెంచేందుకు అడుగులు వేస్తోంది. ఇరాన్ నిర్ణయంతో ప్రపంచ దేశాలు క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనే అవకాశాలే ఎక్కువ..!
ఇతర ఆసియా దేశాల మాదిరిగానే, భారతదేశం తన చమురు అవసరాలలో ఎక్కువ భాగాన్ని మధ్యప్రాచ్య దేశాల నుండి దిగుమతి చేసుకుంటుంది. భారతదేశ చమురు, గ్యాస్‌లో దాదాపు 50 శాతం హార్ముజ్ జలసంధి నుండి వస్తుంది. భారతదేశం తన %వాచీ+%లో 40 శాతం ఖతార్ నుండి, 10 శాతం ఇతర గల్ఫ్ దేశాల నుండి దిగుమతి చేసుకుంటుంది. చమురు గురించి చెప్పాలంటే, భారతదేశం 21 శాతం ఇరాక్ నుండి మిగిలినది ఇతర గల్ఫ్ దేశాల నుండి దిగుమతి చేసుకుంటుంది. ఇరాన్ ఈ మార్గాన్ని మూసివేస్తే, భారతదేశంలో చమురు ధరలు ఆకాశాన్నంటుతాయన్న ఆందోళనలు మొదలయ్యాయి. అలాగే, భారతదేశం నుండి గల్ఫ్ దేశాలకు ఎగుమతి చేసే వస్తువులు కూడా ఎక్కువ దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఇది ఎగుమతి ఖర్చును పెంచుతుంది.ముఖ్యంగా గాజాలో ఇరాన్ మద్దతుగల హమాస్‌ను నిర్మూలించడానికి ఇజ్రాయెల్ సైనిక చర్యను ప్రారంభించినప్పటి నుండి రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. 2023 అక్టోబర్ 7న దక్షిణ ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి తర్వాత ఈ ఆపరేషన్ తీవ్రమైంది.

# ఆయుధాలు వదిలి జన ప్రవంతిలో చేరాలి.. లేదంటే మావోయిస్టులను లేకుండా చేస్తాం: అమిత్ షా

కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంచలన ప్రకటన చేశారు. నక్సలిజానికి వ్యతిరేకంగా నిర్ణయాత్మక పోరాటాన్ని ప్రకటించారు. మార్చి 31, 2026 నాటికి దేశం నుండి నక్సలైట్లను పూర్తిగా నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఈ దిశలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేగంగా కలిసి పనిచేస్తున్నాయని ఆయన అన్నారు. ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో సమీక్ష నిర్వహించారు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సమీక్ష నిర్వహించారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంచలన ప్రకటన చేశారు. నక్సలిజానికి వ్యతిరేకంగా నిర్ణయాత్మక పోరాటాన్ని ప్రకటించారు. మార్చి 31, 2026 నాటికి దేశం నుండి నక్సలైట్లను పూర్తిగా నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఈ దిశలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేగంగా కలిసి పనిచేస్తున్నాయని ఆయన అన్నారు. ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో సమీక్ష నిర్వహించారు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సమీక్ష. సమావేశానికి ఏపీ, తెలంగాణ డీజీపీలతో పాటు మావోయిస్టు ప్రభావితప్రాంత రాష్ట్రాల డీజీపీలు హాజరయ్యారు.వర్షాకాలం సీజన్‌లోనూ నక్సల్స్‌ను విశ్రాంతి తీసుకోనీయమని, నక్సల్స్ ఏరివేత ఆపరేషన్ ఆ సీజన్‌లోనూ కొనసాగుతుందని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా హెచ్చరించారు. నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదని అమిత్ షా పునరుద్ఘాటించారు. ఆయుధాలు వదిలి జనజీవన ప్రవంతిలో కలవాలని విజ్ఞప్తి చేశారు.
గత ఏడాది జనవరి నుంచి రాష్ట్రంలోని వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 400 మంది నక్సల్స్‌ను భద్రతా బలగాలు మట్టుబెట్టాయన్నారు. ప్రతిసారి రుతుపవనాల సీజన్‌లో సహజంగా నక్సల్స్ రెస్ట్ తీసుకుంటూ ఉంటారని, కానీ ఈసారి ఆ సీజన్‌లోనూ వారిని నిద్ర పోనీయమని, 2026, మార్చి 31నాటికి నక్సల్స్ నిర్మూలన లక్ష్యం సాధించే దిశగా మరింత ముందుకు దూసుకు వెళ్తామని చెప్పారు. నక్సల్స్ లొంగిపోవాలని, లొంగుబాటు పాలసీని అందిపుచ్చుకుని ప్రయోజనాలు పొందాలని పిలుపునిచ్చారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపట్టిన కొత్త నక్సల్ లొంగుబాటు విధానాన్ని హోంమంత్రి అమిత్ షా ప్రశంసించారు. ఇది సానుకూల చొరవ అని, ప్రధాన ప్రవంతిలోకి తిరిగి వచ్చే వారికి మెరుగైన భవిష్యత్తు, గౌరవప్రదమైన జీవితం కోసం అవకాశం కల్పిస్తుందని ఆయన అన్నారు. హింసా మార్గాన్ని విడిచిపెట్టి దేశ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని నక్సలైట్లకు ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివృద్ధి చెందిన భారతదేశం అనే దార్శనికతను ప్రస్తావిస్తూ, ఈ కల మౌలిక సదుపాయాలు, ఆవిష్కరణలు, ఆర్థిక పురోగతికి మాత్రమే పరిమితం కాదని, ఇది సకాలంలో న్యాయం, సామాజిక స్థిరత్వంపై కూడా దృష్టి పెడుతుందని అమిత్ షా అన్నారు. నక్సలిజం వంటి సమస్యల నుండి భారతదేశాన్ని విముక్తి చేయడం ద్వారా మాత్రమే నిజమైన అభివృద్ధిని నిర్ధారించవచ్చని ఆయన అన్నారు. కేంద్రం, రాష్ట్రం ఒకే నిబద్ధతతో కలిసి పనిచేయడం కొనసాగిస్తే, నిర్ణీత సమయం కంటే ముందే నక్సలిజాన్ని నిర్మూలించవచ్చని అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు.

# కూటమి ప్రభుత్వం మరోసారి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తోంది: జగన్

ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం మరోసారి భారత రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తోందని, రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసేలా వ్యవహరిస్తోందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎండీసీ) ద్వారా జూన్ 24న నిబంధనలకు విరుద్ధంగా, మునుపెన్నడూ లేని విధంగా నాన్-కన్వర్టబుల్ డిబెంచర్ల (ఎన్సీడీ) రూపంలో బాండ్ల జారీకి ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఆయన పలు కీలక అంశాలను లేవనెత్తుతూ ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు.
రాష్ట్ర శాసనసభ ఆమోదం లేకుండా రాష్ట్ర ఖజానా నుంచి నిధుల ఉపసంహరణకు వీలు కల్పిస్తూ, ప్రైవేటు పార్టీలకు రాష్ట్ర సంచిత నిధి (కన్సాలిడేటెడ్ ఫండ్ ఆఫ్ ది స్టేట్)ని అందుబాటులోకి తెస్తున్నారని జగన్ ఆరోపించారు. ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 203, 204లను పూర్తిగా ఉల్లంఘించడమేనని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, రాష్ట్ర సంచిత నిధిని హామీగా చూపి ఏపీఎండీసీ రుణాలు సేకరించడానికి అనుమతించడం ఆర్టికల్ 293(1)కి విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు.
ఏపీఎండీసీకి భవిష్యత్తులో వచ్చే ఆదాయం మొత్తంపైనా బాండ్ హోల్డర్లకు ప్రత్యేక హక్కు కల్పించారని, దీనికి అదనంగా సుమారు రూ.1,91,000 కోట్ల విలువైన ప్రభుత్వ ఖనిజ సంపదను కూడా ఎన్సీడీ బాండ్ హోల్డర్లకు తాకట్టు పెడుతున్నారని జగన్ ఆరోపించారు. ఇది రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు.ఈ వ్యవహారంపై ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కేసు విచారణలో ఉందని, దీనిని విచారణకు స్వీకరించిన న్యాయస్థానం ప్రతివాదులందరికీ కౌంటర్లు దాఖలు చేయాలని నోటీసులు కూడా జారీ చేసిందని జగన్ గుర్తు చేశారు. విషయం న్యాయస్థానం పరిధిలో ఉన్నప్పుడు, ప్రభుత్వం ఏపీఎండీసీని బాండ్ల జారీకి అనుమతించడం ఎంతమాత్రం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు.'
'రాష్ట్ర భవిష్యత్తును, భారత రాజ్యాంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వం వ్యవహరించడం తీవ్ర విచారకరం" అంటూ వైసీపీ అధినేత జగన్ తన ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

## కూటమి ప్రభుత్వం తొలి ఏడాది పాలనపై సమీక్షకు రంగం సిద్ధం

పాలనా మార్పులను ప్రభుత్వం విశ్లేషించనుంది. ఈ సమీక్షకు రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, శాఖల ప్రధానులు, ప్రభుత్వ కార్యదర్శులు, మంత్రులు, శాసనసభ, పార్లమెంట్ సభ్యులు హాజరవుతారు. మొదటి ఏడాదిలో చేసిన పనులను సమీక్షించడంతోపాటు, రెండవ ఏడాది కార్యాచరణ, ఆచరణలో పెట్టాల్సిన ప్రణాళికలపై చర్చ సాగనుంది.అటు నాలుగేళ్ల కాలంలో అభివృద్ధి లక్ష్యాలను ఎలా చేరుకోవాలి, ప్రజల ఆశలను ఎలా నెరవేర్చాలి అనే దానిపై చర్చకు అవకాశం ఉంది. గత ప్రభుత్వ కాలంలో రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక సంక్షోభం, పాలనా విపరిణామాల నేపథ్యంలో కొత్త ప్రభుత్వం బహుముఖ అభివృద్ధిపై దృష్టి పెట్టింది.దీర్ఘకాలిక లక్ష్యాల కింద 'స్వర్ణాంధ్ర ఏ2047' పథకం రూపకల్పన జరిగింది. పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణం, పెట్టుబడుల రాక, పరిశ్రమల స్థాపన, యువతకు ఉద్యోగావకాశాల కల్పన వంటి కీలక అంశాలపై వేగంగా చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. సమీక్ష అనంతరం సీఎం చంద్రబాబు మంత్రుల సమక్షంలో విందులో పాల్గొననున్నారు.

## విశాఖ లో సరికొత్త రికార్డు : లోకేష్

అమరావతి: ప్రపంచ రికార్డును బ్రేక్ చేసి ఎపి సరికొత్త చరిత్ర సృష్టించిందని ఎపి మంత్రి నారా లోకేష్ తెలిపారు. విశాఖ లో యోగాంధ్ర నిర్వహణపై గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు ట్వీట్ చేశారని అన్నారు. గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రతినిధుల పోస్టుపై లోకేష్ స్పందించారు. యోగాంధ్ర విషయంలో (%ఖుంవ ీశీస్త్రుఅఎస్త్రతీఖు%) భాగస్వాములైన అందరికీ కృతజ్ఞతలు అని తెలియజేశారు. 3 లక్షల మందితో యోగాంధ్ర నిర్వహించి రికార్డు సృష్టించారంటూ కొనియాడారని చెప్పారు. బ్రాండ్ విశాఖ వేదికగా సరికొత్త రికార్డు సాధించాం అని నారా లోకేష్ ఆనందాన్నివ్యక్తం చేశారు.
రప్పా రప్పా అంటూ ఇరాన్‌ను రప్పాడించిన అమెరికా.. 25 నిమిషాల్లో 3 అణు కేంద్రాలు ధ్వంసం! %దీ%-2 బాంబర్లతో ఇరాన్ అణు స్థావరాలపై అమెరికా విరుచుకుపడింది. ఫోర్డో, నతాంజ్ అణుశుద్ధి కర్మాగారాలపై బంకర్ బస్టర్ బాంబుల వర్షం కురిపించింది. అయితే అమెరికా చెబుతున్నట్టు ఇరాన్ ఇప్పుడు అణుబాంబులు తయారు చేసే కెపాసిటీ కోల్పోయిందా? ఇది గొప్ప విజయమని ట్రంప్, నెతన్యాహు చెబుతుంటే, ఇరాన్ ఎందుకు లైట్ తీసుకుంటోంది? తెలుసుకుందాం.

## రప్పా రప్పా అంటూ ఇరాన్‌ను రప్పాడించిన అమెరికా.. 25 నిమిషాల్లో 3 అణు కేంద్రాలు ధ్వంసం!

ఆపరేషన్ మిడ్‌నైట్ హామర్ ద్వారా, అమెరికా ఇరాన్‌లోని మూడు అణు కేంద్రాలు, ఫోర్డో, నతాంజ్ మరియు ఇస్ఫహాన్‌లను లక్ష్యంగా చేసుకుంది. అమెరికా వైమానిక దళం ఈ ఆపరేషన్‌ను 25 నిమిషాల్లో నిర్వహించింది. అమెరికా 7 %దీ%-2 బాంబర్ల నుండి ఇరాన్‌లోని ఈ ప్రదేశాలపై 12 భారీ బాంబులను జారవిడిచింది. ఈ మిషన్‌లో దాదాపు 125 అమెరికా యుద్ధ విమానాలు కూడా పాల్గొన్నాయి.ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్ పేరుతో ఇరాన్ అణు కేంద్రాలపై బంకర్ బస్టర్ బాంబులతో విరుచుకుపడ్డాయి అమెరికా బాంబర్లు. ఇరాన్‌లోని అతి పెద్ద అణు ఇంధన కర్మాగారం ఫోర్డోపై 6 బాంబర్లతో 12 మ్యాసివ్ ఆర్డినెన్స్ పెనిట్రేటర్ బాంబులు ప్రయోగించింది అమెరికా. ఇక నతాంజ్ యురేనియం శుద్ధి స్థావరంపై 2 బంకర్ బస్టర్ బాంబులు జారవిడిచింది. ఒక్కో బాంబు 13,600 కిలోల బరువు ఉంటుంది. 6 మీటర్ల పొడవుండే దీనిలో 2,700 కిలోల పేలుడు పదార్థం అమరుస్తారు. ఇది భూగర్భంలో 60 మీటర్ల లోతుకు చొచ్చుకు వెళ్లాక పేలుతుంది. ఫోర్డో అణుకేంద్రం కొండల్లో 80 మీటర్ల లోతులో ఉండడంతో%ఔ%వరుసగా 12 బాంబులు ప్రయోగించింది అమెరికా. ఇక నతాంజ్, ఇస్ఫహాన్ అణు స్థావరాలపై జలాంతర్గాముల నుంచి 30 తోమహాక్ మిస్సైల్స్‌తో అమెరికా దాడులు చేసింది.ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్ వివరాలను అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్. ఫోర్డు వెల్లడించారు. నతాంజ్ అణు కేంద్రాలపై బంకర్ బస్టర్ బాంబులను ప్రయోగించామన్నారు. ఈ ఆపరేషన్‌లో 125కి పైగా అమెరికా మిలటరీ విమానాలు పాల్గొన్నాయని వెల్లడించారు. అమెరికా నుంచి నాన్‌స్టాప్‌గా ప్రయాణించిన %దీ%-2 బాంబర్లు ఇరాన్‌లోని లక్ష్యాలను ధ్వంసం చేశాయి. 2001 సెప్టెంబర్ 11 తర్వాత ఇదే అతి పెద్ద %దీ%-2 మిషన్ అని అమెరికా వర్గాలు అంటున్నాయి. ఈ మిషన్ తర్వాత, %ఖూ% జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్ జనరల్ డాన్ కేన్ మాట్లాడుతూ, స్టెల్త్ %దీ%-2 బాంబర్లు ఇరాన్‌లోని ఫోర్డో, నతాంజ్ అణు స్థావరాలపై 30,000 పౌండ్ల బంకర్ బస్టర్ బాంబులను జారవిడిచాయని అన్నారు. ఇస్ఫహాన్‌పై టోమాహాక్ క్రూయిజ్ క్షిపణులతో దాడి చేశారు. ఈ ఆపరేషన్‌లో అమెరికా 14 బంకర్-బస్టర్ బాంబులు, 24 కంటే ఎక్కువ టోమాహాక్ క్షిపణులను ఉపయోగించిందని తెలిపారు. "మిస్సోరీలోని ఎయిర్ బేస్ నుండి %దీ%-2 స్టెల్త్ బాంబర్లు బయలుదేరాయి. ఈ మొత్తం ఆపరేషన్ 18 గంటల పాటు కొనసాగింది, దీనిలో చాలా తక్కువ కమ్యూనికేషన్ ఉపయోగించడం జరిగింది. ఈ ఆపరేషన్ ఇరాన్ అణ్వాయుధ మౌలిక సదుపాయాలను తీవ్రంగా నాశనం చేయడానికి రూపొందించాము. ఇది చాలా రహస్య మిషన్, వాషింగ్టన్‌లో చాలా కొద్ది మందికి మాత్రమే దీని గురించి తెలుసు." అని జనరల్ డాన్ కేన్ వివరించారు. "ఇరాన్ అణు స్థావరాలపై అమెరికా బాంబు దాడి చేయడం ద్వారా తమ లక్ష్యం పాలనను మార్చడం కాదు. అమెరికా రక్షణ అధిపతి తన దేశం యుద్ధాన్ని కోరుకోవడం లేదని, అది ఇరాన్ సైనికులను లేదా ప్రజలను లక్ష్యంగా చేసుకోలేదని." జనరల్ డాన్ కేన్ అన్నారు.భారత కాలమానం ప్రకారం అమెరికా ఇరాన్‌పై దాడులు ప్రారంభించింది. ఇరాన్ గగనతలం నుండి బయలుదేరింది. "అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రణాళిక ధైర్యంగా, అద్భుతంగా ఉంది. ప్రపంచం అమెరికా శక్తిని చూసింది. అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడినప్పుడు, ప్రపంచం వినాలి. భూమిపై మరే ఇతర దేశం ఈ ఆపరేషన్ నిర్వహించలేదు" అని అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సేత్ అన్నారు.ఇరాన్‌పై వైమానిక దాడి తర్వాత, డోనాల్డ్ ట్రంప్ దేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ, "గత 40 సంవత్సరాలుగా, ఇరాన్ అమెరికాకు వ్యతిరేకంగా పనిచేస్తోంది. చాలా మంది అమెరికన్లు ఈ ద్వేషానికి బాధితులుగా ఉన్నారు, దీనిని ఇకపై సహించకూడదని నిర్ణయించుకున్నామని ట్రంప్ అన్నారు. "ఇప్పుడు శాంతి లేదా విషాదం ఉంటుంది. ఇంకా చాలా లక్ష్యాలు మిగిలి ఉన్నాయి. త్వరలో శాంతి రాకపోతే, మేము మరింత ఖచ్చితమైన దాడులతో ఇతర లక్ష్యాలపై దాడి చేస్తాము" అని డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు.
అయితే అమెరికా దాడులను ఊహించి ఇరాన్ ముందే జాగ్రత్తపడిందా? తన అణు సామగ్రిని హుటాహుటిన తరలించిందా? అంటే ఫోర్డో న్యూక్లియర్ సైట్ దగ్గర 16 డంప్ ట్రక్కులు ఉన్నట్లు ఉపగ్రహ చిత్రాలు చెబుతున్నాయి. అలాగే, టన్నెల్ ద్వారాల దగ్గర గుట్టలు గుట్టలుగా మట్టిని, చెత్తను డంప్ చేశారు. ఆ ప్రాంతాల్లో అమెరికా అటాక్ చేసినా తట్టుకోవడానికి వీలుగా ఇరాన్ జాగ్రత్త పడినట్లు తెలుస్తోంది. ఈ దాడులకు ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పై క్షిపణులను ప్రయోగించింది ఇరాన్. పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలను ధ్వంసం చేస్తామని వార్నింగ్ ఇచ్చింది.


## కెసిఆర్‌కు రేవంత్ సర్కారే రక్షణ కవచం:బండి సంజయ్

కెసిఆర్‌కు రేవంత్ సర్కారే రక్షణ కవచంలా మారిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ కుటుంబానికి ఎటిఎంలా మారిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో బిజెపిపై విషప్రచారం జరుగుతోందని, ఈ ప్రాజెక్టు విషయంలో తమ పార్టీ స్టాండ్ వెరీ క్లియర్‌గా ఉందని, ప్రధానమంత్రి మోడీ చెప్పిన మాటలే పార్టీ విధానం అన్నారు. ఈ ప్రాజెక్టుపై సిబిఐ విచారణ జరపాలన్నదే తమ డిమాండ్ అన్నారు. గత ఎన్నికల సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిమయమని, దీనిపై సిబిఐ విచారణ జరపాలని రాహుల్ గాంధీ చెప్పిన మాటలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రూ.38 వేల కోట్ల ప్రాజెక్టును రూ.1.2 లక్ష కోట్ల అంచనాలు పెంచిన కెసిఆర్ కుటుంబం వేల కోట్లు దోచుకుందని ఆరోపించారు. ఇన్ని లక్షల కోట్లతో చేపట్టిన ఈ భారీ ప్రాజెక్టుతో ప్రయోజనం లేకుండా పోయిందన్నారు.11 ఏళ్లుగా ప్రధానిగా కొనసాగుతూ నీతివంతమైన పాలన అందిస్తున్న మహానాయకుడు మోడీ ఏ ఆధారాల్లేకుండా కాళేశ్వరం కెసిఆర్ కుటుంబానికి ఎటిఎంగా మారిందని చెబుతారా? ఆలోచించాలని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసిన అధికారులే వందల కోట్లు సంపాదించారంటే, ఇక కెసిఆర్ కుటుంబం ఏస్థాయిలో అవినీతికి పాల్పడిందో అర్థం చేసుకోవచ్చున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ కుటుంబాన్ని వదిలేసి కొందరు అధికారులనే బలి చేయాలనుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు. కెసిఆర్ అవినీతికి పాల్పడ్డారని ఆధారాలున్నా ఇంకా ఎందుకు ఆయనను అరెస్ట్ చేయడం లేదన్నారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విచారణపై తమకు నమ్మకం లేదని, సిబిఐ విచారణ జరపాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అన్నారు. కేబినెట్ ఆమోదం, సబ్ కమిటీ సిఫారుసులతో కాళేశ్వరం కట్టా రని బిఆర్ఎస్ చెబుతుంటే%ఔ% ఆ ఆధారాలు ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. తుమ్మల నాగేశ్వరరావు ఇప్పుడు కూడా మంత్రిగా ఉన్నారు కదా? వాస్తవాలు ఆధారాలతో సహా ప్రజల ముందుంచాలని కోరుతున్నామని అన్నారు.కాళేశ్వరం వల్ల వచ్చిన లాభమేంది? రూ.లక్ష కోట్ల ప్రజా ధనాన్ని దోచుకోవడం తప్ప సాధించిందేముంది? కాళేశ్వరం వల్ల భూగర్భజలాలు పెరిగాయి.. పంట దిగుబడి పెరిగింది.. కాల్వలు నిండాయని చెప్పడం పచ్చి అబద్ధం అని మండిపడ్డారు.

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో గద్దర్ కూతురు గుమ్మడి వెన్నెల ప్రత్యేక పూజలు

శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో వెలసిన 11వ శతాబ్దంలో శ్రీరాముడు ప్రతిష్టించిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో రాష్ట్ర సాంస్కృతిక సారథి కార్పొరేషన్ చైర్ పర్సన్, గద్దర్ కూతురు వెన్నెల ఆదివారం స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు సాయిశివ, ప్రమోద్ లు ఆమెకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు స్వామివారి శేష వస్త్రంతో ఆమెను ఘనంగా సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. చైర్ పర్సన్ వెన్నెల మాట్లాడుతూ శ్రీ బ్రహ్మసూత్ర మరకత లింగానికి పూజ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని, తను కూడా శివుని భక్తురాలు లేనని అన్నారు. మరల సమయం చూసుకొని తన కుటుంబ సభ్యులతో ఆలయానికి వస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మరకత శివాలయానికి సహాయ, సహకారాలు ఉంటాయని భరోసా ఇచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు చైర్పర్సన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ జై జగదాంబ సేవాలాల్ ఆలయానికి హిందూ టెంపుల్ బెల్ ను ప్రధానం చేసిన రాయిలాపూర్ శ్రీమతి శ్రీ తమ్మలి మాధవి సంతోష్ కుమార్.



సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ నర్సాపూర్ మండలంలోని పిల్లికుంట్ల తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ జై జగదాంబ, సేవాలాల్ మహారాజ్ ఆలయానికి "హిందూ టెంపుల్ బెల్" ను ప్రధానం చేసిన రాయిలాపూర్ గ్రామానికి చెందిన శ్రీమతి శ్రీ తమ్మలి మాధవి %ఉ% సంతోష్ కుమార్ గారు.
ఈ సందర్భంగా తండావాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంతోషం వ్యక్తం చేస్తూ వారికి శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి భాషా నాయక్, పెద్దలు కమ్మరి రాజయ్య, మన్నె రాజేశ్వరరావు, మన్నె నర్సింలు, దేవుల నాయక్, అంజ్యా నాయక్, రవి నాయక్ తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ .బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహ ధ్వంసం చేసిన వారిని అరెస్టు చేయాలి. సీఎం జిల్లా లో అంబేద్కర్ పై దాడి చేయడం. బాధాకరం.. ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ...







సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్, జిల్లా,కులక్క చర్ల మండలం, పుట్టపహాడ్ గ్రామంలోదుండుగులు -గుర్తు తెలియని గ్రామ వ్యక్తులు అని గ్రామస్తుల వాధనరోడ్డుపై ధర్నా నిర్వహించడం జరిగింది. అంబేద్కర్ పై దాడి చేయడం వెనుక ఎంత పెద్ద వాళ్లు ఉన్న పట్టుకోవాలని డిమాండ్ చేశారు.
పోలీస్ లు వచ్చి దుండుగులను అతి తొందరగా వెతికి పట్టుకొని అరెస్టు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది వికారాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఆనంద్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహాలపై దాడులు చేయడం సరికాదని విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే వారిని అరెస్ట్ చేసే విధంగా కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు వికారాబాద్ జిల్లాలో ఒక సీఎం ఒక స్పీకర్ ఉన్నప్పటికీ అంబేద్కర్ పై దాడి చేయడం బాధాకరమని ఆయన అన్నారు లేని పక్షంలో వికారాబాద్ ఎస్ పి కార్యాలయం ముట్టడిస్తామని ఆయన అన్నారు. దళిత మేధావులు కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆనంద్ మాదిగ అన్నారు
ఈ కార్యక్రమం లో కులకచర్ల మండల దళిత నాయకులు ఎం ఆర్ పి ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదరణ ఫౌండేషన్ రాందేవ్ ఆసుపత్రి సంయుక్తంగా చిన్న పిల్లలకు ఉచిత వైద్య శిబిరం.





### విశేష ఆదరణతో హర్షం వ్యక్తం చేసిన పిల్లల తల్లిదండ్రులు

సత్యమేవ జయతే ,జూన్ 22, కుత్బుల్లాపూర్ ప్రతినిధి :సమాజానికి నిస్వార్థంగా సేవలు అందించడంలో రాందేవ్ ఆస్పత్రి ముందుంటుందని రాందేవ్ హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు అన్నారు. ఆదివారం ఆదరణ ఫౌండేషన్ (స్వచ్ఛంద సంస్థ) సహకారంతో రాందేవ్ ఆసుపత్రిలో ఒకటి నుండి 16 సంవత్సరాల లోపు పిల్లలకు ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రాందేవ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, డాక్టర్ లక్ష్మీ కమలాకర్ అతిథులుగా హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలకు జనరల్ స్క్రీనింగ్, ఐ చెకప్, ఇతర వ్యాధులను గుర్తించడానికి రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ యోబు మాట్లాడుతూ చిరుప్రాయంలోనే పిల్లలకు ఎలాంటి రోగాలు రాకుండా ఉండడానికి వైద్య శిబిరంలో పలు పరీక్షలు నిర్వహించి పిల్లలకు రోగాల పట్ల అప్రమత్తత ఉండడానికి డాక్టర్లచే పలు సూచనలు చేయించడం జరిగిందన్నారు. పిల్లల వైద్య శిబిరానికి ఆదరణ ఫౌండేషన్ సహకారం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆదరణ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అరగెల రఘునాథ్ బాబు మాట్లాడుతూ రాందేవ్ ఆస్పత్రి వైద్యరంగంలో అందిస్తున్న సేవలు అద్భుతం అని కొనియాడారు. ఈ వైద్య శిబిరంలో రాందేవ్ హాస్పటల్ డాక్టర్ మని కుమార్ , డాక్టర్.దయాకర్ , డాక్టర్ మణి, డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ ప్రిన్సీ , కల్పన మంతెన, లీలా సృజన లు వైద్య సేవలందించారు. కార్యక్రమంలో ఆదరణ ఫౌండేషన్ కోశాధికారి భాను వర కుమార్, ప్రధాన కార్యదర్శి పి మేరీ జోన్స్, ఎ. అనిషా, ఎ. సన్నీ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జాబ్ క్యాలెండరు విడుదల చేయాలి నిరుద్యోగులకు ఉద్యోగాలు వెంటనే ఇవ్వండి.డివైఎఫ్ఐ ఎరుకల సత్యనారాయణ...

### నిరుద్యోగులకు ఉద్యోగాలు వెంటనే ఇవ్వండి.డివైఎఫ్ఐ ఎరుకల సత్యనారాయణ... సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.



వికారాబాద్ జిల్లా కేంద్రంలో సిఐటియూ కార్యాలయంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్యా డివైఎఫ్ఐ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఎరుకల సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు అన్నారు. 10కోట్ల ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలి .రాష్ట్ర ప్రభుత్వా%శీ% ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు అన్నారు నాలుగు లక్షల ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలి. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, ఈ ప్రభుత్వాలకు డిమాండ్ చేయడం జరిగింది. రాజీవ్ యువవికాసం పేరుతో నిరుద్యోగులను మాయలో మత్తులో7 పడగొట్టి ఎన్నికలో పాలకులు గద్దెనెక్కుతున్నారు. ప్రభుత్వాలు మారుతున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడం లేదు. వయసు పై పడిన పెండ్లిలు చేసుకోకుండా ఉద్యోగాలకోసం ఎదురుచూస్తున్నారు. అనేక మంది యువత చెడు మార్గంలో పోతున్నారు. యువ వికాసం లో ఒక్కొకరికి 10లక్షల చొప్పున లోన్లు ఇవ్వాలి నిరుద్యోగులకు ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలనీ, ఈ పాలకులు జాబ్ క్యాలెండర్ విడుదల చెయ్యాలని, పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు పటేల్ వెంకట్ రాంరెడ్డి, మాసాని. వెంకటయ్య, యాదయ్య లాలయ్య కిషన్ శంకర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా

### -ఒక్క రైతుకు కూడా పూర్తిగా జమ కాని రైతు భరోసా నగదు ,రైతుల మనోభావాలను దెబ్బతీసే విధంగా రైతు భరోసా



సత్యమేవ జయతే -యాదాద్రి భువనగిరి యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం మునిరాబాద్ గ్రామంలో వికసిత్ భారత్ మోదీ ప్రభుత్వం 11 ఏళ్ల ప్రస్థానం లో భాగంగా భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పకీర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల ఖాతాల్ లో రైతు భరోసా నగదు జమ చేశామని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఒక్క సారి కళ్ళు పెద్దవి చేసుకుని చూడాలని అన్నారు రాష్ట్రం లో ఏ ఒక్క రైతుకు కూడా రైతు భరోసా నగదు పూర్తిగా జమ కాలేదని కేవలం స్థానిక సంస్థల ఎన్నికల కోసమే ఈ భరోసా నాటకం రాష్ట్ర ప్రభుత్వం లేవనెతింది అన్నారు,రైతు రుణ మాఫీ వంటి ఆరు గ్యారంటీలు అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అందులో ఏ ఒక్కటీ అమలు పరచకుండా మాయమాటలు చెబుతూ ఎన్నికలు సమీపిస్తే మాత్రమే హామీలు గుర్తొస్తాయని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు.భారతదేశాన్ని అంతర్జాతీయ ఉత్పాదక శక్తి కేంద్రంగా మార్చేందుకు ప్రధాని మోదీ 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు,స్వాతంత్ర్యం సిద్ధించి 70 సంవత్సరాల సుదీర్ఘ కాలం గడచిన తరువాత కూడా విద్యుత్తు సరఫరా లేని 18,000 గ్రామాల కు విద్యుత్తు సౌకర్యం కల్పించారన్నారు,35 కోట్ల మందికి పైగా జన్ ధన్ ఖాతాలు అందుకున్నారని,2014, 2024 మధ్య కాలంలో 4.2 కోట్లకు పైగా ఇళ్లు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నిర్మించారని తెలిపారు,స్వచ్ఛ భారత్ కారణంగా.. నేడు, పారిశుధ్య కవరేజీ 2014లో 38 శాతం నుంచి 2019లో 100 శాతానికి పెంచడంతో పాటు,దేశాన్ని అంతర్జాతీయ ఉత్పాదక శక్తి కేంద్రంగా మార్చేందుకు ప్రధాని మోదీ 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని ప్రారంభించారాని అన్నారు పర్యావరణ పరిరక్షణ పట్ల ఆయన చర్యలకు గుర్తింపుగా ఐక్యరాజ్యసమితి ప్రధానమంత్రి మోదీని "ఛాంపియన్ ఆఫ్ ద అర్థ్" అవార్డుతో గౌరవించింది.యావత్తు ప్రపంచం సంవత్సరంలో ఒక రోజును "అంతర్జాతీయ యోగ దినం" గా పాటించాలన్న మోదీ పిలుపునకు ఐక్య రాజ్య సమితిలో అద్భుత స్పందన వచ్చిన సంగతి తెలిసిందేనన్నారు,ప్రతి సంవత్సరంలో జూన్ 21వ తేదీని "ఐక్య రాజ్య సమితి అంతర్జాతీయ యోగ దినం"గా పాటించాలన్న తీర్మానాన్ని177 సభ్యత్వ దేశాలు ముక్తకంఠంతో ఆమోదించాయి.2019 తాత్కాలిక బడ్జెట్ సందర్భంగా రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి అనే ద్రవ్య ప్రోత్సాహకాన్ని ప్రకటించారు..50 కోట్ల మంది భారతీయులకు వర్తించే ఈ ఆయుష్మాన్ భారత్ పేదలకు, మధ్యతరగతి ప్రజలకు భరించగల స్థాయిలో నాణ్యమైన వైద్యసేవలను సమకూర్చుతుందని పాకిస్తాన్ మనపై దాడి చేస్తే ఉగ్రవాదులను ఉష గొలిపితే సర్జికల్ స్ట్రైక్ ద్వారా భారతదేశ చట్టాలు అంటే అవగాహన కలిపించారని అన్నారు మొన్న జరిగిన యుద్ధంలో మనం తీవ్రంగా నష్టపోకుండా పాకిస్తాన్ కు చుక్కలు చూపించారని పొగడ్తల వర్షం కురిపించారు భారతదేశ చరిత్రలో భారతదేశాన్ని గౌరవం తెచ్చిన కేకే వ్యక్తి మోడీ అని ప్రపంచమే గుర్తిస్తుందని ధీమా వ్యక్తం చేశారు,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీలు చెప్పి ఆరు గారెంటీలను అమలు చేయకుండా తప్పించుకుని తిరుగుతున్న ప్రభుత్వం వెంటనే సవరణలు చేసుకోవాలని అన్నారు,స్థానిక ఎలక్షన్ నిర్వహించకుండా గ్రామాల అభివృద్ధి చూడకుండా ఎనుముల రేవంత్ రెడ్డి కుటుంబం కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు గొప్పలు చెప్పుకోవడం సరికాదని తెలిపారు, పేద ప్రజలు గ్రామాలలో నానా ఇబ్బందులు పడుతుంటే కొసమెరుపుగా గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు అని చెప్పి కొందరికి మాత్రమే ఇల్లు ఇచ్చి వారి మొదలుపెడితే బిల్లులు వచ్చే పరిస్థితి ఉందా అని ప్రశ్నిస్తున్నారని గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు తిరిగే పరిస్థితి లేదని అది వారికి తెలుసు అని వారికి చిత్తశుద్ధి ఉంటే తాము ఇచ్చిన హామీలను సక్రమంగా చేసి చూపే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

# ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన బిజెపి పార్టీ అంతర్గత సమస్య

## - బిజెపి జిల్లా అధ్యక్షునితో వికారాబాద్ లో కలకలం....

**సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..**

వికారాబాద్ జిల్లా కేంద్రంలో బిజెపి పార్టీ అంతర్గతంగా కలహం రేగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. కొత్త అధ్యక్షుని ఎన్నుకోవడం నుండి పార్టీలో ఉన్న నాయకులను కలుపుకోలేకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయని బిజెపి పార్టీ నాయకులు కొందరు ఆరోపిస్తున్నారు. సుమారు రెండు రోజుల క్రితం దన్నారంలో జరిగిన సంఘటన బిజెపి పార్టీలో అంతర్గతంగా తలెత్తిన సమస్య ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వికారాబాద్ జిల్లా పరిధిలోని ప్రజలు, బిజెపి పార్టీ కొందరు నాయకులు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా పరిధిలో సుమారు రెండు రోజుల క్రితం దన్నారం గ్రామంలో బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమం ఆ పార్టీలో భగ్గుమన్నది. దన్నారం గ్రామంలో గ్రామస్తులు లేకుండానే రచ్చబండ కార్యక్రమం ఇలా నిర్వహిస్తారని స్థానికులు వచ్చిన తర్వాత ప్రారంభించాలని జిల్లా అధ్యక్షునికి విన్నవించడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఇవ్వ మోర్చా జిల్లా అధ్యక్షుడు సాయి చరణ్ రెడ్డి మరికొందరు నాయకులు రావలసి ఉందని తెలిపిన కానీ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి ఎవరిని పట్టించుకోకుండా రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించడం పెద్ద వివాదానికి దారితీసింది. రచ్చబండ కార్యక్రమం ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలి కానీ ఏదో రాత్రి కాల సమయంలో వచ్చి కార్యక్రమం చేశామా లేదా అన్నట్లుగా ఉండొద్దని చెప్పినట్లు సమాచారం. జిల్లా అధ్యక్షులు మాత్రం ఎవరు వచ్చిన రాకున్నా కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పెద్ద ఎత్తున ఆందోళన ఏర్పడటం జరిగిందని గ్రామస్తులు ఆరోపించారు. యువ మోర్చా అధ్యక్షులు చరణ్ రెడ్డి దన్నారం గ్రామం వారు రాకముందు, యువ మోర్చా జిల్లా అధ్యక్షుని స్థానంలో ఉన్న మేమందరం లేకుండా ఎలా ప్రారంభించారని ప్రశ్నించినందుకు ఈ క్రమంలో ఈ వాగ్వాదాన్ని సెల్ ఫోన్ లో చిత్రీకరించబోయిన జిల్లా అధ్యక్షుని అనుచరుని అడ్డుకునే ప్రయత్నంలో తోపులాట చోటు చేసుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు నా అనుచరున్ని అడ్డుకుంటారా మీ సంగతి చూస్తాను అంటూ తీవ్రంగా హెచ్చరించడంతో పార్టీలో అంతర్గతంగా వేడి వాతావరణం తలెత్తిందని పేర్కొన్నారు. రాజశేఖర్ రెడ్డి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన తర్వాత సొంత కార్యాలయంలో సమావేశాల్లో సీనియర్ నాయకులను దూరం ఉంచడం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. బిజెపి పార్టీలో తాజా ఘర్షణతో అంతర్గతంగా మరిన్ని విభేదాలు బగ్గుమంటున్నాయి. జిల్లా అధ్యక్షుడిగా బాధితులు స్వీకరించిన క్రమంలో పరిగి నియోజకవర్గం శాసనసభ్యుడిగా పోటీ చేసిన బీసీ నాయకుడికి, వికారాబాద్ నియోజకవర్గ నుండి పోటీ చేసిన ఎస్సీ నాయకుడికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఉండటం అంతర్గతంగా తీవ్ర విమర్శలకు గురికావడం జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. కార్యక్రమాలు ఏర్పాటు చేసినప్పుడు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కోఆర్డినేటర్లను వేదిక మీదికి పిలవకుండా అవమానించడం జరుగుతుందని పలువురు పేర్కొన్నారు. ఇలా ప్రతి విషయంలో బీసీ ఎస్సీలను పక్కన పెట్టడం జరుగుతుందన్నారు. జిల్లా అధ్యక్షుడు అయ్యుండి బీసీలను చిన్న చూపు చూడటం, ఇలాగే కొనసాగితే వికారాబాద్ జిల్లాలో బిజెపి పార్టీకి బిసి, ఎస్సీలు దూరమయ్యే అవకాశం ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇలాగే బిజెపి పార్టీలో అందరి ఘనంగా సమస్యలు కొనసాగితే రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి కనీసం పోటీ చేసే స్థితిలో కూడా ఉంటదా లేదా అనే విషయాన్ని వేచి చూడాల్సి ఉందని పలువురు పేర్కొన్నారు.

# రాజా రఘువంశీ హత్య కేసులో మరో మలుపు తిప్పిన సగం చెరిగిన రూ.10 నోటు!

%రాజా రఘువంశీ హత్య కేసులో ప్రతిరోజూ కొత్త విషయాలు బయటపడుతున్నాయి. ఇండోర్ చేరుకున్న షిల్లాంగ్ పోలీసు బృందం నిందితులకు వ్యతిరేకంగా ప్రతిరోజూ కొత్త ఆధారాలను సేకరిస్తోంది. ఇంతలో, రాజ్ కుష్వాహా వద్ద దొరికిన చిరిగిన రూ.10 నోటుపై షిల్లాంగ్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. రూ.10 సగం నోటును కనుగొన్న తర్వాత, హవాలా వ్యాపారానికి సంబంధించి పోలీసు దర్యాప్తు బృందాలు దానిపై దర్యాప్తు చేస్తున్నాయి. షిల్లాంగ్ పోలీస్ సిట్ సభ్యుడు ఎసిపి ఎస్ఎస్ సాంబా తన బృందంతో దర్యాప్తు కోసం ఇండోర్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమైన సమాచారం వెల్లడించారు. నిందితుడు రాజ్ కుష్వాహాను షిల్లాంగ్‌లో విచారించినప్పుడు, అతని నుంచి సగం 10 రూపాయల నోటు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పుడు ఆ దిశగా దర్యాప్తు జరుగుతోందని అన్నారు. హవాలా వ్యాపారంలో లక్షల కోట్ల రూపాయల విలువైన అక్రమ లావాదేవీలు చిరిగిన నోట్ల ద్వారా జరుగుతాయి. సీరియల్ నంబర్ ఉన్న నోటులో సగం భాగాన్ని డబ్బు పంపిన వ్యక్తికి, మిగిలిన సగం హవాలా డబ్బు అందుకున్న వ్యక్తికి ఇస్తారు. ఆ భాగం ఎవరి దగ్గర ఉందో, వారికి డబ్బు అందజేస్తారు. రాజ్ కుష్వాహా వద్ద దొరికిన సగం నోటు కూడా దర్యాప్తు దిశను మార్చడానికి ఇదే కారణం. రాజ్ కుష్వాహా, సోనమ్ రఘువంశీ తోపాటు అతనితో సంబంధం ఉన్న వ్యక్తులు హవాలా వ్యాపారంలో పాల్గొని ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

షిల్లాంగ్ పోలీసుల దర్యాప్తులో సోనమ్ రఘువంశీ తన అత్త కుమారుడు జితేంద్ర రఘువంశీ కోసం ప్రత్యేక బ్యాంకు ఖాతాను తెరిచినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ ఖాతాలో లక్షల రూపాయల లావాదేవీలు జరిగాయి. సోమన్, రాజ్ హవాలా వ్యాపారంలో పాల్గొన్నారనే అనుమానం కారణంగా, షిల్లాంగ్ పోలీసులు ఈ విషయాన్ని ఇండోర్ క్రైమ్ బ్రాంచ్‌కు తెలియజేశారు. ఇప్పుడు ఇండోర్ క్రైమ్ బ్రాంచ్ ఈ విషయంలో సోనమ్ కుటుంబ సభ్యులను విచారిస్తున్నారు.




రాజా రఘువంశీ హత్య కేసులో, మరణించిన రాజా రఘువంశీ స్నేహితుడు కూడా అనేక విషయాలను వెల్లడించాడు. వివాహ వేదికపై యాంకర్‌గా కనిపించిన రాజా స్నేహితుడు సోనమ్ గురించి అనేక విషయాలను వెల్లడించాడు. వివాహానికి ముందు, తరువాత కూడా రాజా పట్ల సోనమ్ వైఖరి బాగా లేదని రాజా స్నేహితుడు రాజా కుటుంబానికి చెప్పాడు. రాజా తన స్నేహితుడితో ఈ విషయాన్ని చాలాసార్లు ప్రస్తావించాడు. పెళ్లికి ముందు మాత్రమే కాదు, ఆ తర్వాత కూడా సోనమ్ రాజాతో సరిగ్గా మాట్లాడలేదని అతను చెప్పాడు. పెళ్లికి ముందు ఇద్దరి మధ్య ఒక డ్రెస్ విషయంలో గొడవ జరిగింది. చివరికి, గొడవను ముగించడానికి, రాజా ఆ డ్రెస్‌ను సోనమ్‌కి కొనిచ్చాడు.

ఇదిలావుంటే ఈ సంచలన హత్య కేసులో లేటెస్ట్‌గా మరో పేరు తెరపైకొచ్చింది. సోనమ్ ఫోన్ నుండి లభించిన ఆధారాల ప్రకారం సంజయ్ వర్మ అనే మరో వ్యక్తి గురించి పోలీసులు కీలక నిజాలు బయటపెట్టారు. సోనమ్‌కు సంజయ్‌తో ఉన్న సంబంధంపై ఊహాగానాలు చెలరేగుతున్న నేపథ్యంలో.. ఆ వ్యక్తి మరెవరో కాదని, రాజా రఘువంశీ హత్యకు పథకం వేసిన సోనమ్ ప్రియుడు రాజ్ కుష్వాహానే అని మేఘాలయ పోలీసులు వెల్లడించారు. రాజ్ పేరును సోనమ్ సంజయ్ వర్మగా ఫీడ్ చేసుకుని.. పెళ్లికి ముందు 39 రోజుల వ్యవధిలో ఏకంగా 234 సార్లు కాల్ చేసిందని వెల్లడించారు. అంతేకాదు.. ప్రతిరోజూ నాలుగు నుంచి ఐదుసార్లు కనీసం 30 నుంచి 60 నిమిషాలు మాట్లాడుకునేవారని కాల్ రికార్డులు చూపించారు పోలీసులు. ఓ పథకం ప్రకారం ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు సోనమ్%ౖ% రాజ్ నంబర్‌ను సంజయ్ వర్మ అని సేవ్ చేసుకుందన్నారు. ఇక, మే 11న రాజా రఘువంశీ, సోనమ్ వివాహం జరగ్గా%ౖ% సరిగ్గా నెలరోజులకు జూన్ 11న సోనమ్ తన భర్తను హత్య చేసినట్లు అంగీకరించింది. ఇక ఈ మర్డర్ కేసులో సోనమ్‌తో మరో నలుగురిని పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. దర్యాప్తు సందర్భంగా మృతుడు రాజా రఘువంశీ సోదరుడు విపిన్ రఘువంశీ కీలక డిమాండ్ చేశాడు. సోనమ్ చాలా తెలివైనది, ఆమె వెనుక ఒక పెద్ద వ్యక్తి పేరు ఉన్నందున ఆమెకు నార్కో పరీక్ష చేయాలని విపిన్ డిమాండ్ చేశారు.

# తాజ్ మహల్ చుట్టూ తులసి మొక్కలు ఎందుకు పెంచుతారో తెలుసా..? అసలు కారణం ఇదేనట..!



ఉత్తరప్రదేశ్‌లోని ఈ తాజ్ మహల్‌ను చూడటానికి దేశం నలుమూలల నుండే కాకుండా విదేశాల నుండి కూడా సందర్శకులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. అయితే, తాజ్ మహల్ చుట్టూ ఉన్న పరిసరాలను గమనించినట్టయితే.. అక్కడన్నీ తులసి మొక్కలు పెంచుతున్నారు. ఇలా తాజ్ మహల్ చుట్టూ తులసి మొక్కలను ఎందుకు అంతలా పెంచుతున్నారు...? దాని వెనుక ఉన్న ప్రత్యేక కారణం ఏంటో ఇక్కడ తెలుసుకుందాం.ాజ్ మహల్.. ప్రపంచ వింతలలో ఒకటి. తాజ్ మహల్‌ను నిజమైన ప్రేమకు చిహ్నంగా పరిగణిస్తారు. చక్రవర్తి షాజహాన్ తన భార్య బేగం ముంతాజ్ జ్ఞాపకార్థం దీన్ని నిర్మించారు. ఉత్తరప్రదేశ్‌లోని ఈ తాజ్ మహల్‌ను చూడటానికి దేశం నలుమూలల నుండే కాకుండా విదేశాల నుండి కూడా సందర్శకులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. అయితే, తాజ్ మహల్ చుట్టూ ఉన్న పరిసరాలను గమనించినట్టయితే.. అక్కడన్నీ తులసి మొక్కలు పెంచుతున్నారు. ఇలా తాజ్ మహల్ చుట్టూ తులసి మొక్కలను ఎందుకు అంతలా పెంచుతున్నారు%ౖ%? దాని వెనుక ఉన్న ప్రత్యేక కారణం ఏంటో ఇక్కడ తెలుసుకుందాం.

తులసి మొక్కలు ఔషధ గుణాలు కలిగినవి. ప్రతిరోజూ దాదాపు 20 గంటల పాటు ఆక్సిజన్ ను విడుదల చేస్తూనే ఉంటాయి తులసి మొక్కలు. ఇక మిగతా నాలుగు గంటలు ఓజోన్ వాయువును విడుదల చేస్తాయి. తులసి మొక్క తన చుట్టూ 100 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న గాలిని శుద్ధి చేస్తుంది. దీనివల్లే తులసి ఉన్నచోట కీటకాలు కనిపించవు. అందుకే తాజ్ మహల్ చుట్టూ తులసి మొక్కలను ఎక్కువగా నాటారు. తులసి మొక్కల వల్లే తాజ్ మహల్ పై క్రిమి కీటకాలు చేరకుండా రక్షణ లభిస్తోంది. తులసి నుండి వెలువడే ఓజోన్ వాయువు.. సూర్యుని హానికరమైన కిరణాల నుండి తాజ్ మహల్‌ను రక్షిస్తుందని కూడా నిపుణులు చెబుతున్నారు.

తులసి మొక్కలను పెంచడం ద్వారా, ఎటువంటి సూక్ష్మక్రిములు, కీటకాలు తాజ్ మహల్‌లోకి ప్రవేశించలేవు. కాబట్టి తాజ్ మహల్ గోడలు, నేల శుభ్రంగా ఉంటాయి. తులసి మొక్కల కారణంగా తాజ్ మహల్ చుట్టూ ఉన్న గాలి కూడా శుభ్రంగా ఉంటుంది.

## దేశంలోనే మొట్టమొదటి ప్రైవేట్ రైల్వే స్టేషన్.. సౌకర్యాలు చూస్తే అసలు బయటకు రాలేరు..




ప్రైవేట్ స్కూల్స్ తెలుసు..ప్రైవేటు హస్పిటల్స్ కూడా తెలుసు..ప్రైవేట్ ట్రావెల్స్ కూడా ప్రజలకు సేవలందిస్తున్నాయి. ఇలా అనేక రంగాలు ప్రైవేటు పరంగా పనిచేస్తున్నాయి. కానీ, మీరు ఎప్పుడైనా ప్రైవేట్ రైల్వే స్టేషన్‌ను చూశారా..? అవును మీరు విన్నది నిజమే.. ఈ రైల్వే స్టేషన్ ను చూస్తే మీరు షాక్ అవుతారు.. ఎందుకంటే.. ఇది రైల్వే స్టేషనా లేకా వరల్డ్ క్లాస్ విమానాశ్రయమా అనుకునేలా ఉంటుంది..అంతేకాదు.. ఈ స్టేషన్ పర్యావరణ అనుకూల పద్ధతులకు అనుగుణంగా ఉంటుందని గుర్తించి సస్టైనబిలిటీ సర్టిఫికేషన్‌లో 5-స్టార్ రేటింగ్‌ను పొందింది. ఇంతకీ ఈ ప్రైవేట్ రైల్వే స్టేషన్ ఎక్కడుందో తెలుసుకోవాలంటే పూర్తి వివరాల్లోకి వెళ్లాల్సిందే...%ప్రైవేట్ రైల్వే స్టేషన్ ఎక్కడో కాదండోయ్ మన భారతదేశంలోనే ఉంది. భోపాల్‌లోని రాణి కమలాపతి రైల్వే స్టేషన్ మన దేశంలోనే మొట్టమొదటి ప్రైవేట్ రైల్వే స్టేషన్. ఈ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి %ౠౠా% మోడల్‌లో జరిగింది. ఈ స్టేషన్‌ను జర్మనీలోని హైడెల్‌బర్గ్ రైల్వే స్టేషన్ నమూనాలో అభివృద్ధి చేశారు. పూర్తిగా అంతర్జాతీయ ప్రమాణాలతో అందుబాటులోకి తెచ్చారు. పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ మోడ్ లో నిర్మితమైన దేశంలోని మొట్టమొదటి రైల్వే స్టేషన్ అయిన రాణి కమలపతి స్టేషన్ దేశంలోని ఇతర రైల్వే స్టేషన్లకు బెంచ్‌మార్క్ గా నిలుస్తోంది. ప్రయాణీకులకు ఇదో మంచి అనుభవాన్ని అందించనుంది.రాజధాని ఎక్స్‌ప్రెస్, శతాబ్ది ఎక్స్‌ప్రెస్, దురంతో ఎక్స్‌ప్రెస్, వందే భారత్ ఎక్స్‌ప్రెస్, గరీబ్ రథ్ ఎక్స్‌ప్రెస్, గతిమాన్ ఎక్స్‌ప్రెస్, తేజస్ ఎక్స్‌ప్రెస్ ఈ రైల్వే స్టేషన్‌కు చేరుకుంటాయి. రాణి కమలాపతి స్టేషన్ డిజైన్ అత్యాధునికంగా ఉంటుంది. ఈ స్టేషన్‌లో కవర్డ్ పార్కింగ్ ప్రాంతం ఉంటుంది. తద్వారా రైళ్లు రావడం, వెళ్లడంలో ఎటువంటి సమస్య ఎదుర్కోవు. ఈ స్టేషన్ ఇంటిగ్రేటెడ్ మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్టేషన్ నెట్‌వర్క్ ప్రధాన కేంద్రంగా పనిచేస్తుంది.స్టేషన్‌లోని ఏసీ లాంజ్‌లు, వెయిటింగ్ ఏరియాలలో ప్రయాణీకులు విశ్రాంతి తీసుకోవచ్చు. స్టేషన్‌లోని వెయిటింగ్ హాల్స్ 700 నుండి 1000 మంది కూర్చునేలా రూపొందించబడ్డాయి. ఈ స్టేషన్‌లో ప్రయాణీకుల కోసం ఫాస్ట్ స్పీడ్ ఎస్కలేటర్లు, లిఫ్ట్‌లు ఉన్నాయి. అలాగే, ప్రయాణీకుల భద్రతకు ప్రాధాన్యత ఎక్కువగా ఇచ్చారు. ఇక్కడ 160 సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేశారు.రాణి కమలాపతి రైల్వే స్టేషన్ చూసేందుకు ఒక విలాసవంతమైన రాజభవనంలా కనిపిస్తుంది. ఇక్కడ పరిశుభ్రత 5స్టార్ హోటల్ లాంటిదని చెబుతారు. ఈ స్టేషన్‌కు గోండ్ రాజవంశం చివరి రాణి రాణి కమలాపతి పేరు పెట్టారు. భోపాల్‌లోని ఈ రైల్వే స్టేషన్ నిర్వహణ బాధ్యత బన్సాల్ గ్రూప్‌కు ఇవ్వబడింది. బన్సాల్ గ్రూప్ ఈ ఒప్పందంపై 8 సంవత్సరాలు సంతకం చేసింది.

## భారతీయ విద్యార్థుల్లో గందరగోళం.. ఉన్నత చదువుల కోసం అమెరికాకు ప్రత్యామ్నాయ దేశం ఏదంటే?




అమెరికాలో విద్యార్థి వీసా నిబంధనలు కఠినతరం కావడంతో భారతీయ విద్యార్థులు ఇతర దేశాలను అన్వేషిస్తున్నారు. జర్మనీ, యూకే, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలు ప్రత్యామ్నాయాలుగా ఎంపిక అవుతున్నాయి. స్కాలర్‌షిప్‌లు, ఆర్థిక సహాయం వంటి అంశాలు కూడా ఈ మార్పులో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. అయితే, అమెరికాలోని సమస్యలు తాత్కాలికమేనని నిపుణులు భావిస్తున్నారు. %అమెరికా అంటేనే భయపడుతున్నారు విద్యార్థులు. అమెరికాకి ప్రత్యామ్నాయం వెతుక్కుంటున్నారు. ఆ లిస్ట్‌లో ఏఏ దేశాలున్నాయి..? అగ్రదేశంలో ప్రస్తుత పరిస్థితులపై నిపుణులు ఏమంటున్నారు అనే విషయాలు కాస్త వివరంగా విశ్లేషించుకుంటే.. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన తర్వాత తీసుకుంటున్న నిర్ణయాలు విద్యార్థులను గందరగోళానికి గురిచేస్తున్నాయి. మరీ ముఖ్యంగా విద్యార్థి వీసాల చుట్టూ అనిశ్చితి నెలకొంది. ఈ నేపథ్యంలో వేలాదిమంది భారతీయ విద్యార్థుల కల చెదిరిపోతోంది. అమెరికాలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారే కాకుండా ఇప్పటికే అక్కడి యూనివర్సిటీల్లో ప్రవేశం పొందిన విద్యార్థుల ప్రణాళికలను సైతం ట్రంప్ నిర్ణయాలు దెబ్బతీస్తున్నాయి. మొత్తంగా అమెరికా వెళ్లాలనుకునే వారికి ప్రస్తుత పరిస్థితులు కఠినంగా మారాయి. దీంతో విద్యార్థులు ఇతర దేశాలవైపు చూస్తున్నారు.జర్మనీ, రష్యా, హాంకాంగ్, యూకే, యూరప్, ఆస్ట్రేలియా వెళ్లేందుకు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. హాంకాంగ్ సహా పలు దేశాల్లో స్కాలర్‌షిప్‌తో పాటు ఆర్థిక సాయం కూడా అందడంతో అమెరికా వెళ్లాలన్న ఆలోచనను విరుచుకుంటున్నారు. అమెరికాలో వీసా ఆంక్షలు రోజురోజుకు కఠినంగా మారుతున్న నేపథ్యంలో అమెరికా ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా ఏమీ చేయకుండా ఉండటమే ఉత్తమమని పేరెంట్స్ కూడా అభిప్రాయపడుతున్నారు. అంతేకాదు విద్యార్థుల భద్రత, మనశ్శాంతి ముఖ్యమంటున్నారు. అందుకే మాకొద్దీ అమెరికా అనే పరిస్థితికొచ్చినట్లు పలు సర్వేలు కూడా చెబుతున్నాయి. అయితే అమెరికాలో ఈ సమస్యలు తాత్కాలికమేనని, త్వరలోనే అంతా సర్దుకుంటుందని పలువురు నిపుణులు ఆశాభావం వ్యక్తంచేస్తున్నారు.

## ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారి.. సడెన్‌గా చిరుతపులి ఎంట్రీ.. ఆ తర్వాత ఏం జరిగిందంటే..?

తల్లిదండ్రులు టీ ఎస్టేట్‌లో పని చేసుకుంటున్నారు. తమ నాలుగేళ్ల చిన్నారిని ఇంటి ముందు ఆడుకోమని చెప్పి.. అక్కడికి కొద్ది దూరంలోనే పనుల్లో నిమగ్నమయ్యారు. ఇంతలో ఎక్కడ నుంచి వచ్చిందో ఏమో రాకాసి చిరుత.. పాపం.. ఆడుకుంటున్న చిన్నారిపై దాడి చేసింది. అంతటితో ఆగకుండా.. ఆ చిన్నారితో తన నోటితో కరుచుకొని.. అడవుల్లోకి లాక్కెళ్లింది. ఈ ఘటన వాల్పరైలో శుక్రవారం సాయంత్రం జరిగింది. నాలుగు సంవత్సరాల బాలికను చిరుతపులి లాక్కెళ్లిన ఘటన సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో కోయంబత్తూర్‌లోని వాల్పరై పట్టణానికి సమీపంలోని పచ్చమలై ఎస్టేట్‌లోని సౌత్ డివిజన్‌లో చోటు చేసుకుంది. చిన్నారి రోష్ని, జారండ్‌కు చెందిన టీ ఎస్టేట్ కార్మికుడు మనోజ్ కుండ్ కుమార్తె.ఆమె ఇంటి ముందు ఆడుకుంటుండగా సమీపంలోని టీ తోట నుండి ఒక చిరుతపులి వచ్చి ఆమెపై దాడి చేసి, ఆమెను లాక్కెళ్లింది. ఈ సంఘటనను గమనించిన ఎస్టేట్ కార్మికులు అప్రమత్తమై గాలింపు చర్యలు చేపట్టారు. అయితే గంటల తరబడి ప్రయత్నించినప్పటికీ బిడ్డ ఆచూకీ లభించలేదు. దీంతో రోష్ని తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. టీ ఎస్టేట్‌లో పనిచేసేందుకు పాపం వారు గత ఆదివారమే పని కోసం జారండ్ నుండి వాల్పరైకి వచ్చారు. ఇంతలో తమ చిన్నారికి ఇలా జరిగింది. చిన్నారిపై దాడి చేసి లాక్కెళ్లిన పులి.. ఆమెను ఏం చేసి ఉంటుందో అని అంతా కన్నీళ్లు పెట్టుకుంటున్నారు.

# వెంటనే రోడ్డును నిర్మించండి

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ లోని శ్రీదేవి థియేటర్ రోడ్డును వెంటనే మరమ్మతులు చేయాలని చందానగర్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పరనంది శ్రీకాంత్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ దేవి థియేటర్ రోడ్డు ర్యాలీ లో పాల్గొన్న శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ కొమిరిశెట్టి సాయిబాబా గారు. కార్యక్రమంలో భాగంగా సాయిబాబా గారు మాట్లాడుతూ “శ్రీ దేవి థియేటర్ నుండి రాజేందర్ రెడ్డి కాలనీ వైపు వెళ్ళే రోడ్డు అస్తవ్యస్తంగా మారింది, దీనివల్ల వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు రోడ్డు అడుగడుగునా గుంతలే ఉన్నందున ద్విచక్ర వాహనదరులు ముఖ్యంగా మహిళలు బండి అదుపు తప్పి కింద పడిపోవడం గాయల పాలవడం జరుగుతుంది. వచ్చేది వర్షా కాలం కనుక మరింత ఇబ్బందులు ఎదొరకావాల్సి వస్తుంది కాబట్టి సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని రోడ్డు మరమ్మత్తు పనులు మొదలు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పరనంది శ్రీకాంత్ గారు మరియు మిద్దెలమల్లారెడ్డి,రవి యాదవ్,సతీష్ రావు,వాళ్ళ హరీష్ రావు,కిరణ్ యాదవ్,గోపరాజు శ్రీనివాస్ రావు,రామకృష్ణ గౌడ్,ఎండీ సలీమ్,మల్లేష్ యాదవ్,దొంతి చిన్న,ఎండీ అఫ్సర్,ఉపేందర్,రవి తేజ,మనోహర్ రెడ్డి,బాబు మోహన్ మల్లేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.




# సంవత్సరాల శతాబ్ది ఉత్సవాలను వాడవాడల నిర్వహించండి.

## సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య

భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల శతాబ్ది ఉత్సవాలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో శంషాబాద్ మండలంలో అన్ని గ్రామాలలో నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారుఆదివారం నాడు శంషాబాద్ పట్టణంలోని మహిళా మండలి భవన్ లో జరిగిన సిపిఐ శంషాబాద్ మండలం నాలుగోవ మహాసభ లో ఆయన పాల్గొని మాట్లాడారుఈ మహాసభ అన్యపు ప్రభు అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ సిపిఐ 100 సంవత్సరాలు ఈ దేశంలో ప్రజల తరపున పోరాడుతున్న ఏకైక పార్టీ అని ఆయన అన్నారు ఎన్నో త్యాగాలు ఎన్నో బలిదానాలు ఈ దేశం కోసం తెలుగు నేల కోసం అర్పించిన గొప్ప చరిత్ర కలిగిన పార్టీ కమ్యూనిస్టు పార్టీని ఆయన కొనియాడారుతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్ఫూర్తితో తెలంగాణలో కమ్యూనిస్టు పార్టీ విప్లవ పోరాటాలు నిర్వహిస్తున్నదని రాబోయే కాలంలో ఇండ్ల స్థలాల కోసం భూ పోరాటాలు నిర్వహిస్తామని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారుఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి మండల కార్యదర్శి నర్రగిరి జిలక రాజు నరేష్ నాయక్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారునూతన కమిటీ ఎన్నికసిపిఐ శంషాబాద్ మండల నూతన కమిటీ 15 మందితో ఏర్పడిందిమండల కార్యదర్శిగా నర్రగిరి సహాయ కార్యదర్శిగా అన్యపు ప్రభు ను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నిక అయిందని తెలిపారు




# విధి నిర్వహణ లో ఖచితత్వం లేని అధికారుల తీరు తో కొల్లాపూర్ లో పాలన అస్తవ్యస్తం..



పెట్రోలు సీసాలతో బైఠాయించిన మహిళల ను పరామర్శింస్తూ వివరాలు తెలుసుకుంటున్న బిజెపి నాయకులు ఎల్లేని సుధాకర్ రావు....

.విధి నిర్వహణ లో ఖచితత్వము లేని అధికారుల విధి నిర్వహణ తో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం (మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిధ్యం) లో పాలన అస్తవ్యస్తం గా కొనసాగుతున్నదని దీనికి అధికారులు బాధ్యులా...? పట్టించు కోని ప్రజాప్రతినిధులు బాధ్యులా..? అని కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం అటవీ ప్రాంతం లో కృష్ణానది తీరం లో ఉన్న సోమశిల గ్రామం లో ఉన్న సర్వేనెంబర్ 54 లో కట్టిన కట్టడాలను విషయము లో అధికారులు ఒకసారి ఒకలాగా, మరోసారి మరోలాగా చెబుతున్న విషయాలను చూస్తుంటే కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లో ప్రభుత్వ పాలన కొనసాగుతున్నదా..? అని ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. సోమశిల గ్రామం లో సర్వేనెంబర్ 54 లో ఉన్న భూమి లో అధికారుల అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలు కట్టారంటూ వాటిని కూల్చి వేయడానికి అధికారులు వస్తున్నారంటూ ఆ కట్టడాల నిర్మాణదారులు సోమశిల గ్రామ మహిళలు, బి ఆర్ఎస్ ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళలు హైలాండ్ కాటేజీ నిర్మాణాల కట్టడాలను కూల్చ నివ్వ మంటూ పెట్రోలు సీసాలు చేతపట్టి ఆందోళనలకు దిగడం ప్రస్తుతం కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లో రాజకీయ చర్చలు కొనసాగుతున్నాయి. సోమశిల గ్రామం లో సర్వే నెంబర్ 54 లో దాదాపు 70 ఏళ్ల కాలం నాటి తమ తాత ముత్తాతల స్థలము లో సోమశిల గ్రామస్తులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సందు ఆంజనేయులు, బిజెపి పార్టీ నాయకులు సందు రమేష్ లు హైలాండ్ కాటేజీ ని బహుళ అంతస్తుల తో నిర్మించి జీవనోపాధి పొందుతున్నారు.

కాగా అట్టి కాటేజీ నిర్మాణాలుకు ప్రభుత్వ అనుమతులు లేవని గతం లో అధికారులు అట్టి కట్టడాల కూల్చివేత లో భాగం గా కాటేజీ ప్రహరీ గోడ ను కూల్చివేసి అక్రమ కట్టడాలను కూల్చి వేసుకోవాలని హైలాండ్ కాటేజీ నిర్మాణ యజమానులకు నోటీసులు జారీ చేశారు.

అయినా ఐలాండ్ కాటేజీ నిర్మాణదారులు హైలాండ్ కాటేజీ నిర్మాణాలను కూల్చివేయకుండా రాజకీయ నాయకుల, ప్రజాప్రతినిధుల అండ దండలతో యధా విధి గా అందులో తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. ఇది అంతయు జరుగుతూ ఏండ్ల కాలమైనా అట్టి హైలాండ్ కాటేజీ వ్యవహారము నకు అధికారులు దూరము గా ఉండి ఇన్నాళ్లు స్తబ్దుగా ఉన్నారు. కాగా సోమశిల గ్రామం లో టూరిజం శాఖ వారి కాటేజీల ముందు భాగం లోని సర్వే నెంబర్ 54 లో బహుళ అంతస్తుల లో నిర్మించిన హైలాండ్ కాటేజీ అధికారుల అనుమతులు లేకుండా నిర్మించారంటూ అట్టి కట్టడా లను కూల్చివేయడానికి తమ పై రాజకీయ కక్షలతో అధికార పార్టీ నేతల ప్రోత్బలం తో రెవెన్యూ శాఖ అధికారులు, పంచాయతీ శాఖ అధికారులు ఈనెల 21వ తేదీన సోమశిల గ్రామము నకు వస్తున్నారని తెలుసుకున్న ఐలాండ్ కాటేజీ నిర్మాణదారులు సోమశిల గ్రామ మహిళలు టిఆర్ఎస్ బిజెపి పార్టీల మహిళా నాయకులు పెట్రోల్ జీతాలు చేతపట్టుకుని కట్టడాలను కూల్చివేయడానికి వచ్చే యంత్రాలను కాల్చి వేస్తామని హైలాండ్ కాటేజీ ముందు బైఠాయించి ఆందోళనలకు దిగడం తో సోమశిల గ్రామం లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

కాగా హైలాండ్ కాటేజీ నిర్మాణాలను కూల్చి వేయడానికి సోమశిల గ్రామము నకు వచ్చిన జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్ రెవెన్యూ శాఖ అధికారులు సోమశిల గ్రామ సచివాలయం లో కూర్చుని తీరిగ్గా మంతనాలు జరిపారే తప్ప అక్రమ కట్టడాఅంటు ఐలాండ్ కాటేజీ భవనాల కుల్తివేతకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా వెను తిరిగి పోయారు.

అక్రమ కట్టడాలంటూ అనుమతులు లేకుండా కట్టారంటూ ఐలాండ్ కాటేజీ భవనాలను కూల్చి వేయడానికి వచ్చిన పంచాయతీ శాఖ అధికారి రామ్మోహన్ మాట్లాడుతూ సోమశిల గ్రామము లోని సర్వేనెంబర్ 54 లో ని భూములు అన్ని ప్రభుత్వ భూములు అని ఒకసారి, సర్వే నెంబర్ 54 లో గృహ అవసరాలకు భవంతులు నిర్మించుకుంటామని కోరితే అధికారులు సందు ఆంజనేయులు సందు రమేషు లకు అనుమతులు ఇచ్చారని, అయితే అట్టి అనుమతులను అతిక్రమించి ప్రైవేటు వ్యాపారాల కొరకు బహుళ అంతస్తులలో హెడ్ల్యాండ్ కాటేజీలను నిర్మించుకున్నారని మరొకసారి అధికారులు విలేకరులకు చెప్పడం చూస్తుంటే అసలు విధి నిర్వహణ లో అధికారులు ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారో.?

అసలు అధికారులు నిజము గా ఖ చి తత్వము గా నిబద్ధతగా తమ విధులు నిర్వహిస్తున్నారా...? అని ప్రజలు రకరకాల సమాధానాలను చెబుతున్న అధికారుల పనితీరులను ప్రశ్నిస్తున్నారు.

రెవెన్యూ శాఖ అధికారులు, పంచాయతీ శాఖ అధికారులు చెబుతున్నట్లే సోమశిల గ్రామం లోని సర్వే నెంబర్ 54 లోని భూమి రెవెన్యూ శాఖ భూమి అయితే అట్టి భూములలో సందు ఆంజనేయులు, సందు రమేష్ లకు భవన నిర్మాణాలకు అధికారులు ముందుగా ఎలా అనుమతి ఇచ్చారు..? అలా అనుమతులు ఇచ్చేటప్పుడు అనుమతులు ఇస్తున్న అధికారులకు సర్వే నెంబర్ 54 లోని భూమి రెవెన్యూ శాఖ ప్రభుత్వ భూమి అని ఆ అధికారులకు తెలియదా..? తెలిసి అనుమతులు ఎలా ఇచ్చారు..? అని ప్రజలు అధికారుల పరిపాలన తీరులను, నిర్లక్ష్యాలను ప్రశ్నిస్తున్నారు.

అంతే కాకుండా సర్వే నెంబరు 54 లో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా బహుళ అంతస్తులలో నిర్మించిన హైలాండ్ కాటేజీ నిర్మాణాలను ఏదో ఒక రోజు చట్టపరిధిలో కూల్చివేయడం జరుగుతుందని పంచాయతీ శాఖ అధికారి రామ్మోహన్ కరాకండిగా చెప్పడం చూస్తుంటే అట్టి హైలాండ్ కాటేజీల నిర్మాణాల కూల్చివేతకు సంబంధిత అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల ఒత్తిడి ప్రోత్బలము ఉన్నట్లు విశిదము అవుతున్నదని కొల్లాపూర్ ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.

ఒకవేళ సర్వేనెంబర్ 54 లోని భూములు రెవెన్యూ శాఖ భూములనీ ప్రస్తుతము చెపుతున్న రెవెన్యూ శాఖ అధికారులకు, పంచాయతీ అధికారులకు అట్టి భూములో అప్పటికప్పుడు కాకుండా నెలలు సంవత్సరాల తరబడి భవన నిర్మాణాలను సందు ఆంజనేయులు, సందు రమేష్ లు చేస్తూ ఉంటే అధికారులు కండ్లు మూసుకొని తమ విధులు నిర్వహిస్తున్నారా...? లేక అప్పటి ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకుల ఒత్తిడి మేరకు తమ విధి నిర్వహణ లను సక్రమం గా నిర్వహించ లేక పోయారా.. ? అనే దాని పై ఉన్నతాధికారులు విచారణ జరిపించి లోపము ఎక్కడ జరిగిందో, నిర్లక్ష్యాలు ఎక్కడ జరిగినాయో గుర్తించి సంబంధిత అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజలు అధికారులను కోరుతున్నారు

## పంచభూతాలను కాపాడుకోవడం మన అందరి బాధ్యత...



ప్రకృతి పర్యావరణ పరిరక్షణ కొరకు సేవ సురక్షిత ధ్యేయంగా పంచభూతాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ ప్రాంత గో సంరక్షణ సంయోజక్ సురేష్ ఇందు బంధువులందరికీ విజ్ఞప్తి చేశారు. ప్రకృతి పరిరక్షణలో భాగం గా భజరంగ్ దళ్ కొల్లాపూర్ శాఖ ఆధ్వర్యం లో భజరంగ్ జిల్లా సంయోజక్ భజరంగ్ దళ్ పురెందర్ తదితరులు ఆదివారం రోజు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలోని శ్రీరామ మందిరం ఆవరణలో మొక్కలను నాటారు. నాగర్ కర్నూల్ జిల్లా భజరంగ్ దళ్ ముఖ్య నాయకులతో రామలయం లో సమావేశం నిర్వహించు కొన్నారు. ఈ సమావేశం నకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ ప్రాంత గోసంరక్షణ సంయోజక్ సురేష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత లో భజరంగ్ దళ్ సేవ సురక్షిత ధ్యేయం గా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుంది అని అన్నారు. పంచభూతలను కాపాడు కోవాల్సిన బాధ్యత మన హిందువుల బాధ్యత అని ,అందు లో భాగం గా మన చుట్టూ ముట్టు ప్రాంతాలలో మన వంతు గా ప్రతి ఒక్కరు చెట్లను నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకో(వాల)ని, పర్యావరణ పరిరక్షణను పంచభూతాల పరిరక్షణ చేసుకోవాలని ఆయన ప్రజలకు ఇందు బంధువులకు పిలుపునిచ్చారు. కొల్లాపూర్ భజరంగ్ దళ్ ఆధ్వర్యం లో రామాలయం నందు చెట్లను నాటిన కార్యక్రమం లో భజరంగ్ దళ్ నాగర్ కర్నూల్ జిల్లా సంయోజక్ భజరంగ్ దళ్ పురెందర్, కొల్లాపూర్ టౌన్ సంయోజక్ పులి భరత్, మహేష్, రవి, వెంటయ్య, గణేష్ , రెడ్డి, చిదనాందం, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు పెండింగు బిల్లులు

## పెండింగు వేతనాలు కోడిగుడ్ల బిల్లులు వెంటనే చెల్లించాలి

## కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలి

## ఏఐటీయూసీ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ఎం శివశంకర్ డిమాండ్




అచ్చంపేట ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో అచ్చంపేట పట్టణంలోని తెలంగాణ భవనంలో మధ్యాహ్న భోజనం పథకం లో పనిచేస్తున్న కార్మికుల సమావేశము ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లేష్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శివ శంకర్ పాల్గొని మాట్లాడారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తూ డ్రాప్ అవుట్స్ తగ్గించాలని ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2001లో ప్రారంభించిన ఈ స్కీము విజయవంతం కావడానికి కార్మికుల పాత్ర కీలకంగా మారింది కానీ పిల్లల కడుపులు నింపుతున్న కార్మికులకు మాత్రం కనీస వేతనాలు అమలు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి అని విమర్శించినారు నిత్యవసర వస్తువుల ధరలు గుడ్ల ధరలు పెరుగుతున్న వాటికి అనుగుణంగా బిల్లులు మాత్రం ప్రభుత్వాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేసినారు ఒక కోడిగుడ్డు ధర ఏడు రూపాయలు ఉంటే ప్రభుత్వం ఇచ్చేది ఐదు రూపాయలే కార్మికులు ఎలా గుడ్లు కొనుగోలు చేసి పెడతారు అని అన్నారు నెలకు 2000 రూపాయలు మాత్రమే ప్రతినెల ఇవ్వాల్సి ఉన్న అది మూడు నెలలకు నాలుగు నెలలకు ఇస్తున్నారు కార్మికులు ఎలా బ్రతుకుతారని ప్రశ్నించారు బిల్లులు రాక అప్పులు చేసి వడ్డీలు కడుతున్నారని అన్నారు కొంతమంది కార్మికులు బంగారం కుదరవబెట్టి పిల్లల కడుపులు నింపుతున్నారని అన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారంగా పదివేల రూపాయలు ఇవ్వాలి గుర్తింపు కార్డులు ఇవ్వాలి పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి హెల్త్ కార్డులు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈనెల 26వ తారీకు నాడు అచ్చంపేట ఆర్డిఓ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఎన్ తిరుపతమ్మ సిపిఐ పార్టీ అచ్చంపేట నియోజకవర్గ సమితి కార్యదర్శి పెర్మల గోపాల్ వంట కార్మికులు జ్యోతి భారతమ్మ మంగమ్మ మణెమ్మ నరసమ్మ నూతన సాయిలమ్మ తదితరులు పాల్గొన్నారు

అభివందనములతో ఎస్. మల్లేష్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు

## బీజేపీ సంకల్ప సభలో పాల్గొన్న :

## జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డిలి



సికింద్రాబాద్ ఇంపీరియల్ గార్డెన్స్ లో భారతీయ జనతా పార్టీ 11 ఏళ్ల పాలనలో ప్రధాని నరేంద్ర మోదీ పాలన వికసిత్ భారత్ అమృతకాలం పేదల సంక్షేమ మార్గంలో జరిగిన అభివృద్ధి దౌత్య రంగాలలో సాధించిన ఘన విజయాల గురించి మరియు మాజీ మంత్రి,మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులుగా ఈటల రాజేందర్ ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా వారి పాలనలో చేసిన అభివృద్ధిని ప్రధాని చేసిన 11 ఏళ్ల అభివృద్ధిని ఎగ్జామినేషన్ ప్రదర్శన నిర్వహించిన సంకల్ప సభకు మన్సూరాబాద్ డివిజన్ నుండి %+నవీజ% డిప్యూటీ ఫ్లోర్ లీడర్,కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు మునగల హరీష్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మరియు బిజెపి సీనియర్ నాయకులు, మహిళా మోర్చా నాయకులు, యువమోర్చా నాయకుల,కార్యకర్తలు సంకల్ప సభలో పాల్గొనడం జరిగింది.

# జూలై 9 వ తేదీన దేశ వ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయండి

### అఖిలభారత కార్మిక సంఘాల కేంద్రం (ఎ ఐ సి టి యు) రాష్ట్ర కమిటీ సమావేశం పిలుపు

అఖిలభారత కార్మిక సంఘాల కేంద్రం (ఎ ఐ సి టి యు) రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అద్యక్షుడు కామ్రేడ్ తుడుం అనిల్ కుమార్ గారి అధ్యక్షతన ఓంకార్ భవన్ బాగ్ లింగం పల్లి హైదరాబాదు లో జరిగింది.

తొలుత సమావేశం ఇటీవల మరణించిన ప్రపంచ రచయిత, ఆదివాసి హక్కుల కోసం విశేష రచనలు చేసిన గుగువా థియాంగో గారికి, ప్రముఖ కేరళ ట్రేడ్ యూనియన్ నాయకులు టి యన్ నారాయణన్ గారికి, ప్రపంచంలో వివిధ దేశాల్లో యుద్ధ దాడుల్లో మరణించిన సామాన్య పేద ప్రజలకు, ప్రకృతి వైపరీత్యాల లో మరణించిన ప్రజలకు సమావేశం 2 నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించనైనది.

ఈసందర్భంగా సమావేశం ను ఉద్దేశించి ఎ ఐ సి టి యు జాతీయ వర్కింగ్ కమిటీ సభ్యులు నర్ర ప్రతాప్ గారు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను ప్రైవేటీకరణ, సరళీకరణ నేపథ్యంలో నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం సవరణలు చేయడం 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లు గా మార్చటం, 8 గంటల పని విదానాన్ని 12 గం లకు పెంచటం పక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా పని గంటల పెంపు కార్మిక విద్రోహం తప్ప మరోటి కాదని కార్మిక హక్కుల కోసం సాదించిన చట్టాలను రద్దు చేసే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా,నల్ల చట్టాలను రద్దు చేయాలని జూలై 9 వ తేదీన దేశ సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా కార్మిక ఉద్యమం తీవ్రం అవుతున్న సందర్భంగా ఎ ఐ సి టి యు ను రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త కదిలి పని చేయాలని పిలుపునిచ్చారు.




రాష్ట్ర అద్యక్షుడు తుడుం అనిల్ కుమార్ గారు మాట్లాడుతూ ఎ ఐ సి టి యు నాయకత్వం లో రాష్ట్రంలో ఉన్న అనేక కార్మిక సంఘాల ను సమన్వయం చేస్తూ ఐక్య కార్మిక ఉద్యమాలను నిర్మాణం చేయడం జరుగుతుంది అని ఈ నేపథ్యంలో కార్మిక ఉద్యమాలను బలోపేతం చేయడానికి గ్రామ,మండల కేంద్రము లలో ఎ ఐ సి టి యు అనుబంధ సంఘాల నిర్మాణం చేయాలని పాలక వర్గ దోపిడీ కి వ్యతిరేకంగా సమరశీల కార్మిక వర్గ పోరాటాల ను ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశం లో ఎ ఐ సి టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కంచ వెంకన్న, సంఘం రాష్ట్ర కోశాధికారి కర్ర దానయ్య, సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సుంచు జగదీశ్వర్, జి. శివాని, బి. యాదగిరి గార్లు పాల్గొన్నారు.

విప్లవ వందనాలతో తుడుం అనిల్ కుమార్
ఎ ఐ సి టి యు రాష్ట్ర సెంటర్.

# స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యం గా బిజెపి కార్యకర్తలు కృషి చేయాలి...



...ర లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి అభ్యర్థుల గెలుపే లక్ష్యం గా బిజెపి నాయకులు, కార్యకర్తలు చిత్తశుద్ధి తో ఇప్పటి నుండే కృషి చేయాలని కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు బిజెపి కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు.

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం చిన్నంబావి మండల కేంద్రం లో బిజెపి కార్యశాల లో ఆదివారం రోజు "వికసి భారత్ సంకల్ప సభ" కార్యక్రమం జరిగినది. ఈ సభ సమావేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథి లు గా బిజెపి పార్టీ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్ర రెడ్డి ఉపస్థితి అయ్యారు.

ఈ కార్యక్రమం లో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్చార్జి సుధాకర్ రావు మాట్లాడుతూ బిజెపి పార్టీ అంటే నియమ నిబంధనలు క్రమశిక్షణ కలిగిన కార్యకర్తల పార్టీ అని, ఒక కుటుంబ పాలనా పార్టీ కాదు అని అన్నారు.
స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలుపే లక్ష్యం గా ప్రతి కార్యకర్త ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరి పాలన ను బిజెపి కార్యకర్తలు ప్రజల్లోకి విస్తృతం గా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అప్పుడే బిజెపి పార్టీ అభ్యర్థులు స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధిస్తారని ఆయన బిజెపి పార్టీ కార్యకర్తలకు నాయకులకు సూచించారు.
ప్రపంచం లోనీ అగ్ర రాజ్యాలతో మన దేశం అభివృద్ధి సాంకేతిక రంగాలలో పోటీ పడుతు భారతదేశం ఉజ్వలము గా భారతీయ జనతా పార్టీ పరిపాలనలో వెలిగి పోతున్నదని ఆయన అన్నారు.
ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం అమలు చేస్తున్నటువంటి ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ప్రతి బిజెపి పార్టీ కార్యకర్త నాయకుని పై ఉన్న దని , ఆ దిశ గా బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేసిన నాడే బిజెపి పార్టీ ప్రజలకు మరింత చేరువ అయి బిజెపి పార్టీ అభ్యర్థుల విజయానికి గట్టి పునాదులు ఏర్పడుతాయి అని ఎల్లేని సుధాకర్ రావు అన్నారు.
ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర,జిల్లా,మండల నాయకులు పాల్గొన్నారు.

# గుట్టురట్టైన రూ. 2వేల కోట్ల సైబర్ మోసం.. తీగ లాగితే డొంక కదులుతోంది.. ఏకంగా చైనాతో లింక్..!

%రాజస్థాన్‌లో 2వేల కోట్ల రూపాయల సైబర్ మోసం కలకలం రేపింది. ప్రధాన నిందితుడు కృష్ణశర్మ అరెస్ట్‌తో దేశవ్యాప్తంగా సైబర్ మోసం డొంక కదులుతోంది. సాంకేతిక ఆధారాలతో కృష్ణశర్మ సైబర్ గ్యాంగ్ గుట్టురట్టు చేసింది రాజస్థాన్ పోలీస్ టీమ్. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లోని సైబర్ థానా పోలీసులు ఏడు రాష్ట్రాల్లో రూ.2 వేల కోట్లకు పైగా మోసం చేసిన ఒక పెద్ద అంతర్జాతీయ సైబర్ మోసగాడు ముఠాను బట్టబయలు చేశారు. నేపాల్, దుబాయ్‌లలో కూర్చున్న కింగ్‌పిన్‌ల ఆదేశాల మేరకు ఈ ముఠా భారతదేశంలో నకిలీ బ్యాంకు ఖాతాలను తెరిచి చైనా సైబర్ మోసాల ముఠాకు విక్రయించింది. అరెస్టయిన నిందితులలో నేపాల్ నివాసి లాల్ డోర్జే తమాంగ్, సుజల్ తమాంగ్, ఢిల్లీ నివాసి పవన్ జైన్, అబ్దుల్ షామా ఉన్నారు.దేశంలోనే భారీ సైబర్ మోసం కేసును రాజస్థాన్‌లోని శ్రీ గంగానగర్ పోలీసులు చేధించారు. రాజస్థాన్‌లోని కొందరు కేటుగాళ్లు దేశవ్యాప్తంగా సైబర్ మోసాలకు పాల్పడుతూ పెద్దయెత్తున డబ్బులు వసూలు చేస్తున్నట్లు శ్రీగంగానగర్ పోలీసులకు సమాచారం అందింది. రహస్య సమాచారంతో రంగంలోకి దిగిన శ్రీగంగానగర్ పోలీసులు.. సైబర్ కేటుగాళ్ల గుట్టురట్టు చేశారు. ఈ క్రమంలోనే.. బికనీర్ జిల్లా నపసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఖర్దా గ్రామంలో దాడి చేశారు.కృష్ణశర్మను అదుపులోకి తీసుకుని విచారించడంతో భారీ సైబర్ మోసం డొంక కదిలింది. కృష్ణశర్మ బ్యాంకు అకౌంట్‌లో 99కోట్ల 65 లక్షల రూపాయల లావాదేవీల రికార్డ్‌ను చూసి పోలీసులు షాక్ అయ్యారు. కృష్ణశర్మ గ్యాంగ్ దేశంలోని వేలాది మందిని మోసం చేసి వేల కోట్ల రూపాయలు కాజేసినట్లు తేల్చారు.

ఈ కేసుతో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లోని సైబర్ మోసాలు వెలుగులోకి రాగా.. కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ, గుజరాత్, పశ్చిమబెంగాల్ లాంటి రాష్ట్రాల్లో సైబర్ రాకెట్ యాక్టివ్‌గా ఉన్నట్లు వెల్లడైంది.ఆయా రాష్ట్రాల్లోని సైబర్ రాకెట్ కారణంగా వేలాది మంది బాధితులుగా మారారని శ్రీ గంగానగర్ ఎస్పీ గౌరవ్‌యాదవ్ వెల్లడించారు. సైబర్ కేటుగాళ్లు మోసం చేసే విధానాలను గుర్తించినట్లు తెలిపారు. నకిలీ పెట్టుబడి పథకాలు, క్రిప్టో కరెన్సీ ట్రేడింగ్, ఫేక్ లక్కీ డ్రాల పేరుతో వాట్సాప్ కాల్స్, సోషల్ మీడియా, నకిలీ వెబ్‌సైట్‌ల ద్వారా ప్రజలను ఆకర్షించి.. మోసాలు చేస్తున్నారన్నట్లు తేలిందన్నారు. ఈ కేసులో కొన్ని ప్రైవేట్ బ్యాంకుల ఉద్యోగుల పాత్ర కూడా అనుమానాస్పదంగా ఉండడంతో ఆ దిశగా దర్యాప్తు చేస్తున్నామని ఎస్పీ గౌరవ్‌యాదవ్ తెలిపారు. మొత్తంగా.. రాజస్థాన్‌లోని బికనీర్ జిల్లాలో కృష్ణశర్మ అరెస్ట్‌తో సైబర్ నేరస్తుల నెట్‌వర్క్ బట్టబయలు అవుతోంది.విచారణలో సూత్రధారి లాల్ డోర్జే టెలిగ్రామ్, ఇంటర్నెట్ ద్వారా చైనీస్ ముఠాతో నేరుగా సంబంధం కలిగి ఉన్నారని తేలింది. దుబాయ్‌లో నివసిస్తున్న సుష్మ అనే మహిళతో సంప్రదింపులు జరిపారు. ఆమె చైనీస్ దుండగులకు బ్యాంకు ఖాతాలు, సిమ్ కార్డు, ఇమెయిల్ ఐడిలను అందించింది. ఈ ముఠా ఒక్కొక్క ఖాతాను 5 లక్షల రూపాయలకు విక్రయించేది. ఆన్‌లైన్ ట్రేడింగ్, గేమింగ్ పేరుతో ఈ ఖాతాల ద్వారా చైనా నుండి డబ్బు బదిలీ చేయడం జరిగింది.ఇందులో నిందితుడు ప్రతి లావాదేవీకి 2.5 నుండి 5 శాతం కమీషన్ తీసుకునేవాడు. ఈ మొత్తాన్ని %ఖూఱు% వంటి క్రిప్టోకరెన్సీలలో తీసుకున్నారు.

సుజల్ తమంగ్ పని ఖాతాదారులను పర్యవేక్షించడం, వారి మొబైల్‌లలో %ఉూాఖ% యాప్‌ను ఇన్‌స్టాల్ చేయడం. ఇది ఒక గూఢచారి యాప్, దీని ద్వారా చైనీస్ దుండగులకు ఖాతాలకు పూర్తి యాక్సెస్ లభించింది. సుజల్ మొబైల్‌ను ఒక హోటల్‌లో ఉంచి నేపాల్‌లోని లాల్ డోర్జేకు యాక్సెస్‌ను అందించేవాడు. ఢిల్లీ నివాసి పవన్ జైన్ లాల్ డోర్జేను జైపూర్‌కు పిలిచాడు. ఈ ముఠా సభ్యులు దేశవ్యాప్తంగా బ్యాంకు ఖాతాల కోసం వెతుకుతారు. కమిషన్ ఇస్తామని ప్రజలను ఆకర్షించి వారిని ఒప్పించి, వారి మొబైల్ ఫోన్‌లలో %ఉూాఖ%లను ఇన్‌స్టాల్ చేయించుకుంటారు. అన్ని లావాదేవీలు డిజిటల్, ఎన్‌క్రిప్టెడ్ మార్గాల ద్వారా జరిగేవి.ఈ ముఠా సైబర్ మోసానికి పాల్పడినట్లు ఉత్తరప్రదేశ్, కేరళ, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ సహా ఏడు రాష్ట్రాల్లో ఫిర్యాదులు నమోదయ్యాయి. సమాచారం అందిన వెంటనే, ఆర్‌పీఎస్ అధికారి సోంచంద్ వర్మ నేతృత్వంలోని పోలీసులు ఉచ్చు బిగించి నలుగురు నిందితులను అరెస్టు చేశారు. వారిపై ఐటీ చట్టం, ఐపీసీలోని వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఇప్పటివరకు జరిగిన అత్యంత ప్రణాళికాబద్ధమైన అంతర్జాతీయ సైబర్ మోసాలలో ఇది ఒకటి అని, దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు చెబుతున్నారు. ఈ ముఠాతో సంబంధం ఉన్న మరికొందరు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## పుట్ట గొడుగుల్లా అడ్డగోలుగా పుట్టుకొస్తున్న ప్రైవేటు కళాశాలలపై చర్యలు తీసుకోవాలి...



తెలంగాణ రాష్ట్రం లో పుట్ట గొడుగుల్లా అడ్డ గోలు గా పుట్టుకొస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అక్రమం గా అధిక మొత్తం లో ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బలుముల ప్రేమ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నాగర్ కర్నూలు జిల్లా డీఈవోకు ఏఐఎస్ఎఫ్ నాయకులు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం ను శనివారం రోజు అంద చేసినట్లు ప్రేమ్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భం గా బలుమల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఇంటర్ బోర్డు నిబంధనలు పాటించ కుండా ఇష్టాను సారం గా వ్యవహరిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజుల వసూళ్లు చేస్తూ, ప్రైవేటు గా ముద్రించిన ప్రైవేటు పాఠ్య పుస్తకాలను అమ్ముతున్న ప్రైవేట్ ఇంటర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తం గా ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలో విపరీతం గా పెరిగి పోతున్న ప్రైవేటు జూనియర్ కళాశాల లు ప్రభుత్వ పర్మిషన్ లు లేకుండా తమ ఇష్టానుసారం గా విద్యా వ్యవస్థ ను ప్రైవేటు కళాశాల యాజమాన్యం లు నడుపుతున్నాయని ఆయన అన్నారు. తక్షణమే అలాంటి కళాశాలను గుర్తించి వాటిని సీజ్ చేయాలని ప్రేమ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ డైరెక్టర్ ను డిమాండ్ చేశారు. అదే విధం గా జిఓ నెంబర్ 29 ప్రకారం గా ఫైర్ సేఫ్టీ పద్ధతి పాటించ కుండా కళాశాలను పూర్తి గా ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధం గా ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు నడుస్తు న్నాయని అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా వెనుకబడ్డ ప్రాంతం కాబట్టి ఇక్కడ బడుగు బలహీన మైనార్టీ సంబంధించిన కుటుంబాల నుంచి విద్య అభ్యసించడానికి విద్యార్థినీ విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరుతారు అని ఆ విద్యార్థులకు ప్రైవేటు కళాశాల యాజమాన్యం నుంచి భారీ ముప్పు ఉంది అని ఆయన అన్నారు. అలాంటి ప్రైవేటు కళాశాలలను గుర్తించి "సీజ్" చేయాలని, అధిక ఫీజు వసూళ్లను, ప్రైవేటుగా జరుగుతున్న పాఠ్యపుస్తకాల విక్రయాలను అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా సమితి తరఫున ప్రేమ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని విద్యాశాఖ డైరెక్టర్ ను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా ఏఐఎస్ఎఫ్ అధ్యక్షుడు మధు గౌడ్, ఉపాధ్యక్షుడు నరేష్, జిల్లా నాయకులు మధు, శివ ప్రసాద్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా పెద్దవూర బ్రహ్మయ్య

మన ఆలోచన సాధన సమితి(మాస్)రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా పెద్దవూర



బ్రహ్మయ్యకు మాస్ అధ్యక్షులు శ్రీ కటకం నర్సింగ్ రావు చేతుల మీదుగా నియామక పత్రం ఇవ్వడం జరిగింది.మన ఆలోచన సాధన సమితి(మాస్)ప్రచార కార్యదర్శి బాధ్యతలు స్వీకరించినతర్వాత బ్రహ్మయ్య మాట్లాడుతూ మన ఆలోచన సాధన సమితి గ్రామాలలో ఉన్నటువంటి బీసీలను చైతన్య పరచడానికి ఆవిర్భవించిందితెలిపారు.నాపై నమ్మకంతో ఈ పదవి కట్టబెట్టిన మాస్ అధ్యక్షులు శ్రీ కటకం నర్సింగరావు గారికి మరియు నరసింహ గౌడ్ కుతజ్ఞతలు తెలిపారు.

## మానేరు వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నెరవేర్చబోతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్.



మానేరు వాగు మీద బ్రిడ్జి నిర్మిస్తామని ఇచ్చిన హామీని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్, రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇచ్చిన హామీ నెరవెర బొతున్న సందర్భంగా రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు డాక్టర్ పుల్లెల పవన్ కుమార్ రాష్ట్ర బిజెపి నాయకులు సొల్లు అజయ్ వర్మ గన్నేరువరం మండల బిజెపి అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో మానేరు బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు పుల్లెల జగన్మోహన్ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పుల్లెల రాము,ఘర్మకుర్తి ప్రవీణ్, కూన మహేష్ మొదలైన వాళ్లు పాల్గొన్నారు.

# నిర్వచనీయమైన అనుభూతిని పంచే

# పాపికొండల విహారయాత్ర మళ్లీ మొదలు: పూర్తి వివరాలివే!





అందమైన పాపికొండల మధ్య బోటు ప్రయాణం ఓ అనిర్వచనీయమైన అనుభూతిని మిగిలిస్తుంది. చుట్టూ ఎత్తయిన పర్వతాలు, మధ్యలో పరవళు తొక్కే గోదారిపై బోటులో షికారు చేయడం..జీవితాంతం గుర్తుండిపోయేలా చిరస్మరణీయమైన తీపి గుర్తులను అందిస్తుంది. తూర్పు కనుమల్లోని దట్టమైన అడవులతో నిండిన పాపికొండల మధ్య బోటు ప్రయాణం చేయడానికి ఉవ్విళ్లూరుతుంటారు ప్రకృతి ప్రేమికులు. పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల మధ్య సుమారు 40 కిలోమీటర్ల మేర విస్తరించిన ఈ పాపికొండల బోటు ప్రయాణాన్ని ఏపీ ప్రభుత్వం పునరుద్ధరించింది. రాజమహేంద్రవరం నుంచి రాజమహేంద్రవరం నుంచి పాపికొండల విహార యాత్ర మొదలవుతుంది. దేవిపట్నం మండలంలోని పోశమ్మగండి గుడి వరకు రోడ్డు మార్గంలో సాగుతుంది. అక్కడినుండి లాంచిల్లో పూడిపల్లి, సిరివాక, కొల్లూరు మీదుగా పేరంటాలపల్లి ఈశ్వరాలయం వరకు సాగుతుంది. ఈ యాత్రలో గోదావరి చాలా తక్కువ వెడల్పుతో ప్రవహిస్తుంటుంది. దేవీపట్నం మండలంలోని కచ్చులూరు వద్ద లాంచీ ప్రమాదానికి గురి కావడం, సుమారు 50 మందికి పైగా ప్రయాణకులు జలసమాధి కావడంతో దీన్ని నిలిపివేసింది ప్రభుత్వం. ఆ తరువాత కరోనా వైరస్ పరిస్థితులు తలెత్తడంతో దీని పునరుద్ధరణలో జాప్యం చోటు చేసుకుంది. ఏపీలో ముందస్తు ఎన్నికలు - తేల్చేసిన సజ్జల..!!

11 బోట్లు అందుబాటులో.. మొత్తంగా పాపికొండల విహార యాత్ర కోసం ఏపీ ప్రభుత్వం 11 బోట్లకు అనుమతి ఇచ్చింది. వాటిలో రెండు పర్యాటక సంస్థ ఆధీనంలో నడిచేవి. మిగిలిన తొమ్మిది లాంచీలను ప్రైవేటు ఆపరేటర్లు నడిపిస్తున్నారు. 2019లో సంభవించిన బోటు ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని ఏపీ ప్రభుత్వం అనేక కట్టుదిట్టమైన చర్యలను చేపట్టింది. పర్యాటకులు వాటిని తప్పనిసరిగా అనుసరించాల్సి ఉంటుంది. లైఫ్ జాకెట్ ధరించాలి. కరోనా వైరస్ ప్రొటోకాల్స్‌ను పాటించాలి. ఇదివరకటి నిబంధనలతో పోల్చితే.. ఈ సారి అనేక మార్పులు చేశారు అధికారులు. గత అనుభవాల నేపథ్యంలో- ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. అమరావతిపై హైకోర్టులో మరో ట్విస్ట్? జగన్ సర్కార్ ముందు కీలక ప్రశ్న..! టికెట్ ధర.. పాపికొండల విహార యాత్రకు అధికారులు 1,250 రూపాయలను టికెట్ ధరగా నిర్ధారించారు. ఒక్కో పర్యాటకుడి రానుపోను ఛార్జీలు, నివాసం, భోజన వసతిని ఇందులోనే వసూలు చేస్తారు. ఆఫ్‌లైన్‌తో పాటు ఆన్‌లైన్ ద్వారా కూడా టికెట్లను బుక్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్ ద్వారా టికెట్ బుకింగ్ సౌకర్యం ఏపీ పర్యాటక సంస్థకు చెందిన అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది.


ఈ వెబ్‌సైట్ అడ్రస్.. ఆఫ్‌లైన్ ద్వారా టికెట్లను పర్యాటక కేంద్రాల కౌంటర్ల ద్వారా కొనుగోలు చేయవచ్చు. తిరుమలలో అత్యాధునిక టెక్నాలజీతో పటిష్టమైన ఆక్టోపస్ పోలీసు దళం ! పైలెట్ బోటు ఏర్పాటు.. ఎప్పుడూ లేనివిధంగా ఈ సారి కొత్తగా పైలెట్ బోటును ఏర్పాటు చేశారు అధికారులు. పైలెట్ బోటు ముందుగా వెళ్తుంది. పర్యాటకుల లాంచీలు దాన్ని అనుసరించాల్సి ఉంటుంది. పర్యాటకుల రక్షణ కోసం అయిదు చోట్ల కంట్రోల్‌రూమ్‌లను అందుబాటుకి తీసుకొచ్చింది. రెవెన్యూ, పోలీసు, పర్యాటక, జలవనరుల శాఖ సిబ్బంది ఈ కంట్రోల్ రూమ్‌లల్లో అందుబాటులో ఉంటారు. వాటి పర్యవేక్షణ బాధ్యతను స్థానిక డిప్యూటీ తహసీల్దార్‌కు అప్పగించారు.

పైలెట్ బోటులో.. పర్యాటకుల బోట్లకు చుక్కానిలా ఉండే పైలెట్ బోటులో గజ ఈతగాళ్లతో కూడిన రెస్క్యూ టీమ్ అందుబాటులో ఉంటుంది. ఏదైనా అనుకోని ప్రమాదం ఎదురైతే.. పర్యాటకులను తక్షణమే కాపాడటానికి అవసరమైన తాళ్లు, అదనపు లైఫ్ జాకెట్లు, ఆక్సిజన్ వంటివి అందుబాటులో ఉంటాయి. తొలుత ఈ రెస్క్యూ టీమ్‌తో కూడిన పైలెట్ బోటు బయలుదేరాలి. దాన్ని పర్యాటకుల బోట్లు అనుసరించాల్సి ఉంటుంది. చివరన ఎస్కార్ట్ బోటులో శాటిలైట్ ఫోన్ కూడా అందుబాటులో ఉంటుంది. పైలెట్, ఎస్కార్ట్ బోటు లేనిదే పర్యాటకుల లాంచీలను తీసుకెళ్లడం నిషేధం.

# నదిలో హైలెస్సో హైలెస్సా.. సోమశిల నుంచి

# శ్రీశైలం వరకు బోటు షికారు.. సూపర్ అంటే సూపర్..

**సోమశిలనుంచి శ్రీశైలం పడవ ప్రయాణానికి పర్యాటకశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమశిల నుంచి నల్లమల కొండల మధ్యలో ప్రవహించే కృష్ణా నదిఅందాలను తిలకిస్తూ సాగే ఈ పడవ ప్రయాణం కోసం పర్యాటకశాఖ చర్యలు చేపట్టింది. కానీ పర్యాటకులు అంతంత మాత్రంగానే వస్తుండడంతో లాంచీ ముందుకు కదలడం లేదు. గతేడాది కూడా ఇదే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో ఈ ఏడాదైనా నావ కదిలేనా అనే సందిగ్ధంలో అధికారులు ఉన్నారు.సోమశిల పడవ ప్రయాణానికి పర్యాటకశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమశిల నుంచి నల్లమల కొండల మధ్యలో ప్రవహించే కృష్ణా నది అందాలను తిలకిస్తూ సాగే ఈ పడవ ప్రయాణం కోసం పర్యాటకశాఖ చర్యలు చేపట్టింది. కానీ పర్యాటకులు అంతంత మాత్రంగానే వస్తుండడంతో లాంచీ ముందుకు కదలడం లేదు. గతేడాది కూడా ఇదే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో ఈ ఏడాదైనా నావ కదిలేనా అనే సందిగ్ధంలో అధికారులు ఉన్నారు .నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో సోమశిలలో పర్యాటకశాఖ రెండు లాంచీలను ఏర్పాటు చేసింది. ఏడేళ్ల క్రితం సోమేశ్వరం అనే పేరుతో మినీ లాంచీ, ఏసీ లాంచీని ఏర్పాటు చేసి శ్రీశైలం వరకు ప్రయాణం ఏర్పాటు చేసింది. అప్పట్లో ఈ బోటు షికారుకు పర్యాటకులు ఎంతో ఉత్సాహం చూపారు. పర్యాటకుల తాకిడి పెరగడంతో 2019లో స్వదేశీ దర్శన పథకం కింద రూ. 2 కోట్ల 50 లక్షలతో 120 మంది ప్రయాణించే విధంగా ఏసీ లాంచీ ఏర్పాటు చేశారు. కేవలం సోమశిల నుంచి శ్రీశైలం వరకు తిప్పేవారు. మినీ లాంచీ, నాన్ ఏసి లాంచీ మాత్రం సోమశిల పరిసర ప్రాంతాల్లో తిప్పుతారు.**







నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో సోమశిలలో పర్యాటకశాఖ రెండు లాంచీలను ఏర్పాటు చేసింది. ఏడేళ్ల క్రితం సోమేశ్వరం అనే పేరుతో మినీ లాంచీ, ఏసీ లాంచీని ఏర్పాటు చేసి శ్రీశైలం వరకు ప్రయాణం ఏర్పాటు చేసింది. అప్పట్లో ఈ బోటు షికారుకు పర్యాటకులు ఎంతో ఉత్సాహం చూపారు. పర్యాటకుల తాకిడి పెరగడంతో 2019లో స్వదేశీ దర్శన పథకం కింద రూ. 2 కోట్ల 50 లక్షలతో 120 మంది ప్రయాణించే విధంగా ఏసీ లాంచీ ఏర్పాటు చేశారు. కేవలం సోమశిల నుంచి శ్రీశైలం వరకు తిప్పేవారు. మినీ లాంచీ, నాన్ ఏసి లాంచీ మాత్రం సోమశిల పరిసర ప్రాంతాల్లో తిప్పుతారు.

శ్రీశైలం వాకు లాంచీ ప్రయాణం 2019లో ప్రారంభం అవగా ఇప్పటివరకు కేవలం 17 సార్లు మాత్రమే సోమశిల - శ్రీశైలం మధ్య తిప్పారు. 2019లో నాలుగు సార్లు, 2020లో 11 సార్లు ట్రిప్పులు వేశారు. 2021లో తిప్పలేదు. ఈ ఏడాది ఆగస్టు మొదటి నుంచి నదీ ప్రవాహం నిలకడగా ఉన్నప్పటికీ లాంచీ ప్రయాణాలు అంతగా ప్రారంభం కాలేదు.

శ్రీశైలం వాకు లాంచీ ప్రయాణం 2019లో ప్రారంభం అవగా ఇప్పటివరకు కేవలం 17 సార్లు మాత్రమే సోమశిల - శ్రీశైలం మధ్య తిప్పారు. 2019లో నాలుగు సార్లు, 2020లో 11 సార్లు ట్రిప్పులు వేశారు. 2021లో తిప్పలేదు. ఈ ఏడాది ఆగస్టు మొదటి నుంచి నదీ ప్రవాహం నిలకడగా ఉన్నప్పటికీ లాంచీ ప్రయాణాలు అంతగా ప్రారంభం కాలేదు.

శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభం కావాలంటే కనీసం 70 మంది ప్రయాణికులు ఉండాలి. లేదా రూ. 1,30,000కు పైగా చార్జీలు రూపంలో వసూలు కావాలి. అయితే లాంచీ ప్రయాణానికి పర్యాటకులు అంతమంది ఒకేసారి రావడం లేదు. దీంతో ఈ ప్రయాణాలు ముందుకు సాగడం లేదు. సోమశిల పరిసర ప్రాంతాల్లో నదీ విహారం అందుబాటులో ఉన్నప్పటికీ పలు కారణాలవల్ల సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై పర్యాటకులు ఆసక్తి కనబరచడం లేదు.

శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభం కావాలంటే కనీసం 70 మంది ప్రయాణికులు ఉండాలి. లేదా రూ. 1,30,000కు పైగా చార్జీలు రూపంలో వసూలు కావాలి. అయితే లాంచీ ప్రయాణానికి పర్యాటకులు అంతమంది ఒకేసారి రావడం లేదు. దీంతో ఈ ప్రయాణాలు ముందుకు సాగడం లేదు. సోమశిల పరిసర ప్రాంతాల్లో నదీ విహారం అందుబాటులో ఉన్నప్పటికీ పలు కారణాలవల్ల సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై పర్యాటకులు ఆసక్తి కనబరచడం లేదు.

పర్యాటకులు సోమశిల ప్రాంతాల్లో విహరించేందుకు మాత్రం ఉత్సాహం చూపుతున్నారు. ఈ లాంచీలో 15 నిమిషాలు పాటు తిప్పేందుకు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ. 50లు, చిన్న పిల్లలకు రూ. 30లు చొప్పున వసూలు చేస్తున్నారు. 20 మంది ప్రయాణికులు ఒకేసారి ప్రయాణించవచ్చు. ఒకవేళ ఎవరైనా రూ. 4000 చెల్లిస్తే గంటపాటు వారికి బృందం మొత్తం నదిలో తిప్పుతారు.దపర్యాటకులు సోమశిల ప్రాంతాల్లో విహరించేందుకు మాత్రం ఉత్సాహం చూపుతున్నారు. ఈ లాంచీలో 15 నిమిషాలు పాటు తిప్పేందుకు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ. 50లు, చిన్న పిల్లలకు రూ. 30లు చొప్పున వసూలు చేస్తున్నారు. 20 మంది ప్రయాణికులు ఒకేసారి ప్రయాణించవచ్చు. ఒకవేళ ఎవరైనా రూ. 4000 చెల్లిస్తే గంటపాటు వారికి బృందం మొత్తం నదిలో తిప్పుతారు.

సోమేశ్వరం వద్ద నదిలో లాంచీ ప్రయాణం చేసేందుకు ఇష్టపడుతున్నారు పర్యాటకులు. పర్యటకశాఖకు ప్రతినెలా రూ. లక్షకు పైగా ఆదాయం వచ్చేది. కానీ ఈ సంవత్సరం ఇప్పటివరకు ఎలాంటి ఆదాయం రాలేదు. లాంచీ ప్రయాణాలు ప్రారంభించాలని, శ్రీశైలం వరకు తిరిగే లాంచీలకు ప్రయాణికులను ఆకర్శించేలా చర్యలు చేపట్టాలని పర్యాటకశాఖ ఆదేశించింది.సోమేశ్వరం వద్ద నదిలో లాంచీ ప్రయాణం చేసేందుకు ఇష్టపడుతున్నారు పర్యాటకులు. పర్యటకశాఖకు ప్రతినెలా రూ. లక్షకు పైగా ఆదాయం వచ్చేది. కానీ ఈ సంవత్సరం ఇప్పటివరకు ఎలాంటి ఆదాయం రాలేదు. లాంచీ ప్రయాణాలు ప్రారంభించాలని, శ్రీశైలం వరకు తిరిగే లాంచీలకు ప్రయాణికులను ఆకర్శించేలా చర్యలు చేపట్టాలని పర్యాటకశాఖ ఆదేశించింది. 7/ 9 సోమశిల నుంచి లాంచీని మొదట్లో నేరుగా శ్రీశైలం పాతాళ గంగకు వద్దకు తీసుకెళ్లేవారు. అయితే రాష్ట్ర సరిహద్దు పంచాయతీ తలెత్తడంతో తెలంగాణ రాష్ట్రంలోని ఈగలపెంట వద్దనే లాంచీని నిలిపివేస్తున్నారు. అక్కడి నుంచి శ్రీశైలం చేరుకోవాలంటే బస్సు లేదా ఇతర వాహనాల్లో 21 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. సోమశిల నుంచి ఈగలపెంట వరకు ప్రయాణం దాదాపు 6 గంటల పాటు సాగుతుంది. మధ్యలో ఎక్కడా ఆగేందుకు ఏర్పాట్లు కూడా లేవు. ఈ కారణం వల్ల కూడా పర్యాటకులు శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై ఆసక్తి చూపడం లేదు.

సోమశిల నుంచి లాంచీని మొదట్లో నేరుగా శ్రీశైలం పాతాళ గంగకు వద్దకు తీసుకెళ్లేవారు. అయితే రాష్ట్ర సరిహద్దు పంచాయతీ తలెత్తడంతో తెలంగాణ రాష్ట్రంలోని ఈగలపెంట వద్దనే లాంచీని నిలిపివేస్తున్నారు. అక్కడి నుంచి శ్రీశైలం చేరుకోవాలంటే బస్సు లేదా ఇతర వాహనాల్లో 21 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. సోమశిల నుంచి ఈగలపెంట వరకు ప్రయాణం దాదాపు 6 గంటల పాటు సాగుతుంది. మధ్యలో ఎక్కడా ఆగేందుకు ఏర్పాట్లు కూడా లేవు. ఈ కారణం వల్ల కూడా పర్యాటకులు శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై ఆసక్తి చూపడం లేదు.

లాంచిలో ప్రయాణించేందుకు పర్యాటకశాఖ గత ఆగస్టు 23వ తేదీన టికెట్ ధరలను ప్రకటించింది. గతంలో కంటే ఈసారి లాంచి ప్రయాణం చార్జీల ధరలు పెరిగాయి. హైదరాబాద్ నుంచి పర్యాటకశాఖ బస్సు ద్వారా సోమశిలకు చేరుకొని అక్కడి నుంచి శ్రీశైలానికి లాంచీలో వెళ్లి మరుసటి రోజు తిరిగి సోమశిలకు, అక్కడి నుంచి హైదరాబాద్ చేరుకునేందుకు ఒక్కొక్కరికి ?4,999గా ధర నిర్ణయించారు.

లాంచిలో ప్రయాణించేందుకు పర్యాటకశాఖ గత ఆగస్టు 23వ తేదీన టికెట్ ధరలను ప్రకటించింది. గతంలో కంటే ఈసారి లాంచి ప్రయాణం చార్జీల ధరలు పెరిగాయి. హైదరాబాద్ నుంచి పర్యాటకశాఖ బస్సు ద్వారా సోమశిలకు చేరుకొని అక్కడి నుంచి శ్రీశైలానికి లాంచీలో వెళ్లి మరుసటి రోజు తిరిగి సోమశిలకు, అక్కడి నుంచి హైదరాబాద్ చేరుకునేందుకు ఒక్కొక్కరికి ?4,999గా ధర నిర్ణయించారు.

ఈ ప్రయాణంలో పర్యాటకులకు శ్రీశైలంలో భోజనం, వసతి కూడా ఏర్పాటు చేశారు. ఇక నేరుగా సోమశిల నుంచి శ్రీశైలం వరకు ప్రయాణానికి రూ. 2000, అటు నుంచి వచ్చే ప్రయాణానికి రూ. 2,600గా ధరలు నిర్ణయించారు. చిన్న పిల్లలకు ఈ చార్జీల్లో కొంతమేర రాయితీలు కల్పించారు.

ఈ ప్రయాణంలో పర్యాటకులకు శ్రీశైలంలో భోజనం, వసతి కూడా ఏర్పాటు చేశారు. ఇక నేరుగా సోమశిల నుంచి శ్రీశైలం వరకు ప్రయాణానికి రూ. 2000, అటు నుంచి వచ్చే ప్రయాణానికి రూ. 2,600గా ధరలు నిర్ణయించారు. చిన్న పిల్లలకు ఈ చార్జీల్లో కొంతమేర రాయితీలు కల్పించారు.

# పర్యాటకులూ! బ్యాక్ ప్యాక్ సర్దుకోండి.. సియాచిన్ గ్లేసియర్ పిలుస్తోంది!






సియాచిన్ గ్లేసియర్. పర్యాటకులు, పర్వాతారోహాల స్వర్గధామం. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించినా సరే.. సియాచిన్ గ్లేసియర్ అంచులను ముద్దాడాలని కలలు కంటుంటారు. ప్రపంచంలోనే ఎత్తయిన యుద్ధ భూమిగా దీన్ని పరిగణిస్తుంటారు. ఒకవైపు చైనా, మరోవైపు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) మధ్య ఉండే ఓ చిన్న ప్రదేశం ఇది. వ్యూహాత్మకంగా భారత సైన్యానికి అత్యంత కీలకమైనది కూడా. కార్గిల్ యుద్ధ సమయంలో సియాచన్ గ్లేసియర్ పాత్ర చాలా ఉంది. ఆకాశాన్నంటే హిమాలయ పర్వత పంక్తుల మధ్య ఉండే ఈ ప్రాంతంలో కొద్దిరోజుల కిందటే సుమారు 130 టన్నుల చెత్తను ఏరివేశారు జవాన్లు. ఎంత అందమైనదో..అంతే ప్రమాదకరమైనది.. ఎంత అందమైనదో.. అంతే ప్రమాదకరమైనది కూడా. ఎందుకంటే- తరచూ ఇక్కడ మంచు తుఫాన్లు సంభవిస్తుంటాయి. గంటకోసారి వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటుంటాయి. ఏదో మట్టి పెళ్లల తరహాలో మంచు చరియలు విరిగి పడుతుంటాయి. దీన్నే అవలాంచ్ అంటుంటారు. అలాంటి సియాచిన్ గ్లేసియర్.. పర్వతారోహకులు, సాహస యాత్రికులు, పర్యాటకులకు రారమ్మని పిలుస్తోంది. సియాచిన్ గ్లేసియర్ లో పర్యాటకులకు అనుమతి ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం. జమ్మూ కాశ్మీర్ కు స్వయం ప్రతిపత్తిని కల్పించడానికి ఉద్దేశించిన ఆర్టికల్ 370ని రద్దు చేయడం, ఆ రాష్ట్రాన్ని రెండుగా విభజించి కేంద్ర పాలిత ప్రాంతాలుగా ప్రకటించిన తరువాత.. అభివృద్ధిపై దృష్టి సారించింది కేంద్ర ప్రభుత్వం. పారిశ్రామికంగా, మౌలిక సదుపాయాల కల్పన పరంగా పెద్దగా సౌకర్యాలు లేని జమ్మూ కాశ్మీర్ కు పర్యాటక రంగం ఒక్కటే ప్రధాన ఆదాయ వనరు. అందుకే- ఆ రంగాన్ని బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగానే.. సియాచిన్ గ్లేసియర్ ను సందర్శించడానికి పర్యాటకులకు అనుమతి ఇచ్చిందని అంటున్నారు.ఆ ఘనత కేసీఆర్‌దే: సిరిసిల్లలో మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు లడక్ కు పర్యాటకుల తాకిడి.. సియాచిన్ గ్లేసియర్ ప్రాంతాన్ని పర్యాటకుల సందర్శన కోసం తెరవడం వల్ల లడక్ భారీగా లబ్ది పొందుతుంది. ఈ ప్రాంతానికి చేరుకోవాలంటే లడక్ గుండా రాకపోకలను సాగించాల్సి ఉంటుంది. ఫలితంగా- అక్కడ రోడ్లు, హోటళ్లు, పర్యాటక రంగానితో ముడిపడి ఉన్న మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందుతాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. సియాచిన్ బేస్ క్యాంప్ నుంచి ఎత్తయిన కుమార్ పోస్ట్ వరకూ వెళ్లడానికి కేంద్రం ప్రభుత్వం పర్యాటకులకు అనుమతి ఇచ్చింది. ఎప్పటి నుంచో సియాచిన్ గ్లేసియర్ ను సందర్శించాలని భావిస్తోన్న పర్యాటకులకు ఈ నిర్ణయం ఓ వరంలా మారింది. ఏపీలో ముందస్తు ఎన్నికలు - తేల్చేసిన సజ్జల..!! ఎంపిక చేసిన జర్నలిస్టులు, కొందరు కూలీలకు మాత్రమే ఇప్పటిదాకా ఛాన్స్ ఇప్పటిదాకా సియాచిన్ గ్లేసియర్ ను స్థానికులు కూడా సందర్శించలేదంటే ఆశ్చర్యం వేస్తుంది. లడక్ గానీ, చుట్టు పక్కల గ్రామాల వారు గానీ సియాచిన్ ప్రాంతాన్ని సందర్శించలేదు. కారణం- ఆర్మీ. రెండు వివాదాస్పద దేశాలతో సరిహద్దులను పంచుకుంటున్న ప్రాంతం కావడం వల్ల ఈ ప్రాంతాన్ని తమ ఆధీనంలో ఉంచుకుంది సైన్యం. సాధారణ ప్రజలకు కూడా ఇక్కడికి రాకపోకలు కల్పించే అవకాశం ఇవ్వలేదు. సైన్యానికి అవసరమైన సామాగ్రిని చేరవేయడానికి ఎంపిక చేసిన కొందరు కూలీలు, ఆర్మీ సన్నాహకాలను కవర్ చేయడానికి కొందరు జర్నలిస్టులకు మాత్రమే అవకాశం ఉండేది. తాజాగా కేంద్రం తీసుకున్న నిర్ణయంతో ఇక ఎవ్వరైనా సియాచిన్ ను సందర్శించడానికి అవకాశం ఏర్పడింది.

# మనవడు చెప్పిన కిటుకు



‘గృహప్రవేశానికి రేపు తాతగారింటికి వెళ్తున్నావు. మామయ్య సాయంత్రం వస్తానని చెప్పాడు. పాఠశాలలో రెండు రోజుల సెలవు అడుగు’ తల్లి చెప్పగానే పన్నెండేళ్ళ ప్రశాంత్ ఆనందానికి అవధులు లేకుండా పోయింది. గబగబా పాఠశాలకు బయలుదేరాడు. పాఠశాలకు చేరినప్పటి నుండి పల్లె ప్రయాణం గురించి మిత్రులతో చర్చించడం మొదలు పెట్టాడు. పల్లె అందాలు, పల్లె బంధుత్వాల గురించి వివరించాడు. మిత్రులు కూడా ఆసక్తిగా వినసాగారు. ప్రధానోపాధ్యాయుడితో సెలవు మంజూరు చేయించుకున్నాడు. ఇంటికి వెళ్ళటంతోనే మామయ్య కనిపించేసరికి ప్రశాంత్‌లో మరీ జోష్ పెరిగింది. పరిగెత్తుకుంటూ వెళ్ళి మామయ్య చేతుల మధ్య ఒదిగిపోయాడు. భోజనాలు పూర్తయ్యాయి. మామయ్య పక్కన చేరిన ప్రశాంత్ కబుర్లు చెబుతూనే నిద్రలోకి జారుకున్నాడు. పక్షుల అరుపులతో మేల్కొన్నాడు ప్రశాంత్. అప్పటికే మామయ్య స్నానం చేసివచ్చాడు. ప్రశాంత్ మామయ్యతోపాటు ఫస్ట్ బస్సు ఎక్కేసాడు.

రెండు గంటల ప్రయాణం తరువాత ఇద్దరూ పల్లె చేరుకున్నారు. ప్రశాంత్‌కి అందరూ పలకరింపుల స్వాగతం పలికారు. తరువాత మేడపైకి వెళ్ళాడు. చుట్టూ పొలాలు, పచ్చని పైరు చూడముచ్చటగా కనిపించింది. మనస్సుకు తెలియని ఆనందం కలిగింది. పల్లె ఎంత బాగుంది! అనుకున్నాడు. ఇంతలో పాము, పాము అంటూ గోల వినిపించింది. ఆతృతతో కిందకు దిగిన ప్రశాంత్ అటువైపు వెళ్ళాడు. ఒకతను కర్రతో పామును చంపడానికి వచ్చాడు. ప్రశాంత్ తాతగారు అడ్డుకున్నారు. శుభమా అని గృహ ప్రవేశం చేస్తున్నాం. పాముని చంపొద్దు వారించాడు. అలాగైతే ఎలా? ఇది విషజంతువు. ఇప్పుడు దారి మళ్లించినా ఏదో ఒక రోజు ప్రమాదమే చెప్పాడు కర్ర తెచ్చిన వ్యక్తి. అవి మన నివాసాలపై పడితే మనం ఊరుకోవాలా? వెనుక నుంచి మరో మనిషి వకాల్తా పుచ్చుకుని మాట్లాడాడు. ప్రశాంత్ కల్పించుకుని అవి మన నివాసాల దగ్గరకు రాలేదు. మనమే వాటి నివాసాల దగ్గర ఇల్లు కట్టుకున్నాం. పొలాలన్నీ విషపూరితం చేశాం. అందుకే ఇలా వస్తున్నాయి చెప్పాడు ప్రశాంత్. ఇలా పాములు ఇళ్ళల్లోకి రాకుండా ఉండాలంటే నా దగ్గర ఓ కిటుకు ఉంది ఊరించినట్టు అన్నాడు ప్రశాంత్అందరూ ఏమిటి? అంటూ ముక్తకంఠంతో అడిగారు. సాయంత్రం చెబుతాను అన్నాడు ప్రశాంత్. గృహ ప్రవేశం పూజలు పూర్తయ్యాయి, మరో పక్క భోజనాలు పూర్తయ్యాయి. ఓ పట్నం పిల్లోడా! కిటుకంటూ ఊరించావు, చెప్పకుండా తిరుగుతున్నావు అని అక్కడకొచ్చిన పెద్దలు అడిగారు. మీరందరూ ఆచరిస్తానని మాట ఇస్తే చెబుతాను షరతు పెట్టాడు ప్రశాంత్. నువ్వు చెప్పేది ఆచరించాక ఫలితం రాకపోతే గడుసుగా అడిగాడు అందులో ఒకరు. మీరంతా రైతులు. అందరి ఆకలి తీర్చే నిస్వార్థ పరులు. సంకల్పబలంతో దేనినైనా సాధించగలరు అంటూ ఆచరించవలసిన విధానాన్ని చెప్పాడు ప్రశాంత్. ఇంతేనా... అంటూ తేలిగ్గా అనేశారు పెద్దలు. ఇది చిత్తశుద్ధితో ఆచరించండి. సంవత్సరం పోయాక నేను ఇక్కడకు వస్తాను. పాముల బెడద తగ్గిందని మీరే చెబుతారు. నమ్మకంగా చెప్పాడు ప్రశాంత్. అలాగే అన్నారు. ఆరు మాసాలు గడిచాక తాతగారి నుండి ఓ ఉత్తరం వచ్చింది. ప్రియమైన మనవడికి, ఆశీస్సులు. నువ్వు పాముల నిరోధానికి వేసిన మంత్రం ఫలించింది. ఇప్పుడు ఇళ్ళల్లోకి వచ్చే పాముల బెడద తగ్గింది. నీ రాక గురించి గ్రామ పెద్దలు ఎదురు చూస్తున్నారు.

# మతిమరపు తాబేలు

ఒక తాబేలు ఆయాసంతో నడుస్తోంది. దారిలో దానికి నక్క కనిపించింది.
‘ఏంటి మిత్రమా! ఎక్కడికి వెళుతున్నావు ?’ అని అడిగింది నక్క.
‘నా పిల్లల్ని చూసుకోవడానికి వెళుతున్నాను’ అంది తాబేలు. ‘నీకు పిల్లలు ఎక్కడున్నారూ? మతిమరపుకానీ రాలేదు కదా?!’ ఆశ్చర్యపోయింది నక్క.
‘నిజమే! నాకు ఇంతవరకూ పిల్లలు లేరు. కానీ చెరువుగట్టు మీద ఇసుక లోపల నేను గుడ్లు పెట్టాను. దాదాపు రెండు నెలల పది రోజులు అయ్యింది. అవి ఇప్పుడు పిల్లలు అవుతాయి’ అంది తాబేలు.
‘అవునా! కానీ నేనెప్పుడూ చెరువు ఒడ్డున గుడ్లు చూడనేలేదే..! అయినా ఇప్పటివరకూ ఉంటాయా?’ అని ఆశ్చర్యపోయింది నక్క.
ఆ మాటకు తాబేలు ‘నేను గుడ్లు పెట్టి, వాటిపై ఇసుక కప్పాను’ అని చెప్పింది.
‘అలాగా! అయితే నేనూ వస్తాను. నీ పిల్లల్ని చూస్తాను!’ అంది నక్క.
తాబేలు, నక్క అలా నడుచుకుంటూ, నడుచుకుంటూ.. పోతూ ఉండగా దార్లో వాటికి కోతి కనిపించింది.
‘నక్కబావా! మీరిద్దరూ ఎక్కడికి వెళుతున్నారు?’ అని అడిగింది కోతి.
విషయం చెప్పింది తాబేలు.
‘ఎప్పుడో గుడ్లు పెట్టావు. ఇప్పటి దాకా పొదిగాయో లేదో చూడలేదు.. అసలు పట్టించుకోలేదు.. అవి ఎప్పుడో కుళ్ళిపోయుంటాయి. నీకు ఇంత మతిమరపు అయితే ఎలా?’ అంటూ వాటి వెంట చూడటానికి వెళ్ళింది కోతి.
ఆ మూడూ నడుచుకుంటూ చెరువు వైపు పోసాగాయి. కొద్ది దూరం పోయేసరికి వాటికి కుందేలు కనిపించింది.
‘ఎక్కడికి వెళుతున్నారు?’ అని అడిగింది కుందేలు. విషయం చెప్పింది తాబేలు.
‘నీకున్నంత బద్ధకం, మతిమరపు ఎవరికీ ఉండదు. ఇన్నిరోజులు గుడ్లని మరిచిపోయి ఎలా ఉన్నావు. పైగా ఈ రోజే గుడ్ల నుంచి పిల్లలు పుడతాయని జోశ్యం చెపుతున్నావు. నీ మతిమరపుకు గుడ్లు ఎప్పుడో మురిగిపోయి ఉంటాయి’ అంది కుందేలు.
అవి నాలుగూ నడుచుకుంటూ చెరువుకు చేరాయి. ‘నువ్వు గుడ్లు ఎక్కడ పెట్టావో అదైనా గుర్తుందా?’ ఎగతాళిగా అంది నక్క.



‘అదిగో ! ఆ ఉత్తరం వైపు ఉన్న బండరాయి పక్కనే ఇసుకలో గుడ్లు పెట్టాను’ అంది తాబేలు. అవి నాలుగు వేగంగా బండరాయి వద్దకు చేరాయి. తన పదునైన గోర్లతో ఇసుకను తవ్వింది తాబేలు. అప్పుడే గుడ్ల నుంచి విచ్చుకున్న బుజ్జి బుజ్జి తాబేలు పిల్లలు ఇసుకలో నుంచి బయటికి వచ్చాయి. బుజ్జి తాబేళ్లని చూసి ముచ్చటపడింది తల్లి తాబేలు. వాటిని ముద్దాడింది. అవి తల్లిని చూసి ఆనందపడ్డాయి. ఇదంతా గమనిస్తున్న నక్క, కోతి, కుందేలు ఆశ్చర్యపోయాయి.
తాబేలును అనవసరంగా ఏదేదో అన్నామని పశ్చాత్తాపం చెందాయి. తాబేలుకు మతిమరుపు లేదని, గుడ్లు ఎక్కడ పెట్టిందో కచ్చితంగా గుర్తుంచుకుందని.. పైగా అవి పొదిగే కచ్చితమైన సమయం తాబేలుకు తెలుసుననీ.. మనకే తన గురించి తెలియదని సిగ్గుపడ్డాయి.
అప్పుడు తాబేలు ‘గుడ్లు మేము పొదగము. పొదిగేందుకు కావలసిన వెచ్చదనం, రక్షణ కోసం వాటిని ఇసుక లోపల దాచిపెడతాం. ఇక అవి పక్వదశకు రావడం మాకు మానసికంగా తెలుస్తుంది. అప్పుడే అవి పిల్లలై, బయటికి వస్తాయి’ అంది తాబేలు.
శాస్త్రానికి అందని విషయమేదో తెలుసుకున్నామన్న భావన కలిగింది నక్క, కోతి, కుందేలుకు.
వెంటనే ‘మిత్రమా! నువ్వు సృష్టిలో ఓ ప్రత్యేక జీవివి. నీకు మతిమరపు లేదు. మంచి అవగాహనతోనే ఉన్నావు. నీ గురించి మేమే పొరపాటు పడ్డాం. ఏమీ అనుకోకు’ అన్నాయి.
‘ఫర్వాలేదు. తెలియకే కదా మీరన్నది. సరే.. ఉంటాను’ అని వాటి దగ్గర సెలవు తీసుకుని తాబేలు తన బుజ్జి పిల్లలతో చెరువులోకి వెళ్ళిపోయింది.

# సముద్రంలో రహస్యమందిరం

విక్రమార్క చక్రవర్తి కుమారుడు కీర్తికేతుడు పరమలోభి. అతడి కుమారుడు విజయభాస్కరుడు తాతలా దయాపరుడు. తండ్రి విధించిన మరణశిక్ష నుంచి తప్పించుకుని, తల్లితో కలిసి వెళ్తూ దారిమధ్యలో కలభాషిణి అనే రాచకన్యను రక్షించాడు. యశస్కరుడనే రాజు కొలువులో చేరాడు. చేయని నేరానికి ద్వీపాంతర వాస శిక్షకు గురయ్యాడు. విజయభాస్కరుణ్ని బందీగా తీసుకెళ్తున్న ఓడ.. శోభావతికి సమీపంలోని ద్వీపం వైపుగా ప్రయాణిస్తున్నది. రెండురోజుల ప్రయాణం ముగిసేసరికి.. అకస్మాత్తుగా సముద్ర తుఫాను చెలరేగింది. ఓడ మునిగిపోతుందేమోననే భయంతో అందులో ఉన్నవారంతా ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్నారు. ఆ సమయంలో.. దూరంగా సముద్రం మధ్యనుంచి ఒక ఇనుప స్తంభం గాల్లోకి లేచి నిలబడింది. “ఆ స్తంభాన్ని చూశారా? అది నరబలి కోరుతున్నది. ఓడతోపాటు మనల్నందరినీ తనలోనికి లాగిపారేస్తుంది. అలా జరిగేలోపుగా దానికి మనలో ఎవరైనా స్వచ్ఛందంగా బలి కావాలిగితే.. మిగిలినవారందరూ ప్రాణాలతో బయటపడవచ్చు. ఎవరినీ బలవంతంగా ఒప్పించకూడదు. తోసేయకూడదు. ఈ విషయాన్ని ఓడలో ఉన్న అందరికీ చెప్పండి” అన్నాడు సరంగు.



“నేను ఎలాగూ శిక్షపడ్డవాణ్ని. ద్వీపంలో ఒంటరిగా చనిపోయే బదులు ఇప్పుడే మరణిస్తాను. నావల్ల మీరందరూ బతికితే అంతేచాలు” అని ముందుకొచ్చాడు విజయభాస్కరుడు. అంటూనే ఒక్క ఉదుటన ఎగిరి, సముద్రంలో దూకాడు. ఓడకంటే ముందుగా ఈదుకుంటూ ఆ ఇనుపస్తంభం వద్దకు చేరుకున్నాడు. అతడు పట్టుకోగానే ఆ స్తంభం.. ఎలాగైతే పైకి లేచిందో, అలాగే సముద్రంలోకి దిగబడి పోయింది. విజయభాస్కరుడు తన ప్రాణాలు పోయాయనే అనుకున్నాడు. కళ్లు తెరిచి చూసేసరికి.. ఎటుచూసినా రత్నమాణిక్యాలు, బంగారు తాపడాలతో అక్కడంతా దేదీప్యమానంగా ఉంది.
‘ఓహో! నేను చనిపోయి స్వర్గానికి వచ్చాను కాబోలు’ అనుకున్నాడు విజయభాస్కరుడు. అంతలో పెద్దపెద్ద కోరలతో, వికృతమైన ముఖం, పెద్దగుహలాంటి నోటితో ఒక భయంకరమైన రాక్షసి తానున్న వైపే రాసాగింది. ‘అయితే ఇది స్వర్గం కాదు.. నరకం కాబోలు’ అనుకున్నాడు విజయభాస్కరుడు. దాని కంటబడకుండా ఓ మూలగా దాక్కున్నాడు. ఆ రాక్షసి అక్కడంతా వెతికి కొన్ని వంటకాలను పెద్దపెద్ద పళ్లేల్లో నింపుకొని అక్కడినుంచి బయల్దేరింది. విజయభాస్కరుడు ఆ రాక్షసిని అనుసరించాడు. అక్కడినుంచి ఆ రాక్షసి వేరొక మందిరంలో ప్రవేశించింది. అక్కడ కొండంత ఎత్తులో ఈమెకంటే భయంకరమైన ఆకారంతో మరో రాక్షసి కూర్చుని ఉంది.
“ఏమే అయోముఖీ! ఇంతాలస్యం చేశావేం?! భోజనం సిద్ధం చేశావా?” అని అడిగింది.
“ఇదిగోనమ్మా!” అంటూ పళ్లేలు రెండూ ఆమె ముందు పెట్టింది అయోముఖి. ఆ పెద్దరాక్షసి.. పళ్లేల కేసి ఒకసారి ఆకలిగా చూసి..
“నరమాంసం ఏది?! ఈవేళ సముద్రంమీదికి లోహస్తంభాన్ని విడిచిపెట్టలేదా?” అని అడిగింది.
“విడిచిపెట్టానమ్మా! కానీ నరమాంసం రాలేదు. ఇదిగో ఇవే వచ్చాయి” అని సమాధానం ఇచ్చింది అయోముఖి.
పెద్దరాక్షసి గుండెలు బాదుకుంది.
“ఏదో చేటుకాలం దాపురించింది. ఈ జ్వాలాముఖి ఆయుర్దాయం తీరిపోయినట్లుంది. నిండా మూడువేల ఏళ్లు కూడా దాటకుండానే నేను చావాలి కాబోలు” అన్నది ఆందోళనగా.
“ఏమిటమ్మా! ఎందుకీ అర్థం లేని ఆందోళన. మీలాంటి అసహాయ శూరురాలిని ఎవరేం చేయగలరు?!” అన్నది అయోముఖి ధైర్యం చెప్పే ఉద్దేశంతో. అతి ప్రయత్నంమీద ఆమెను ఊరుకోబెట్టి.. “ఎవడైనా లోహస్తంభానికి తగులుకుని వస్తేనే కదా.. ఈవేళ ఎవరూ రానేలేదమ్మా!” అన్నది అయోముఖి. “నువ్వు సరిగా చూశావా?” ఆత్రుతగా అడిగింది జ్వాలాముఖి. “చూశానమ్మా! ఎవరూ రాలేదు. ఇప్పటివరకు చేపలైనా, మనుషులైనా ప్రాణం పోయిన తరువాతనే కదా మన కూరల తట్టలో పడేది. ఇదంతా జరిగేది కాదు.. పెట్టేది కాదు. అసంభవమైన జాతకాన్ని రాసి, నిన్ను మయబ్రహ్మ చిరంజీవిని చేశాడు. మరేమీ భయపడకు. హాయిగా భోజనం చేయి” అన్నది అయోముఖి. ఆ మాటలు విని కొంత ధైర్యం తెచ్చుకుని, భోజనానికి ఉపక్రమించింది జ్వాలాముఖి. తింటున్నంతసేపూ తానెంతమంది మానవులను ఎన్నెన్నిరకాలుగా విరుచుకు తిన్నదో కథలు కథలుగా చెప్పసాగింది. అదంతా వింటున్న విజయభాస్కరుడు.. ‘ఇంత హింసకు పాల్పడిన రాక్షసి కూడా తన ప్రాణాల మీదికి వస్తున్నదంటే ఎంత చిత్రంగా ఏడ్చింది?!’ అని మనసులో అనుకున్నాడు. “ఇంతకూ మా హేమప్రభ ఏం చేస్తున్నదే?!” అడిగింది.. బ్రేవ్ మంటూ తేన్చి, మూతి తుడుచుకుంటూ జ్వాలాముఖి.
“చెలికత్తెతో కలిసి బొమ్మల పెళ్లి చేస్తున్నది. పిల్లలు చక్కగా ఆడుకుంటున్నారు” చెప్పింది అయోముఖి. సంతోషం కొద్దీ జ్వాలాముఖి మందహాసం చేసింది. ఆ చప్పుడు భరించలేక విజయభాస్కరుడు చెవులు మూసుకున్నాడు. కొద్దిసేపటికి అయోముఖి అక్కడినుంచి వెళ్లిపోయింది. జ్వాలాముఖి నిద్రకు ఉపక్రమించింది. విజయభాస్కరుడు మెల్లిగా ఆమె మంచం వద్దకు వెళ్లి, ఒరనుంచి సర్రున కత్తిని లాగాడు. జ్వాలాముఖిని తట్టి లేపాడు. నిద్రమత్తులో కళ్లు సరిగ్గా తెరవకుండానే విజయభాస్కరుణ్ని గమనించి.. “ఎవడవురా నువ్వు?” అని హుంకరించింది రాక్షసి.
మరొక్క క్షణంకూడా ఆలస్యం చేయకుండా, దాని తలకాయను ఆనపకాయ తరిగినట్లు తరిగేశాడు భాస్కరుడు. కొండంత దేహం కలిగిన ఆ రాకాసి కించిత్తు శబ్దం చేయకుండా కన్ను మూసింది. ఆ తరువాత అయోముఖి వద్దకు వెళ్లి, ఆమె చేత కూడా పరలోకయాత్ర చేయించాడు.
లోకకంటకులైన రాక్షసులను చంపాననే తృప్తి కలిగింది కానీ, అక్కడినుంచి బయటికి ఎలా వెళ్లాలో తెలియలేదు. ఏదైనా ఆధారం దొరుకుతుందేమోనని ఆ మందిరంలోనే తిరగసాగాడు. సముద్రం మధ్యలోని ఆ రహస్యమందిరానికి అనుబంధంగా అనేక భవంతులు, ఉద్యానవనాలు ఉన్నాయి.
ఒకచోట బొమ్మల పెళ్లిళ్లు చేస్తున్న హేమప్రభ కనిపించింది. అతిలోక సౌందర్యవతి అయిన ఆమెను చాలాసేపు కన్నార్పకుండా చూడసాగాడు విజయభాస్కరుడు. “అమ్మా గౌరీదేవీ! ఈవేళ నీ పెళ్లి చేసినందుకు మా చెలికి త్వరలోనే మంచి పెళ్లికొడుకు దొరికేలా చూడు” అన్నది హేమప్రభ సఖురాలు. ఆ మాటలతో సిగ్గు ముంచుకువచ్చి, చిరుకోపంగా మారగా.. “పోవే పిచ్చిమాటలూ నువ్వూనూ!” అంటూ ఆమెను మెల్లగా తట్టింది హేమప్రభ.
ఉద్యానంలో విహరిస్తుండగా వారి చూపులు విజయభాస్కరునిపై పడ్డాయి. తొలిచూపులోనే అతణ్ని తన మనోహరునిగా ఎంచుకుంది హేమప్రభ. ఆమె చెలికత్తె చొరవ తీసుకుని రాయబారం నడిపింది. విజయభాస్కరుడు స్వయంగా విక్రమార్కుని మనుమడని తెలుసుకుని ఎంతో సంతోషించింది.
“రాకుమారా! ఈమె విద్యాధర చక్రవర్తి విశ్వావసుని మనుమరాలు. దేవవ్రతుని కూతురు. ఈమె తల్లి రాక్షసి అయినా, ఈమెలో ఆ లక్షణాలు లేవు. నీకు తగినది” అన్నది చెలికత్తె.
హేమప్రభకు విజయభాస్కరునికి అప్పుడే గాంధర్వ వివాహం జరిగింది. దంపతులిద్దరూ ఆ రాత్రి అమరసుఖాలలో తేలారు. తెల్లవారుతూనే హేమప్రభ సఖురాలు గది తలుపులు దబదబా బాదింది.
“మీ అమ్మమ్మను, అయోముఖిని ఎవరో చంపేశారు” అని దుర్వార్త వినిపించింది.
హేమప్రభ దుఃఖిస్తూ అమ్మమ్మను చూడబోయింది. విజయభాస్కరుడు ఆమెను అనుసరించాడు.
“ఈమె లోకకంటకురాలు. చెప్పలేనంత హింసకు పాల్పడింది. అందుకని నేనే చంపాను” అని చెప్పాడు విజయభాస్కరుడు.
హేమప్రభ కళ్లు తుడుచుకుని..
“దీనికి ఇలాంటి చావు రావడం సమంజసమే! కానీ ఎంతైనా అమ్మమ్మ కదా అందువల్ల వద్దనుకున్నా దుఃఖం ఆగడంలేదు” అన్నది. ఆ తరువాత రాక్షస స్త్రీలిద్దరినీ ఖననం చేశారు.
చెలికత్తె తప్ప మరో నరమానవుడు లేని ఏకాంత లోకంలో కొత్తదంపతులు కొంతకాలం హాయిగా సుఖించారు. ఒకనాడు విజయభాస్కరుడు తన తల్లిని కలుసుకుని, త్వరలోనే తిరిగి వస్తానని.. వెళ్లడానికి మార్గం చూపమని కోరాడు.

“నిన్ను చూడకుండా ఒక్కక్షణమైనా నిలువలేను” అంటూ చాలాసార్లు అతని అభ్యర్థనను తోసిపుచ్చింది హేమప్రభ.
చివరికి.. “ఒక్కవారం రోజులు సమయం ఇస్తున్నాను. ఆలోపుగా తిరిగి రావాలి. ఇదిగో ఈ కంకణాన్ని చేతికి ధరించి, ఎదురుగా ఉన్న తటాకంలో మునిగావంటే.. నువ్వు కోరుకున్న చోటికి వెళ్లగలవు. మళ్లీ ఏదైనా తటాకంలో మునిగినప్పుడు నన్ను స్మరిస్తే ఇక్కడికే వచ్చేస్తావు” అని చెప్పింది.
ఆమె ఇచ్చిన కంకణం సహాయంతో విజయభాస్కరుడు శోభావతి పట్టణానికి వెళ్లాడు. తన తల్లిని గురించి ఆరా తీస్తే.. “కుమారుడు మరణించాడన్న వార్త విని, తీర్థయాత్రలు చేస్తూ ఈ దేశాన్ని విడిచిపెట్టి పోయింది” అని చెప్పారు.
రాజైన యశస్కరుడు ఎలా ఉన్నాడని అడిగితే.. “అమాయకుడైన విజయభాస్కరుడి చావుకు కారణం అయ్యాడన్న బాధ.. ఆయనకు వైరాగ్యం కలిగించింది. రాజ్యాన్ని మంత్రులకు విడిచిపెట్టి ఆయన కూడా తీర్థయాత్రలకు వెళ్లిపోయాడు” అంటూ చెప్పారెవరో.
విజయభాస్కరుడు తన తల్లిని వెతుక్కుంటూ అనేక క్షేత్రాలు సందర్శించసాగాడు. చివరికి ఒక శివరాత్రి రోజున శ్రీశైలానికి వెళ్లాడు. ఉపవాస, జాగరాలతో మల్లికార్జునుణ్ని సేవించాడు. మరునాడు తెల్లవారుజామున స్నానానికి వెళ్తుండగా.. కోటితీర్థమనే బావిలో ఎవరో పడ్డ చప్పుడు వినిపించింది.
వెంటనే విజయభాస్కరుడు కూడా బావిలో దూకాడు. అందులో పడ్డది ఎవరో కాదు.. చారుమతి. ‘మరణము అకాలమున రాదు మహిని ఎవ్వనికిన్’.. అంటూ తాను చెప్పిన మాటలనే ఆమె కలవరిస్తున్నది. ఆమెకు ఉపచారాలు చేసి పూర్తిగా స్పృహ వచ్చేలా చేశాడు విజయభాస్కరుడు. అంతలో అక్కడికి యశస్కరుడు వచ్చాడు.
“నీ ఎడబాటుకు గురైన తల్లిని నేను స్వయంగా రక్షిస్తున్నాను” అని చెప్పాడు. “నేను చేసిన తప్పునకు పరిహారంగా నా రాజ్యాన్ని నీకు అర్పిస్తున్నాను. స్వీకరించు” అన్నాడు.
అలాకాదని అతడికేదో సర్ది చెబుతుండగా.. ఓ అందమైన అమ్మాయి పరుగెత్తుకుంటూ వచ్చింది.
వేషం చూస్తే జోగినిలా ఉంది కానీ, లక్షణాలను బట్టి చూస్తే రాచకన్య. చారుమతి చేయి పట్టుకుని.. “అత్తా! చెప్పకుండా ఎందుకు వచ్చావు? నువ్వేమైపోయావో అని ఎంత కంగారు పడ్డానో తెలుసా?!” అన్నది.. తన ఆదుర్దాను మాటల్లో కనబరుస్తూ.
విజయభాస్కరుడు అయోమయంగా చూశాడు. చారుమతీదేవి నవ్వుతూ.. “ఆనాడు దొంగలబారినుంచి కాపాడావు కదా.. కలభాషిణి నువ్వే పతివి కావాలని పట్టుబట్టి కూర్చుందట. నువ్వు చనిపోయావని తెలిసి, తండ్రి వేరొక పెళ్లి చేయడానికి నిశ్చయిస్తే.. ఇంట్లోనుంచి పారిపోయి వచ్చింది. నన్ను కంటికి రెప్పలా కాపాడుతున్నది” అన్నది.
విజయభాస్కరుడు బతికే ఉన్నాడనే సంగతి తెలిసి అందరూ ఆనందించారు. అందరూ కలిసి చంద్రప్రస్థ నగరానికి ప్రయాణమయ్యారు. అక్కడికి వెళ్లేసరికి రాజ్యకాంక్షతో కీర్తికేతుడు చంద్రప్రస్థంపై దండెత్తి వచ్చాడని, యుద్ధంలో ఓడిపోయి.. చంద్రగుప్తునికి బందీగా చిక్కాడని తెలియవచ్చింది.
విజయభాస్కరుడు మామగారిని కలుసుకుని, తండ్రిని విడిపించాడు. తప్పు తెలుసుకున్న కీర్తికేతుడు తిరిగి భార్యను, కొడుకును చేరదీశాడు. ఉజ్జయినికి వెళ్లేదారిలో ఆనాడు కలభాషిణిని ఎత్తుకుపోయిన దొంగల స్థావరాన్ని ముట్టడించి.. ఆ దొంగలందర్నీ బంధించాడు విజయభాస్కరుడు. వారు కూడబెట్టిన అపార ధనరాశులను తనతోపాటు తీసుకువెళ్లాడు.
మరికొంతకాలానికి విజయభాస్కరునికి పట్టాభిషేకం జరిగింది. కలభాషిణి, హేమప్రభలతో చాలాకాలం అతడు చిరంజీవిగా వర్ధిల్లాడు.

## ఎడిటోరియల్

# జి7 సదస్సులో భారత్ కీలక ప్రతిపాదనలు

కెనడాలోని కనానస్కిస్‌లో 2025 జూన్ 18 -19 తేదీలలో జరిగిన 51వ జి-7 సదస్సులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఔట్‌రీచ్ సెషన్‌లో పాల్గొని, ఉగ్రవాదం, ఇంధన భద్రత, కృత్రిమ మేధస్సు (ఎఐ), గ్లోబల్ సౌత్ ఆకాంక్షలపై కీలక ప్రతిపాదనలు చేశారు. ఈ సమావేశం ప్రపంచ శాంతి, స్థిరమైన అభివృద్ధి కోసం సమష్టి చర్యల అవసరాన్ని నొక్కి చెప్పింది. మోడీ ప్రసంగం భారత్‌ను గ్లోబల్ సౌత్ దేశాల ప్రతినిధిగా నిలబెట్టడమే కాక, ఉగ్రవాద నిర్మూలన, స్థిరమైన ఇంధన విధానాలపై దృఢమైన సందేశాన్ని అందించింది. ఈ సమ్మిట్‌లో చర్చించిన అంశాలు, భారత్ ప్రతిపాదనలు, ఇతర దేశాల స్పందనలు ప్రపంచ రాజకీయ, ఆర్థిక డైనమిక్స్‌ను అర్థం చేసుకోవడానికి కీలకమైనవి. జి-7 సదస్సులో ఉగ్రవాదం ప్రధాన అంశంగా నిలిచింది. పహల్గాం ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ మోడీ దీనిని మానవత్వంపై దాడిగా అభివర్ణించారు. 'ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరి ఉండకూడదు. దీనిని సమర్థించే దేశాలు తగిన మూల్యం చెల్లించాలి' అని ఆయన హెచ్చరించారు. పాకిస్తాన్‌ను పరోక్షంగా ఉగ్రవాద కేంద్రంగా ఆరోపిస్తూ, దాని వత్తాసుతోనే పహల్గాం దాడి జరిగిందని వ్యాఖ్యానించారు. ఉగ్రవాద నిర్మూలనకు అంతర్జాతీయ సమన్వయం, ఆర్థిక ఆంక్షలు, సమాచార భాగస్వామ్యం అవసరమని సూచించారు. ఈ వ్యాఖ్యలు పాకిస్తాన్‌పై ఒత్తిడి (%ూతీవంంబతీవఖిుఎఱర్ఖుఅ%) తీసుకురావడంతో పాటు, భారత్ జాతీయ భద్రతా విధానాన్ని ప్రపంచ వేదికపై స్పష్టం చేశాయి. ఇంధన భద్రత మరో కీలక చర్చా అంశం. మోడీ స్థిరమైన, సరసమైన ఇంధన వనరుల అవసరాన్ని నొక్కి చెప్పారు. గ్లోబల్ సౌత్ దేశాలు ఇంధన అనిశ్చితులను ఎదుర్కొంటున్నాయని, సౌర, పవనశక్తి వంటి పునరుత్పాదక వనరులపై పెట్టుబడులు పెంచాలని సూచించారు. భారత్‌లో సౌరశక్తి, గ్రీన్‌హైడ్రోజన్ వంటి చొరవలను హైలైట్ చేస్తూ, అంతర్జాతీయ సహకారం కోసం పిలుపునిచ్చారు.

ఎఐ సాంకేతికత శక్తివంతమైనది అయినప్పటికీ, దాని అధిక ఇంధన వినియోగం సవాలని, దీనికి పరిష్కారంగా గ్రీన్ డేటా సెంటర్ల అభివృద్ధిని ప్రతిపాదించారు.ఈ సూచనలు భవిష్యత్-కేంద్రిత దృష్టిని, భారత్ పర్యావరణ నిబద్ధతను ప్రతిబింబించాయి. గ్లోబల్ సౌత్ దేశాల ఆకాంక్షలను మోడీ బలంగా వినిపించారు. ఆర్థిక అసమానతలు, సాంకేతిక వెనుకబాటుతనం, ఇంధన అవసరాలు వంటి సమస్యలను లేవనెత్తి, ఈ దేశాలకు సమాన అవకాశాలు కల్పించాలని కోరారు. ఎఐ ఆవిష్కరణలలో సమన్యాయం, సాంకేతిక బదిలీ ద్వారా గ్లోబల్ సౌత్ దేశాల సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. ఈ ప్రతిపాదనలు భారత్‌ను అభివృద్ధి చెందుతున్న దేశాల స్వరంగా నిలబెట్టాయి. జి-7 దేశాల నాయకుల స్పందన సానుకూలంగా ఉంది. కెనడా ప్రధాని మార్క్ కార్నీ మోడీని ఆహ్వానించడం వెనుక భారత్ పెరుగుతున్న ఆర్థిక, రాజకీయ ప్రభావాన్ని గుర్తించారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన ద్వైపాక్షిక చర్చలలో పహల్గాం దాడికి ప్రతిగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై చర్చ జరిగినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. ఇటలీ, ఫ్రాన్స్, జర్మనీ వంటి దేశాలు ఉగ్రవాద నిర్మూలనకు ఐక్యత అవసరమని సమర్థించాయి. అయితే ఆంక్షల విధానంపై ఏకాభిప్రాయం సాధించడం సవాలుగా కనిపిస్తోంది. ఇంధన భద్రత, ఎఐపై భారత్ సూచనలు గ్లోబల్ సౌత్ దేశాల నుండి విశేష ఆదరణ పొందాయి. జి -7 దేశాలు సహకారం కోసం ముందడుగు వేసే సూచనలు కనిపించాయి. విశ్లేషణాత్మకంగా చూస్తే మోడీ జి-7 సమ్మిట్‌లో భారత్ జాతీయ ప్రయోజనాలను, గ్లోబల్ సౌత్ ఆకాంక్షలను సమతుల్యం చేసే ప్రయత్నం చేశారు. ఉగ్రవాదంపై దృఢమైన వైఖరి, పాకిస్తాన్‌పై విమర్శలు అంతర్జాతీయ సంఘంలో భారత్ గళాన్ని బలోపేతం చేశాయి.


# ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ ప్రభావం



ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య ప్రస్తుతం జరుగుతున్న యుద్ధం ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ సంఘర్షణ కేవలం రెండు దేశాల మధ్య మాత్రమే కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, భద్రత, వాణిజ్యంపై గణనీయమైన దుష్పరిణామాలను కలిగి ఉంది. ఈ యుద్ధం కేవలం తాజా ఘర్షణల పర్యవసానం కాదు, ఇది అనేక దశాబ్దాలుగా పాతుకుపోయిన రాజకీయ, మతపరమైన, వ్యూహాత్మక విభేదాల ఫలితం. ఈ రెండు దేశాలు భౌగోళికంగా పక్కపక్కన లేనప్పటికీ, వాటి మధ్య వైరం పశ్చిమ ఆసియా భౌగోళిక రాజకీయాలకు కీలకమైనది. ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం భారత ఆర్థిక వ్యవస్థపై అనేక విధాలుగా ప్రభావం చూపుతున్నది. ముఖ్యంగా, భారత్ ఇంధన అవసరాల కోసం దిగుమతులపై ఎక్కువగా ఆధారపడి ఉన్నందున ఈ యుద్ధం కీలక పరిణామాలకు దారితీస్తుంది.భారత్ తన చమురు (%×అంఖు ఓం శీఱశ్రీ%) అవసరాలలో దాదాపు 85% దిగుమతులపై ఆధారపడి ఉంది. హార్ముజ్ జలసంధిలో రవాణాకు అంతరాయం ఏర్పడితే ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా భారతదేశంలో ముడి చమురు ధరలు భారీగా పెరుగుతాయి. చమురు ధరలు పెరిగితే, పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజి, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్(ఎటిఎఫ్) వంటి ఇంధన ధరలు కూడా పెరుగుతాయి. ఇది ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. దిగుమతి బిల్లు పెరిగి, రూపాయి విలువ బలహీనపడే అవకాశం ఉంది. ఇంధన ధరలు పెరగడం వల్ల రవాణా ఖర్చులు పెరుగుతాయి. ఇది నిత్యావసర వస్తువులతో సహా అన్ని వస్తువుల ధరల పెరుగుదలకు దారితీస్తుంది. దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు కూడా పెరుగుతాయి. ఇది సాధారణ ప్రజల కొనుగోలు శక్తిని తగ్గిస్తుంది. ఇజ్రాయెల్‌కు ఆసియాలో భారతదేశం రెండో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి.బాస్మతి బియ్యం, వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు వంటి వస్తువులను భారత్ ఇజ్రాయెల్‌కు ఎగుమతి చేస్తుంది. యుద్ధం వాణిజ్యాన్ని ప్రభావితం చేస్తుంది. మధ్యప్రాచ్య దేశాలకు భారతదేశం చేసే ఎగుమతుల కోసం బీమా ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. ఇది భారతీయ ఎగుమతిదారులను ప్రభావితం చేస్తుంది. ఎర్ర సముద్రం గుండా వాణిజ్య మార్గాల్లో అంతరాయం ఏర్పడితే, షిప్పింగ్ ఖర్చులు, డెలివరీ సమయాలు పెరుగుతాయి. ఇది అంతర్జాతీయ సరఫరా గొలుసులను దెబ్బతీస్తుంది. మధ్యప్రాచ్యంలో భౌగోళిక రాజకీయ అనిశ్చితి పెరిగే కొద్దీ, ప్రపంచ స్టాక్ మార్కెట్లలో ఒడిదొడుకులు పెరుగుతాయి. భారతీయ స్టాక్ మార్కెట్లు కూడా దీనికి మినహాయింపు కాదు. పెట్టుబడిదారులు అనిశ్చితి సమయంలో బంగారం వంటి 'సురక్షిత ఆశ్రయం' (%ఖుటవ ష్ఖుజవఅ%) ఆస్తులలో పెట్టుబడులు పెడతారు. ఇది స్టాక్ మార్కెట్ల నుండి నిధులను మళ్లిస్తుంది. అనిశ్చితి పరిస్థితులలో విదేశీ పెట్టుబడిదారులు భారత్ నుండి తమ పెట్టుబడులను ఉపసంహరించుకోవచ్చు. మధ్యప్రాచ్యంలో ఉన్న భారతీయ కార్మికుల భద్రత, వారి స్వదేశానికి తిరిగి వచ్చే అవకాశం కూడా ఒక ఆందోళన కలిగించే అంశం. భారత్‌కు ఇజ్రాయెల్, ఇరాన్ రెండింటితోనూ మంచి సంబంధాలు ఉన్నాయి. ఇజ్రాయెల్‌తో రక్షణ, సాంకేతిక, వ్యవసాయ రంగాలలో సహకారం ఉంది. ఇరాన్ నుండి గతంలో పెద్ద ఎత్తున చమురును దిగుమతి చేసుకునేది, ఆంక్షలు ఉన్నప్పటికీ వారితో సంబంధాలను కొనసాగిస్తోంది.

ఈ పరిస్థితులలో ఏ వైపు మొగ్గు చూపినా దౌత్యపరమైన సవాళ్లు ఎదురవుతాయి. ఇరాన్- ఇజ్రాయెల్ యుద్ధం పశ్చిమ ఆసియాకు తీవ్ర అస్థిరత, ఆర్థిక సంక్షోభం, మానవతా సవాళ్లను తెచ్చిపెడుతుంది. ఈ సంక్షోభాన్ని పరిష్కరించడంలో, నియంత్రించడంలో అమెరికా పాత్ర కీలకమైనది. అయితే అది ఇజ్రాయెల్ భద్రతకు తన నిబద్ధతను, ప్రాంతీయ స్థిరత్వాన్ని కొనసాగించాల్సిన అవసరం మధ్య సమతుల్యతను సాధించాల్సి ఉంటుంది. అదే సమయంలో ఈ యుద్ధం భారతదేశానికి ఆర్థికంగా గణనీయమైన సవాళ్లను ఎదుర్కొనేలా చేస్తుంది. ఇంధనభద్రత, ద్రవ్యోల్బణ నియంత్రణ, వాణిజ్య మార్గాల భద్రత వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించాల్సి ఉంటుంది.

# ఆటిజంపై జన్యువుల ప్రభావం



ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ అనేది మెదడు అభివృద్ధిలో తేడాల వల్ల కలిగే ఒక రుగ్మత. దీనిని సాధారణంగా మందబుద్ధి అని అంటారు. ఈ రుగ్మత ఉన్న వ్యక్తులు తోటివారితో కలసిమెలసి ఉండకుండా ఒంటరిగా ఉంటుంటారు. తల్లి కడుపులో బిడ్డ ఉన్నప్పటి దశలోనే ఈ ఆటిజం లక్షణాలు సంక్రమిస్తుంటాయి. శిశువు మెదడులో నాడీ కణాల ఉత్పత్తి, వీటి మధ్య సమాచార ప్రసారంలో లోపాలు ఆటిజంకు కారణమవుతున్నాయి. ఆటిజం బారిన పడినవారు సామాజిక సంబంధాలు, ప్రవర్తన, కమ్యూనికేషన్‌లో సమస్యలను ఎదుర్కొంటుంటారు. సామాజిక సూచనలను అర్థం చేసుకోలేరు. ఒకే పనిని పదేపదే చేయడం, కొన్ని వస్తువుల పైనే ఎక్కువ ఆసక్తి చూపడం, కదలికల్లో ఇబ్బంది ఇవన్నీ ఆటిజం లక్షణాలు.శబ్దాలు, వెలుతురు, తాకిడికి భరించలేని సున్నితత్వం. మాట్లాడడం, నడవడం లేదా ఇతర ముఖ్యమైన నైపుణ్యాలు నేర్చుకోవడంలో ఆలస్యం చేస్తుంటారు. ఇటీవల పరిశోధనలో జన్యుపరమైన అంశాలు, పర్యావరణ అంశాలు సంయుక్తంగా ఆటిజంపై ప్రభావం (%×ఎజూఖువ్ ూబఱంఎ%) చూపిస్తుంటాయని వెల్లడైంది. ఈ లక్షణాలకు మూలకారణమైన జన్యువులు ఏమిటో తెలుసుకోడానికి పరిశోధనలు చేపట్టగా వాయు కాలుష్యం వంటి పర్యావరణ అంశాలు, తల్లి ఆరోగ్యం ఇవన్నీ జన్యువులతో అనుసంధానమవుతాయని తేలింది. ఆటిస్టిక్ లక్షణాలున్న వారికి, ఆ లక్షణాలు లేనివారికి మెదడు అభివృదిలో తేడాలు కనిపిస్తున్నట్టు పరిశోధకులు తెలుసుకున్నారు.

కొన్ని అధ్యయనాలు ఆటిజం బాధితుల్లో మెదడు విపరీతంగా పెరగడం, కార్టికల్ వ్యత్యాసాలను కనుగొన్నాయి. కార్టికల్ వ్యత్యాసాలు అంటే పట్టకట్టు వ్యత్యాసాలు లేదా వల్కల వ్యత్యాసాలు అని చెప్పవచ్చు. ఇది మెదడు బయటిపొర (కార్టెక్స్)లోని నిర్మాణంలో లేదా మందంలో ఉండే తేడాలను సూచిస్తుంది. ఈ వ్యత్యాసాలు, ప్రవర్తన, అభిజ్ఞ సామర్థ్యాలలో తేడాలకు దారితీస్తుంది. కొత్త జన్యువులు, జన్యువుల్లో భేదాలు, అరుదైన ఉత్పరివర్తనాలు, సాధారణ మార్పులు ఆటిజం లక్షణాలతో అనుసంధానమవుతాయని పరిశోధకులు గుర్తించారు. అలాగే నిర్దిష్టమైన ప్రొటీన్లు ఆటిజంతో కలిసి మెదడులోని ఇతర మాలిక్యూల్స్‌తో అనుసంధానమవుతాయని తెలుసుకున్నారు. ఉదాహరణకు జన్యుమార్పు వల్ల సంక్రమించే మైయోటోనిక్ డిస్ట్రోఫీ (డిఎం1)కూడా మెదడు అభివృద్ధిపై ప్రభావం చూపించి ఆటిజం వంటి లక్షణాలకు దారితీస్తుంది.

మయోటోనిక్ డిస్ట్రోఫీ అంటే వారసత్వంగా వచ్చే రుగ్మత. ఇది కండరాల క్షీణత, బలహీనతకు కారణమవుతుంది. దీనినే కండరాల క్షీణత వ్యాధి అని అంటారు. ఆటిజంపై వాయు కాలుష్యం వంటి పర్యావరణ ప్రభావాలపై, గర్భస్రావ సమయంలో తల్లి ఆరోగ్యం ప్రభావంపై కూడా పరిశోధనలు జరిగాయి. దీనివల్ల ఆటిజం రిస్కు ఎక్కువవుతుందని తేలింది. గర్భిణిపై అత్యధిక స్థాయిల వాయు కాలుష్యం ప్రభావం చూపిస్తుందని తేలింది. ముఖ్యంగా మూడో నెల గర్భిణిపై వాయుకాలుష్య ప్రభావం తీవ్రంగా ఉంటే పుట్టిన బిడ్డకు ఆ తరువాత ఆటిజం లక్షణాలు బయటపడతాయని పరిశోధకులు చెబుతున్నారు. ఆటిజం ఉన్న వ్యక్తుల్లో మెదడు అభివృద్ధిలో కార్టికల్ దళసరి, విపరీతంగా పెరగడం, మెదడు నెట్‌వర్క్‌లో తేడాలు కనిపించాయి. ఆటిజం లేని వారితో పోలిస్తే ఆటిజం ఉన్న బాలికల్లో మూడేళ్ల వయసులో మెదడులోని కార్టెక్స్ చాలా దళసరిగా ఉండడం కనిపించింది.ఆటిజం ఉన్న మహిళల్లో వారి బాల్యంలోనే కార్టికల్ సన్నబడడం వేగంగా ఉంటోందని పరిశోధకులు గుర్తించారు. శస్త్ర చికిత్సల అవసరం లేకుండా మెదడును చైతన్యపర్చడం, ప్రెజర్ చాంబర్ థెరపీ అంటే హైపర్‌బారిక్ ఆక్సిజన్ థెరపీ (శుద్ధియైన ఆక్సిజన్‌ను ఒత్తిడిగదిలో పీలుస్తుండడంతో రక్తంలో ఆక్సిజన్ శాతాన్ని పెంపొందించడం) వంటి నూతన చికిత్సలను, ఆవిష్కరణ పద్ధతులను పరిశోధకులు ఇప్పుడు ముందుకు తెస్తున్నారు. బిడ్డ దశలోనే ఆటిజం లక్షణాలను కనుగొనడానికి ఎం చాట్ ఆర్/ఎఫ్ వంటి సమర్థవంతమైన స్క్రీనింగ్ పరికరాలను అధ్యయనంలో ప్రవేశపెట్టారు. ఆటిజం పెరగడానికి జన్యువులు, పర్యావరణ అంశాల మధ్య సమస్యలతో కూడిన పరస్పర చర్యలు ముడిపడి ఉన్నాయని పరిశోధన వెల్లడించింది. ఆటిజం పూర్తిగా నయమయ్యేది కాకపోయినా, తగిన సమయంలో చికిత్స అందిస్తే ఆటిజం పిల్లలు మామూలుగా ఎదిగే అవకాశం కలుగుతుందని వైద్యులు సూచిస్తున్నారు.ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 42 మంది పిల్లల్లో ఒకరికి ఆటిజం సంక్రమిస్తోందని సర్వేలు చెబుతుండగా మన దేశంలో ప్రతి 68 మంది పిల్లల్లో ఒకరు దీని బారినపడుతున్నారని ఇండియన్ జర్నల్ ఆఫ్ పీడియాట్రిక్స్ పత్రికలో అధ్యయనం వెలువడింది. ఆటిజం ఎందుకు వస్తుందో ఏయే అంశాలు దోహదం చేస్తున్నాయో ప్రపంచ వ్యాప్తంగా అధ్యయనాలు సాగుతున్నాయి. పుట్టిన తర్వాత రెండేళ్ల వయసులో పాత నాడీ కణాలకు బదులుగా కొత్త కణాలు వచ్చి చేరేటప్పుడు క్రమపద్ధతి లేకపోవడం కూడా కారణం కావచ్చునని భావిస్తున్నారు. అయితే ఆటిజంలో జన్య, పర్యావరణ అంశాల ప్రభావమే ఎక్కువ అని పరిశోధకులు స్పష్టం చేస్తున్నారు. 700 కంటే ఎక్కువ జన్యువులు ఆటిజంతో సంబంధం కలిగి ఉన్నాయి. క్రోమోజోమల్ మైక్రోఅరే, తర్వాతి తరం సీక్వెన్సింగ్ వంటి జన్య పరీక్షలను ఉపయోగించి జన్యుపరమైన కారణాలను నిర్ధారించవచ్చు.ఇది ప్రారంభ చికిత్సలోనే వ్యాధి భవిష్యత్‌ను అంచనా వేయడంలో సాయపడుతుంది. ఆటిజం జన్యుపరమైన కారణాలను నిర్ధారించడానికి ప్రస్తుతం ఎన్నో పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. అబ్బాయిలకి ఫ్రెగైల్ అండ్ టెస్టింగ్ సిఫార్సు చేస్తుంటారు. కొంతమంది అమ్మాయిల్లో ఎంఇసిపి2 జన్యువుల్లో మార్పులను ఆ జన్య పరీక్ష గుర్తించ గలుగుతుంది. ఆటిజంకు కారణమయ్యే జన్యువులను తొలగించడం, నకిలీలను గుర్తించడం వంటి చర్యలను క్రొమోజోమల్ మైక్రోఅరే పరీక్షలు చేపడతాయి. పసిపిల్లల్లో ఆటిజంను ముందుగా గుర్తించడానికి ఎంచాట్, త్రివేంద్రం ఆటిజం బిహేవియరల్ చెక్‌లిస్ట్ (టిఎబిసి), సోషల్ కమ్యూనికేషన్ క్వశ్చనేర్ వంటి స్క్రీనింగ్ సాధనాలను వాడవచ్చు. డిఎస్ఎం 5 వంటి మార్గదర్శకాలు, ఆటిజం డయాగ్రోస్టిక్ అబ్జర్వేషన్ షెడ్యూల్, ఇండియన్ స్కేల్ ఫర్ ది అసెస్‌మెంట్ ఆఫ్ ఆటిజం వంటి సాధనాలు ఆటిజం సమస్యను గుర్తించడానికి ఉపయోగపడతాయి.

# వరి పొలాల్లో ఉపయోగపడే పనిముట్లు..!












1. వరి పొలాల్లో దమ్ము చేయడం: ముందుగా రెక్కనాగలితో పొలాన్ని లోతుకు దున్ని ఎండకు ఎండబెట్టడం వలన మట్టి అడుగు భాగంలో ఉన్న చీడపీడల అవశేషాలు బయటపడి ఎండకు నశిస్తాయి. అదే కాక తుంగ వంటి కలుపు మొక్కల గడ్డలతో పాటు సమూలంగా బయటపడి నాశనమవుతాయి. ఇలా దుక్కి దున్నిన పొలంలో వరినాటు వేయడానికి ముందు నీటిని సుమారు 10 సెం.మీ. వరకు నిలిపి బాగా దమ్ము చేయాలి. దమ్ము ముఖ్య ఉద్దేశ్యము : నీటి సమ్మేళనంతో మట్టిని చిలికి తద్వారా నీటి అడుగు భాగంలో ఒండ్రుమట్టి పొరను ఏర్పరిచి, పై నిల్వ ఉంచిన నీరు లోపలి పొరల్లో ఇంకి పోకుండా చేయడం ఇందుకు ప్రత్యేకమైన నాగళ్లను మాత్రమే వాడాలి. దమ్ము చేయడానికి వాడవలసిన పరికరాలు :

**ఎ) ఎ.పి.ఏ.యు పడ్లరు :**

ఎడ్లతో సేద్యంచేసే రైతులకోసం ప్రత్యేకించి నిర్మించిన పరికరం. వరి నారుని ప్రధాన పొలంలోకి మార్చినప్పటినుండి (నాట్లు వేసినప్పటినుండి) 5-10 సెం. మీటర్ల నీటిని నిల్వ ఉంచి వరి పైరును సాగుచేయడం పరిపాటి. కాకపోతే ఈ నీటి నిల్వను తగ్గకుండా కాపాడేందుకు మరియు నాట్ల సమయంలో మొక్క వేళ్ళు ఇమడడానికి మెత్తటి భూమిని పొందుపరిచేందుకు "వరిదమ్ము" చాలా అవసరం అనగా ఇలా దమ్ము చేయు గలిగిన దానికై ప్రత్యేకంగా రూపొందించిన ఎ.పి.ఎ.యు. వడ్లరును వాడి అనుకున్న విధంగా వరిదమ్మును చేయగలదు. ఈ విధంగా ఎ.పి.ఎ.యు పడ్లరుతో దమ్ము చేయడం వలన నేల అడుగు భాగంలో ఒక గట్టి మట్టి పొర ఏర్పడి నీటిని లోపలి పొరలలోకి పోకుండా చేసి తద్వారా ప్రధాన పొలంలో పెట్టే సాగునీటి మొత్తాన్ని సుమారు 30-40 శాతం ఆదా చేయవచ్చు. ఎ.పి.ఎ.యు పడ్లరు ఖరీదు రూ.2,800/-,

**బి. విష్ణు పడ్లరు :**

దీనిని ట్రాక్టరుకు తగిలించుకొని వరి పొలంలో దమ్ము చేయడానికి ప్రత్యేకంగా "ఆంధ్రప్రదేశ్ నీటి యాజమాన్య పథకము", తిరుపతి వారు రూపొందించారు. ఈ యంత్రాన్ని నీటిని నిల్వ ఉంచిన పొలంలో దమ్మును సమర్థవంతంగా చేయవచ్చును. ఈ యంత్రంలో 36 లేదా 40 కర్రులు కలిగి ముందుకు లాగడం వలన మధ్యలో అమర్చబడిన షాఫ్ట్ తిరిగి, దానితో పాటు అమర్చిన పలకలు లేదా తెడ్డును త్రిప్పుతుంది. ఇలా త్రిప్పేప్పుడు మట్టి ముద్దలను పైకి క్రిందకు కలియత్రిప్పి చిలకడం వలన దమ్ము నాణ్యత పెంపొందిస్తుంది, ఇలా దమ్ము చేసిన పొలాన్ని పలక సహాయంతో చదును చేసి 12-24 గంటలు కదపకుండా ఉంచి ఆపై పొలంలో నాట్లను వేసుకోవాలి. ఇలా చేయడంవలన వరి నాట్లకు కావలసిన మెత్తటి పొర ఏర్పడుతుంది. అంతేకాక వరి సాగులో సాగునీటి ఆదా 40 శాతం వరకు మరియు దమ్ముచేసే సమయము 50 శాతం వరకు తగ్గించవచ్చునని పరిశోధనాపూర్వకంగా నిరూపించబడిరది. దీని ఖరీదు రూ.18,000/- నుంచి 22,000/- వరకు ఉంటుంది.

**సి. రోటోవేటర్:**

రోటోవేటరు మెట్ట సేద్యంలోనే కాక వారిదమ్ము చేయడానికి సమర్థవంతంగా వాడవచ్చును. ఇది ముందు వివరించిన విధంగా ట్రాక్టరు/పవర్ టిల్లర్ యొక్క పి.టి.ఓ. షాఫ్ట్ ద్వారా నడుపబడే యంత్రము దీనికి అమర్చబడిన ఒంపు కర్రల పి.టి.ఒ ద్వారా అందిన శక్తితో వేగంగా తిరిగి తిప్పి మట్టిగడ్డలను నూర్చి నీటిలో చిలకరిస్తుంది. ఇలా చేయడం వలన వరినాట్లుకు కావలసిన దమ్ము నాణ్యత పెరిగి నీటిని వేలలోపలికి ఇంకి పోకుండా పూర్తిగా అరికడుతుంది. అంతేకాక ఈ రోటోవేటర్ను వాడే పక్షంలో దుక్కిని నాగలితో దున్నే అవసరం కూడా ఉండదు. కాకపోతే నీటిని నిల్వ ఉంచిన పొలంలో రోటోవేటర్ సహయంతో ట్రాక్టర్/పవర్ టిల్లర్ మొదటి గేరులో అంటే అతి తక్కువ వేగంలో దమ్ము మొదలు పెట్టాలి. ఆ తరువాత వేగం పెంచి దమ్ము నాణ్యతను పెంచవచ్చు. ఇలా చేయడం మూలంగా మామూలు వద్దతితో పోలిస్తే 60 శాతము సమయాన్ని, 40 శాతము సాగునీటిని తగ్గించి, నాణ్యమైన దమ్మును పొందవచ్చును. దీని ఖరీదు రూ? 1,00,000 వరకు ఉంటుంది.

**డి. పళ్ళెపు దంతి:**

ఈ పళ్ళెపు దంతిని మెట్ట సేద్యంలోనే కాక, వరిపొలాల్లో దమ్ము చేయడానికి కూడా సమర్థవంతంగా వాడవచ్చును. కాకపోతే, ఈ పళ్ళెపు దంతులలో సింగిల్ యాక్షన్ డిస్క్ హారో (ఒకే వరుసలో అమర్చబడిన పళ్ళాల దంతి) ని మాత్రమే దమ్మును చేయడానికి వాడవలెను. ఇలా అడుసు పొలంలో దమ్ము చేసిన తరువాత చదును చేసే పలకను వాడి నేల ఉపరితలాన్ని చదును చేయడం వరి పంట నీటి యాజమాన్యంలో చాలా ముఖ్యమైన పని. ఈ పరికరం ద్వారా సాగు నీటిని 20% వరకు ఆదా చేయవచ్చునని నిరూపించబడినది. పళ్ళెపు దంతి ఖరీదు రూ.30,000/-,

**2. పచ్చిరొట్ట ఎరువును కలిపే ట్రాంప్లర్ :**

రైతాంగం వరి పొలంలో నేల స్వభావాన్ని బట్టి పోషకాలు మరియు మట్టి భౌతిక పరిమాణాలను మెరుగు పరిచేందుకు జనుము లేదా జీలుగలను (లేదా) రైతుకు అందుబాటులో ఉన్న ఇతర పచ్చిరొట్టె ఎరువును కలుపడం పరిపాటి. ఈ పచ్చిరొట్టి ఎరువుకై పండిరచే నేలలో కలిపేందుకు దున్ని పొలంలో నీటిని నిల్వ ఉంచి ఈ ట్రాంప్లర్ను వాడాలి. దీనిలో ఎడ్ల సహాయంతో నడిపేవి మరియు ట్రాక్టరు సహాయంతో నడిపేవి విడి విడిగా రూపొందించబడిరది. ఈ ట్రాంప్లర్కు అమర్చిన పొడవాటి కత్తులు (బ్లేడ్స్), పరికరాన్ని లాగినపుడు నేలపై పరచబడిన పచ్చి ఆకును కత్తిరించి మట్టిలోపలకు త్రొక్కుతూ మట్టిని కొంతవరకు తిరగ తిప్పుతుంది. ఇలా ట్రాంప్టర్ను వాడి పచ్చిరొట్టె ఎరువును తొందరగా మట్టిలోకి కలపడమేకాక సమర్థవంతంగా కుళ్ళిందుకు గం దీని ఆకార నిర్మాణాలను చూసి పొరపాటుతో పరి దమ్ముకు చేసే యంత్రంగా వాడడం ఏ మాత్రం ఉపయోగకరం కాదు..

**3. ఎ. వరి డ్రమ్ సీడరు :**

దీని ద్వారా " ఒకే సారి ఎనిమిది వరుసలలో సాళ్ళమధ్య 20 లేదా 25 సెం.మీటర్ల దూరంలో విత్తేందుకు వీలవుతుంది. మనము నాటాలనుకున్న వరి విత్తినాన్ని 24 గంటలు నానబెట్టి 12 గం? మండె కట్టి, గింజల నుండి మొలక ఆరంభదశలో పరికరానికి అమర్చిన నాలుగు డబ్బాలలో నింపాలి. ఇలా డబ్బాలను 3/4 వరకు నింపి, పరికరాన్ని ముందుగా దమ్ముచేసి చదును చేసిన పొలంలో చక్రాల సహాయంతో పరికరానికి అమర్చిన, చేతిపిడి సహాయంతో లాగడం వలన చక్రాలు తిరిగి డబ్బాలు తిరిగి, డబ్బాలకున్న రంధ్రాల ద్వారా పొలంలో వరుసగా పడుతుంది. ఈ వరుసలు పాడవకుండా పొలంలో వారం వరకు పలుచటి నీరు మాత్రమే పెట్టాలి. డ్రమ్ సీడరును లాగడానికి ఒకరు, ఒకరు విత్తనం అందించడానికి అవసరము కావడం వలన వరి నాటే ఖర్చు బాగా తగ్గి సుమారు రూ.1500/- నుండి రూ.2000/- వరకు ఆదా చేయవచ్చునని పరిశోధనల ద్వారా నిరూపించబడిరది. ఈ డ్రమ్ సీడరును ఉపయోగించి రోజుకు 2-3 ఎకరాల వరి నాటవచ్చును.

**బి. వరి నాటే యంత్రాలు :**

ఈ పద్ధతిలో ప్లాస్టిక్ ట్రేలు సుమారు 600 గ్రా?ల మట్టిని నింపి ఆపై విత్తనాన్ని పరచి ఆపై మట్టి మరియు ఎక్కువ పశువుల ఎరువు లేదా వర్మికంపోస్టు వేయడం ఆపై నీరు చిలకరించడం వరకు ఒకే కన్వేయర్ యంత్రం ద్వారా నిర్వర్తించవచ్చును. ఇలాంటి 80 ట్రేలు ఒక ఎకరా పొలానికి కావల్సివుంటుంది. ఈ ట్రేలను పొలంలో ఒక మూలన పలుచటి నీటిని కట్టి దాంట్లో వుంచి 15 నుంచి 25 రోజులు పెంచి నారును యంత్రం ద్వారా సమర్థవంతంగా నాటవచ్చును. నారు నాటేందుకు ముందు పొలాన్ని బాగా దమ్ము చేసి, చదును చేసుకోవడం చాలా ముఖ్యం అంతేకాక పొలాన్ని ఆరబెట్టాలి. నాటే ముందు పలుచగా నీరు పెట్టడం వల్ల వరి నారు నాటే యంత్రం సులువుగా నడిపేందుకు ఈ యంత్రం ద్వారా నాటినపుడు 8 సాళ్ళలో ఒకే మారు నాటడం జరుగుతుంది. ఈ యంత్రం ద్వారా రోజుకు 2-6 ఎకరములు వరినాట్లను వేయవచ్చును. వ్యవసాయ కూలీలు ఖర్చు సుమారు 45 శాతం తగ్గుతుంది. దీని ఖరీదు రూ. 2,75,000/- నుండి రూ. 18,00,000/- వరకు ఉంటుంది.

# తాటి పండు ఆవశ్యకత మరియు విలువ ఆధారిత ఆహార పదార్ధాలు..!



గ్రామీణ భారతంలో తాటి చెట్టు అత్యంత ప్రాధాన్యత గలది. తాటి చెట్టు భాగాలలో పనికి రానిది ఏదీ లేదు. మన దేశంలో తీరప్రాంత రాష్ట్రాల్కైన గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, గోవా, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా మరియు బెంగాల్‌లో తాటి చెట్లు అధికంగా ఉన్నాయి. ఇవి భారతదేశంలో సుమారు 15 కోట్లు ఉన్నట్లు అంచనా. అందులో అధికంగా తమిళనాడులో ఆ తరువాత ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్నాయి. ఆంధ్ర ప్రదేశ్‌లో సుమారు 3 కోట్లు తాటి చెట్లు ఉన్నాయని అంచనా. చక్కెర నిచ్చు చెట్లలో తాటి, ఖర్జురా, కొబ్బరి మరియు జీరిక ముఖ్యమైనవి. వీటిలో తాటిలో ఎక్కువ చక్కెర ఉంటుంది. ఈ చెట్లు సహజ సిద్దముగా పెరిగి విరివిగా లభించును. అందువల్ల చాలా ప్రాముఖ్యత కలదు.తాటిలోని అన్ని భాగాలు ఉపయోగకరమైనవి. దాదాపు 800 పైగా ఉపయోగాలు ఉన్నాయని అంచనా. ఇందులో ముఖ్యమైనవి ఎనీరా, ముంజెలు, పండ్లు, తేగలు మరియు బుర్రముంజె తినేవాటిలో ముఖ్యమైనవి. వీటితోపాటు వివిధ భాగాలనుండి అనేక రకాల్కైన పీచు లభించును. వీటిలో ఆడచెట్ల నుండి మాత్రమె లభించు పండ్లు ఆగష్టు నుండి అక్టోబరు వరకు చాలా విరివిగా లభించును.తాటి పండ్లు బాగా పక్వానికి వచ్చిన తరువాత వటికవే రాలుతాయి. సరాసరి ఒకచెట్టు నుండి 250 పండ్లు లభించును. తాటి పండులో 1 నుండి 3 టెంకలు ఉంటాయి. 74 % పండ్లలో మూడు టెంకలు ఉంటాయి. రెండు టెంకలు గల పండ్లు 18% ఉంటాయి. మిగిలిన 8% ఒక టెంకను కలిగి ఉంటా యి. తాటి పండులో గుజ్జు 11 శాతం, పీచు 13.5 శాతం మరియు టెంకలు 67.5 శాతంతో పాటు పైతొక్క 8 శాతముంటుంది. ఒక్కొక్క పండులో సుమారు 300 గ్రా. గుజ్జు లభించును. తద్వారా ఒక చెట్టు నుండి 75 కిలో గుజ్జు లభించును. ఆంధ్రప్రదేశ్‌లో గల 1.5 కోట్ల ఆడ చెట్ల నుండి ఒక కోటి మెట్రిక్ టన్నుల గుజ్జు లభ్యత కలదు. ప్రస్తుతం ఒక శాతం గుజ్జు కూడా వినియోగంలో లేదు, చాలా తక్కువ పరిమాణంలో ఇళ్ళలో తాటి ఇడ్లి, రొట్టె చేసుకొంటారు. ఈ గుజ్జును ఉపయోగించి పరిశ్రమ పెట్టుటకు చాలా అవకాశలు కలవు.

**తాటి గుజ్జు లోని పోషక విలువలు :** తాటి గుజ్జు దాదాపు 78 % తేమ మరియు 15 % చక్కెరలు కలిగి ఉంటుంది. మాంసకృత్తులు 3 %, పీచు పదార్ధము 1.7 % తో పాటు ఖనిజ లవణాలు 4.4 % మరియు 100 గ్రా.లలో 3.2 మి.గ్రా. బీటా కెరోటిన్‌ను కలిగి ఉండును. వీటితో పాటు "సి" విటమిన్ మరియు అనేక పోషక విలువలు సమృద్ధిగా ఉండును. మామిడి పండ్ల కంటే అధికంగా పోషక విలువలు కలిగి ఉంటుంది.సాధారణంగా తాటి గుజ్జు లభించే సమయంలో సేకరించి చాపల మీద సన్నని పొరలగ వేసి ఎండలో ఆరబెట్టి తాండ్ర తయారు చేస్తారు మరియు ఈ తాటి పండ్ల గుజ్జును నేరుగా గాని, వరి పిండి గోధుమ పిండిలో కలిపి వివిధ రకాల ఆహార పదార్ధాలు తయారు చేయవచ్చు.

తాటి పండును వేడి నీటిలో పది నిమిషాలు ఉంచడం ద్వారా సులభంగా గుజ్జును వేరు చేయవచ్చు మరియు సహజంగా తాటిలో గల కొంచెం చేదును తొలగించవచ్చును, చేదును ఆవిరిలో ఉడికించండం ద్వారా కుడా చేదును పుర్తిగా తొలగించవచ్చును.

**తాటి గుజ్జు నుండి ఆహార పదార్ధాలు :**

**శీతల పానీయం :**

తాటి గుజ్జుకు తగినంత పరిమాణంలో చక్కెర కలిపి 0.5% నిమ్మ ఉప్పును 0.1% సోడియం బెంజోయేట్ మరియు కావలసిన రంగును కలిపి తాజా పానీయమును చేసుకోవచ్చు. దీన్ని తగిన విధంగా నిల్వ ఉంచినచో రెండు నెలల వరకు నిల్వ ఉంచవచ్చు. తాటి గుజ్జును ఇతర పండ్ల గుజ్జుతో కలిపి వివిధ రకాల్కైన పానీయాలు తయారు చేయవచ్చు. ఇందులో పైనాపిల్, ద్రాక్ష, బత్తాయి వాడవచ్చు. తాటి గుజ్జులో మూడో వంతు ఇతర పండ్ల గుజ్జును తీసుకోవాలి.

**స్క్వాష్ :** తాటి గుజ్జుకు చిక్కబడిన చక్కెర ద్రావణాన్ని కలపడం ద్వారా స్క్వాష్ తయారు చేయవచ్చు. సుమారు 200 గ్రా. గుజ్జుకు 300 గ్రా. చక్కెర మరియు చిటికెడు నిమ్మ ఉప్పు మరియు సోడియం బెంజోయేట్ ఒక లీటరు నీరు అవసరం. దీన్ని పరిశుభ్రమైన సీసాల్లో కొంచెం ఖాళీ ఉంచి నింపడం ద్వారా నిల్వ ఉంచవచ్చును.


**జాము :**ఒక కె. జి. తాటి గుజ్జును అరగంట సేపు వేడిచేసి అర కిలో చక్కెర కలపి 2 గ్రా. నిమ్మ ఉప్పును కలిపి చిక్కబడే వరకు మరగించడం ద్వారా జాము తయారు చేయవచ్చును. ఇందులో మొత్తం చెక్కర శాతము 68 బ్రిక్స్ ఉండును.

**తాటి తాండ్ర లేదా ఫ్రూట్ బార్ :** తాటి గుజ్జుకు తగినంత పరిమాణంలో చక్కెర కాని తాటి చక్కెర కాని కలిపి 0.5% నిమ్మ ఉప్పును 0.1% సోడియం బెంజోయేట్ కలిపి ఎండలో గాని వేడి గాలి యంత్రాలలో గాని, ఎండబెట్టడం ద్వారా తయారు చేయవచ్చు.

**చిక్కబడిన గుజ్జు :**

తాటి గుజ్జును 0.1% సోడియం బెంజోయేట్ కలిపి అరగంట సేపు వేడిచేసి పరిశుభ్రమైన సీసాలలో నింపడం ద్వారా నిల్వ ఉంచవచ్చును.తాటి గుజ్జును ఫోమింగ్ ఎజెంట్‌తో కలిపి ఎండబెట్టడం ద్వారా పిండి రూపంలోకి మార్చవచ్చును. దీన్ని ఉపయోగించి చాక్లెట్స్, బిస్కెట్స్ మరియు ఇతర అనేక రకాల్కైన ఆహార పదార్ధాలు తయారు చేయవచ్చును.

# లక్షల్లో లాభాలు పొందాలనుకుంటున్నారా? అయితే ఇప్పుడే డెయిరీ ఫార్మ్ మొదలు పెట్టండి..!



వ్యవసాయ అనుబంధ రంగమైన పాడిపెంపకం.. రైతులకు భారీ ఆదాయం తెచ్చిపెడుతోంది. అయితే నిర్వహణపై అంతగా అవగాహన లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ముఖ్యంగా పశువులకు అందించే దాణా విషయంలో వైఫల్యం పొందుతున్నారు. దీంతో పాటు మేలు జాతి పశువులు కాకుండా.. తక్కువ పాల దిగుబడినిచ్చే పశువులను ఎంపిక చేస్తున్నారు. కాబట్టి, డెయిరీ నిర్వహణలో ఈ జాగ్రత్తలు తీసుకుంటే మేలైన ఆదాయం పొందవచ్చు.మేతలో జాగ్రత్తలు: పశువుకు అందించే మేతపైనే పాల దిగుబడి ఆధారపడి ఉంటుంది. కాబట్టి, పప్పు ధాన్యాలతో పాటు పచ్చి, ఎండు గడ్డిని అందించే ప్రయత్నం చేయండి. ప్రతీ 2-2.5 లీటర్ల పాలకు రెండు కిలోల చొప్పున మేత అందించండి. అధిక ఖర్చయినా.. వీలైనంత వరకు మినరల్ మిక్చర్ పెట్టండి. జంతువులు ఇచ్చే పాల సామర్థ్యం ఆధారంగా మేత పెట్టాలి. ముఖ్యంగా గేదెలు, ఆవులకు ఇచ్చే మేతలో 60-65% పీచు పదార్థాలు, 30-40 దాణా ఉండేలా చూడాలి. పాలు పితకడానికి కనీసం రెండు గంటల ముందు నీరు, మేత ఇవ్వడం మేలు.

**పాలు పితకడంలో జాగ్రత్తలు**

పాలు పితికేటప్పుడు షెడ్ ను శుభ్రంగా ఉంచుకోవాలి.

పితకడానికి ముందు గేదె/ఆవు పొదుగు, చనులను గోరువెచ్చని నీటితో శుభ్రం చేయాలి. గేదెకు చాఫ్ కట్టర్ తో కత్తిరించిన గడ్డిని మాత్రమే అందించాలి. పాలు పితికే వ్యక్తి చేతులకు ఎక్కువగా గోళ్లు ఉండకుండా. చూడాలి. శానిటైజర్ తో చేతులను శుభ్రం చేసుకోవాలి.

పాలు పితికే సమయంలో పొగ తాగడం, మద్యం సేవించి పిండొద్దు. తల వెంట్రుకలు చిన్నవిగా ఉండాలి.

పాలు పితికే పాత్రలు శుభ్రంగా ఉంచాలి. అపరిశుభ్రమైన పాత్రలు ఉపయోగిస్తే పాలు త్వరగా చెడిపోతాయి.

పాలు పిండే మొదటి ధారల్లో సూక్ష్మ క్రిములుంటాయి. కాబట్టి, వేరే పాత్ర లేదా నేలపై పిండాలి.

పాలు పిండిన తర్వాత చనులను అయోడిన్ ద్రావణంలో ముంచాలి.

పాలు ఎక్కువ రోజులు నిల్వ ఉండాలంటే పాల ఉష్ణోగ్రత తగ్గించాలి.

యంత్రంతో పాలు పితకడం: డెయిరీ ఫామ్ నిర్వహిస్తున్న రైతులు, వ్యాపారస్తులు పాలు పితకడం కోసం యంత్రాలను ఉపయోగించడం ఉత్తమం. ఎందుకంటే అధిక పాల ఉత్పత్తి ఉన్న పశువుల్లో చేతి ద్వారా ఎక్కువ సేపు పాలు పితకాలంటే కష్టమవుతుంది. సాధారణంగా ఒక పశువులో పాలు పితకడం కేవలం 5-6 నిమిషాల్లోనే పూర్తి చేయాలి. ఇలా పితక్కపోతే కొన్ని పాలు పొదుగులోనే ఉండి, పొదుగు వాపు వ్యాధులకు దారితీస్తుంది. ఫలితంగా పాల ఉత్పత్తి తగ్గి రైతు నష్టపోతాడు. కానీ యంత్రం ఉపయోగించి పాలు పితికితే.. పాలను శుభ్రంగా తీయడంతో పాటు, వ్యాధులను దూరం చేయవచ్చు. దీంతోపాటు చనుల్లో పాలు పూర్తైన తర్వాత చనులకు తగిలించిన కప్పులు వాటికవే ఊడిపోతాయి. కాబట్టి, ఎలాంటి ఇబ్బందీ ఉండదు. అయితే ఈ యంత్రాలన్నీ పశువులను ఎక్కువ పాలు ఇచ్చేలా ప్రేరేపిస్తాయి. కాబట్టి, అధిక పాల ఉత్పత్తి అవుతుంది.

దూడలతో ఆదాయం: డెయిరీ ఫామ్ తో లాభాలు ఎలా వస్తాయంటే దూడల ద్వారా అని ఇట్టే చెప్పేస్తారు. అవునండీ, పాలతో మాత్రమే లాభాలు వస్తాయనుకుంటే మీరు పొరబడినట్లే. ముఖ్యంగా నిర్వహణ కోసం మీరు తెచ్చుకునే గేదె ఆవు 10-15 రోజుల్లో ఈనే విధంగా ఉండాలి. అలాంటప్పుడే మీరు దూడ, పాలు.. రెండింటితో లాభాలు గడించవచ్చు. దూడను పెంచి, చూడి కట్టిన తర్వాత విక్రయిస్తే మీరు రెట్టింపు ధర పొందవచ్చు. అయితే మీరు విక్రయించే దూడ కూడా మంచి బ్రీడ్ అయి ఉండాలి. ఎక్కువ పాలు, అధిక వెన్న శాతం కలిగి ఉండాలి. సాధారణ దూడలు అయితే మాత్రం ఆశించిన ధర లభించకపోవచ్చు. ముఖ్యంగా మీ డెయిరీ ఫాంలోనే స్వయంగా కృత్రిమ గర్భధారణ చేయిస్తున్నట్లైతే మీరు నాణ్యమైన బ్రీడ్ ఎంపిక చేసుకోండి. ఈ విధంగా మీరు డెయిరీ ఫామ్ లాభాలు పొందవచ్చు.

# బ్రెస్ట్ క్యాన్సరా భయం వద్దు

**ఈరోజుల్లో బ్రెస్ట్ క్యాన్సర్? అనే మాట బాగా వినిపిస్తోంది. దాదాపు ప్రతి యాభై మందిలో ఒకరికి బ్రెస్ట్ క్యాన్సర్? ఉంటోందని సర్వేలు చెప్తున్నాయి. అది ఒక్కసారి వచ్చిందంటే.. శారీరకంగానే కాదు, మానసికంగానూ దెబ్బతీస్తుంది. వెంటనే కనుక్కుని ట్రీట్?మెంట్ చేయించుకోవాలి అంటున్నారు డాక్టర్లు. కానీ, దాని లక్షణాలు కనిపెట్టడంలోనే పెద్ద చిక్కుంది. కొంతమందిలో అసలు లక్షణాలే కనిపించవు అంటున్నారు. మరి దీనికి సొల్యూషన్ ఏంటి? దీని లక్షణాలను ఎలా గుర్తించాలి?ఏమేం ట్రీట్?మెంట్?లు ఉంటాయి? వంటి ప్రశ్నలకు డాక్టర్. పాలంకి సత్య దత్తాత్రేయ ఈ విధంగా జవాబిచ్చారు. అవేంటో ఆయన మాటల్లోనే... బ్రెస్ట్ క్యాన్సర్ అనేది క్యాన్సర్లలో ఒక రకం. రొమ్ములో ఉండే కణాలు కంట్రోల్ లేకుండా విపరీతంగా పెరిగిపోయే స్థితిని బ్రెస్ట్ క్యాన్సర్ అంటారు.**



ఈ క్యాన్సర్? కణాలు పెరగడం అనేది ఒకవైపు రొమ్ములో లేదా రెండింటిలో మొదలుకావచ్చు. ఇది ఎక్కువగా ఆడవాళ్లలో వస్తుంది. కొన్నిసార్లు మగవాళ్లకు కూడా రావొచ్చు.

**నాలుగు స్టేజ్‌లు**

క్యాన్సర్ ఏ స్టేజీలో ఉందో తెలిస్తే ఏ ట్రీట్?మెంట్? ఇవ్వాలనేది క్లారిటీ వస్తుంది. కాబట్టి ఎవరికైనా బ్రెస్ట్? క్యాన్సర్? ఉందని తెలిస్తే, అది శరీరంలో ఏ స్టేజీలో ఉందో టెస్ట్ చేస్తారు. మామూలుగా ఇందులో నాలుగు స్టేజ్?లు ఉంటాయి. రూల్ ప్రకారం, క్యాన్సర్ కణాల సంఖ్య తగ్గించడం, వ్యాప్తిని అడ్డుకోవడం చేస్తారు. మరీ ఎక్కువగా ఉంటే నాలుగో స్టేజ్? అని అర్థం. అప్పుడు అది మిగతా అవయవాలకు కూడా వ్యాపిస్తుంది.

**వయసు పెరిగేకొద్దీ..**

బ్రెస్ట్ క్యాన్సర్? అనేది ఒకసారి వచ్చిందంటే, వయసుతోపాటు సమస్య కూడా పెరుగుతుంది. అయితే, 45 లేదా అంతకంటే ఎక్కువ వయసు ఉన్న ఆడవాళ్లలోనే 80 శాతం ఈ సమస్య కనిపిస్తుంది. వాళ్లలో 69? శాతం రిస్క్? కూడా ఎక్కువే. అలాగే, 65 లేదా ఆపైబడిన వారిలో 40 శాతం ఎఫెక్ట్ అయ్యే ఛాన్స్ ఉంది. వీళ్లలో అయితే, 43 మందిలో ఒకరికి ఈ సమస్య ఉంటోంది. 60–70 వయసున్న వాళ్లలో 29 మందిలో ఒకరికి, 70 పైబడిన వాళ్లలో అయితే 26 మందిలో ఒకరికి బ్రెస్ట్? క్యాన్సర్ రిస్క్? ఉంటుంది.

**ఈ లక్షణాలు ఉంటే..**

బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చినవాళ్లలో లక్షణాలు అందరికీ ఒకేలా ఉండవు. అలాగే కొంతమందికి అసలు లక్షణాలే కనిపించవు. లక్షణాలు ఉన్నవాళ్లలో ముఖ్యంగా కనిపించేవి ఏంటంటే.. రొమ్ములో లేదా చంక కింద (లంప్) గడ్డ ఏర్పడుతుంది.

రొమ్ము గట్టిగా ఉండడం, రొమ్ము భాగంలో ఎక్కడైనా వాపు కనిపిస్తే అది బ్రెస్ట్ క్యాన్సర్? లక్షణం. ఇరిటేషన్, రొమ్ము భాగంలో సొట్ట పడడం, రొమ్ము లేదా చనుమొన దగ్గర ఎర్రగా మారడం, లేదా పొరలాగా కనిపించడం వంటివి.

చనుమొన (నిపుల్) భాగంలో నొప్పి, పాలు కాకుండా ఏదైనా ద్రవం లేదా రక్తం కారడం. బ్రెస్ట్ సైజ్, ఆకారంలో తేడాలు కనిపిస్తే అనుమానించాల్సిందే.బ్రెస్ట్? భాగంలో ఎక్కడైనా నొప్పిగా అనిపిస్తే క్యాన్సర్? లక్షణం అని గుర్తించాలి. కొన్ని పరిస్థితులను బట్టి ఈ లక్షణాలు క్యాన్సర్? లేని వాళ్లలోనూ కనిపించే అవకాశం ఉంది. అయితే, ఈ లక్షణాలు కనిపించినంత మాత్రానబ్రెస్ట్ క్యాన్సర్ ఉండాలని లేదు. కాబట్టి డాక్టర్? దగ్గరకి వెళ్లి సమస్య ఏంటో తెలుసుకుంటే బెటర్.

**టెస్ట్‌లు – ట్రీట్‌మెంట్‌లు**

బ్రెస్ట్ క్యాన్సర్ కొన్నిసార్లు మాత్రమే లక్షణాలు చూపించాక క్యాన్సర్ వస్తుంది. ఎక్కువశాతం లక్షణాలు ఉండవు. అందువల్ల రెగ్యులర్ బ్రెస్ట్‌క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవడం ముఖ్యం. అయితే టెస్టుల్లో కొన్ని రకాలున్నాయి. వాటిలో మమ్మోగ్రామ్, బ్రెస్ట్ అల్ట్రాసౌండ్, బ్రెస్ట్ ఎం.ఆర్?.ఐ చేస్తారు. వాటితోపాటు క్యాన్సర్ కణాల మీద ఉన్న వేర్వేరు రిసెప్టార్లను కనిపెట్టేందుకు బయాప్సి టెస్ట్ కూడా చేస్తారు. ట్రీట్?మెంట్ల విషయానికొస్తే.. సర్జరీ, రేడియేషన్ ఆంకాలజీ, మెడికల్ ఆంకాలజీ ట్రీట్‌మెంట్‌లు చేస్తారు. వీటిని రేడియాలజిస్ట్, పాతాలజిస్ట్‌లు కలిసి పని చేస్తారు. ఇందులో కూడా రకరకాల ట్రీట్‌మెంట్‌లు ఉన్నాయి. దీన్ని మల్టీ డిసిప్లినరీ టీమ్ అంటారు. క్యాన్సర్ గడ్డలు చిన్నగా ఉన్నప్పటికీ త్వరగా పెరుగుతాయి. కొన్ని పెద్దగా ఉన్నా, నిదానంగా పెరుగుతాయి. వీటికి ట్రీట్‌మె ంట్ చేయాలంటే కొన్ని అంశాలు పరిశీలించాలి. అవేంటం టే...ట్యూమర్ (క్యాన్సర్‌గడ్డ) సబ్ టైప్‌లో ఉండడం, దానిపై హార్మోన్ రిసెప్టార్ల స్థితి, హెఇఆర్2, నోడల్ స్టేటస్‌లను బట్టి ఉం టుంది. తర్వాత ట్యూమర్ స్టేజ్?ని బట్టి ట్రీట్‌మెంట్ ఇస్తారు. అవసరమైతే ఆంకోటైప్ డిఎక్స్ లేదా మామ్మా ప్రింట్ అనే స్పెషల్ టెస్ట్ చేస్తారు. పేషెంట్ వయసు, హెల్త్, మెనోపాజల్ స్థితి వంటివి చూసి ట్రీట్‌మెంట్ ఇస్తారు. జన్యుపరంగా వచ్చినవైతే వాటి పరిస్థితి చూసి ట్రీట్?మెంట్? చేస్తారు.

**సర్జరీలే ఎక్కువ**

ఎక్కువశాతం ఆడవాళ్లు బ్రెస్ట్ క్యాన్సర్?కి సర్జరీ చేయించుకుంటారు. వాటిలో కూడా రకాలున్నాయి. అయితే, పేషెంట్ పరిస్థితులు, కొన్ని వేరే కారణాల రీత్యా ట్రీట్?మెంట్ ఇస్తారు. వాటిలో బ్రెస్ట్ కన్జర్వింగ్ సర్జరీ లేదా మాస్టెక్టమీ ట్రీట్?మెంట్?లో క్యాన్సర్?ని వీలైనంతవరకు తొలగిస్తారు. మరో పద్ధతిలో చేతి కింద ఉన్న లింఫ్? నోడ్స్ వ్యాప్తి చెందకుండా ఉండేందుకు యాక్జిలరీ లింఫ్ నోడ్ డిసెక్షన్ చేస్తారు. బ్రెస్ట్ రీకన్?స్ట్రక్షన్? ట్రీట్?మెంట్?లో క్యాన్సర్ తొలగించి, రొమ్ము ఆకారాన్ని తిరిగి మామూలు స్థితికి తెస్తారు. చివరిగా పల్లేటివ్ ఇంటెంట్?లో అడ్వాన్స్?డ్? సింప్టమ్స్?, అంటే లక్షణాల నుంచి కొంత ఉపశమనాన్ని ఇస్తారు.

**రిస్క్ ఎప్పుడంటే..**

బ్రెస్ట్ బయాప్సీ చేసినప్పుడు లోబ్యులార్ కార్సినోమా ఇన్ సిటు (ఎల్?సిఐఎస్) లేదా బ్రెస్ట్?లో కణాలు లేదా కణజాలం ఎక్కువగా ఉండడం (హైపర్ ప్లేసియా) వల్ల రిస్క్ పెరుగుతుంది. ఫ్యామిలీ హిస్టరీలో తల్లి, సోదరి, కూతురు ఉంటే ఎక్కువ అయ్యే అవకాశం ఉంది. యంగ్ ఏజ్?లో వస్తే, రిస్క్ కూడా ఎక్కువే. అయినప్పటికీ, ఫ్యామిలీ హిస్టరీ లేకున్నా ఎఫెక్ట్ అవుతున్నారు చాలామంది. రేడియేషన్?కి ఎక్స్?పోజ్ అవ్వడం వల్ల వచ్చే ఛాన్స్ ఉంది. చిన్నప్పుడు లేదా యంగ్ ఏజ్?లో రేడియేషన్ ట్రీట్?మెంట్ తీసుకుని ఉంటే బ్రెస్ట్? క్యాన్సర్ రిస్క్ ఎక్కువ అవుతుంది. ఒబేసిటీ ఉన్నా, పెద్ద వయసులో లేదా 30 ఏండ్లు దాటాక మొదటి కాన్పు జరిగిన వాళ్లకు, పదకొండేండ్ల వయసులో పీరియడ్స్ రావడం మొదలయినా, మెనోపాజ్ మొదట్లో రిస్క్ ఎక్కువ. ఎక్కువసార్లు ప్రెగ్నెంట్ అయినవాళ్లతో పోలిస్తే అసలు ప్రెగ్నెంట్ కాకుండా ఉన్నవాళ్లకు రిస్క్. పోస్ట్ మెనోపాజల్ హార్మోన్ థెరపీ చేయించుకుంటున్న వాళ్లు, వాటికి హార్మోన్? టాబ్లెట్స్ వాడేవాళ్లలో ఎక్కువ. మెడికేషన్స్ ఆపేస్తే రిస్క్ తగ్గుతుంది. సర్వైవల్ రేట్ చూస్తే, మొదటి రెండు స్టేజ్?ల్లో 90 పైనే ఉంది. మూడో స్టేజ్?లో 70 శాతం, చివరి స్టేజ్?లో 20 శాతం మాత్రమే ఉంది. కాబట్టి, ఒక్కమాటలో చెప్పాలంటే... ఒక పొలంలో అన్నీ మంచి మొక్కలే ఉండవు. పంటను పాడు చేసే పిచ్చి మొక్కలు కూడా పెరుగుతుంటాయి. వాటిని గుర్తించి వెంటనే పెరికివేయకపోతే, పంటకే నష్టం. బ్రెస్ట్ క్యాన్సర్? కూడా అలాంటిదే. ఒక్కసారి క్యాన్సర్ కణాలు పెరిగితే వాటిని తీసేసే ప్రయత్నం చేయాలి. లేదంటే అది మిగతా భాగాలకు వ్యాపించి, ప్రాణాలకే ముప్పు తెస్తుంది.

డాక్టర్‌తో పనిలేకుండా..

డాక్టర్? దగ్గరికి వెళ్లకుండా బ్రెస్ట్ క్యాన్సర్ ఉందో లేదో బ్రెస్ట్ సెల్ఫ్ ఎగ్జామినేషన్ (బిఎస్?ఇ) ద్వారా తెలుసుకోవచ్చు. ఇది ఒక కామన్ స్క్రీనింగ్ మెథడ్. దీన్ని ఎవరైనా స్వయంగా టెస్ట్ చేసుకోవచ్చు. ఏం చేయాలంటే... రెండు రొమ్ము భాగాల్లో చేత్తో టచ్ చేసినప్పుడు గడ్డ (లంప్స్), వాపు, ఆకారంలో మార్పు ఉంటే అనుమానించాలి. అంతేకాకుండా, ఈ మెథడ్?లో ఏడు రకాల స్టెప్స్ ఉంటాయి. అవేంటంటే... పొజిషన్స్, పెరిమీటర్, పాల్పిటేషన్, ప్రెజర్, ప్యాటర్న్, ప్రాక్టీస్, ప్లానింగ్. ట్రీట్?మెంట్? చేయాలంటే రెగ్యులర్?గా బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ అనేది అవసరం. మొదటి రెండు స్టేజ్?ల్లో తెలిస్తే ట్రీట్?మెంట్ చేయడం ఈజీ అవుతుంది. రెగ్యులర్ స్క్రీనింగ్ ద్వారా ఈ ముప్పును తగ్గించొచ్చు.

**రిస్క్ తగ్గించాలంటే..**

వయసు పైబడడం లేదా జన్యుపరంగా వచ్చినా కూడా రిస్క్ తగ్గించొచ్చు. బ్రెస్ట్ క్యాన్సర్ రిస్క్ తగ్గాలంటే చాలా మార్గాలు ఉన్నాయి. అవేంటంటే... శరీర బరువు వయసుకు తగ్గట్టు ఉంచుకోవాలి. ఫిజికల్? యాక్టివిటీలు ఎక్కువగా చేయాలి. ఆల్కహాల్ తాగడం మానేయాలి లేదా మోతాదు అయినా తగ్గించాలి. పసిపిల్లలకు తల్లి పాలు ఇవ్వడం వల్ల కూడా రిస్క్ తగ్గుతుంది. ఒకవేళ ఫ్యామిలీ హిస్టరీలో ఉండి ఆ వ్యక్తికి ఎఫెక్ట్? అయి ఉంటే, జీన్స్ ఉన్నాయేమో చూడాలి.

ఏదేమయినా ఈ సమస్య నుంచి బయటపడాలంటే హెల్దీగా ఉండాలి. అప్పుడే రిస్క్? తగ్గుతుంది. ఎంత త్వరగా కనుక్కుని, ట్రీట్?మెంట్ తీసుకుంటే అంత బాగా నయం అవుతుంది. ట్రీట్?మెంట్?లో సర్జరీ, రేడియేషన్, మెడికేషన్స్? మొదట్లోనే ట్రీట్?మెంట్ స్టార్ట్ చేయొచ్చు. 'ది అమెరికన్ క్యాన్సర్ సొసైటీ' (ఎసిఎస్) రిపోర్ట్స్ ప్రకారం, మొదట్లోనే ట్రీట్మెంట్ చేయించుకున్నవాళ్లు ఐదేండ్లు, అంతకంటే ఎక్కువకాలం బతికినట్టు చెప్తున్నాయి. అయితే, చివరి స్టేజ్‌లో అయితే ఎక్కువకాలం ట్రీట్‌మెంట్ తీసుకోవాల్సి వస్తుంది.

# మధుమేహం యొక్క క్రూరమైన ప్రభావాలు ఇవి, సమయానికి వీటిని నియంత్రించకపోతే ప్రాణాంతకమే..





నియంత్రణ లేని లేదా సరిగా నిర్వహించబడని, మధుమేహం మీ ఆరోగ్యం యొక్క వివిధ అంశాలపై అనేక హానికరమైన ప్రభావాలను కలిగి ఉంటుంది. దయాబెటిస్‌లో వివిధ రకాలు ఉన్నాయి, వీటిలో టైప్ 1 దయాబెటిస్, టైప్ 2 దయాబెటిస్ మరియు జెస్టేషనల్ దయాబెటిస్ ఉన్నాయి. మధుమేహాన్ని నివారించడానికి, ఆరోగ్యకరమైన ఆహారం మరియు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడం చాలా ముఖ్యం. దయాబెటిస్ మీకు హాని కలిగించే (బ్రూటల్ ఎఫెక్ట్స్ ఆఫ్ దయాబెటిస్) 10 విషయాలు ఇక్కడ ఉన్నాయి. గుండె సమస్యలు మధుమేహం గుండెపోటు, స్ట్రోక్ మరియు పెరిఫెరల్ ఆర్టరీ వ్యాధి వంటి హృదయ సంబంధ వ్యాధులను అభివృద్ధి చేసే ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక రక్త చక్కెర స్థాయిలు రక్త నాళాలను దెబ్బతీస్తాయి మరియు ఫలకం ఏర్పడటానికి దోహదం చేస్తాయి, ధమనుల సంకుచితం మరియు రక్త ప్రవాహాన్ని అడ్డుకుంటుంది. నరాల నష్టం (నరాలవ్యాధి) రక్తంలో అధిక చక్కెర స్థాయిలకు దీర్ఘకాలిక బహిర్గతం నరాల దెబ్బతినడానికి దారితీస్తుంది, సాధారణంగా చేతులు మరియు కాళ్ళలో తిమ్మిరి, జలదరింపు మరియు నొప్పి వంటి లక్షణాలను కలిగిస్తుంది. ఈ పరిస్థితిని దయాబెటిక్ న్యూరోపతి అంటారు. మీ లైంగిక శక్తి పెంచుకోవడానికి.. ఆనందాన్ని రెట్టింపు చేసుకోవడానికి బీట్ రూట్, గుమ్మడి గింజలతో పాటు మరో 3 ఫుడ్స్ మూత్రపిండాల నష్టం (నెఫ్రోపతి) మూత్రపిండాల వ్యాధికి మధుమేహం ప్రధాన కారణం. కాలక్రమేణా, అధిక రక్తంలో చక్కెర స్థాయిలు మూత్రపిండాలలోని రక్త నాళాలను దెబ్బతీస్తాయి, శరీరం నుండి వ్యర్థాలను మరియు అదనపు ద్రవాన్ని ఫిల్టర్ చేసే సామర్థ్యాన్ని తగ్గిస్తాయి. ఇది దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధికి పురోగమిస్తుంది మరియు చివరికి డయాలసిస్ లేదా మూత్రపిండ మార్పిడి అవసరమవుతుంది. వేడి నీళ్లు చల్లటి నీళ్లు.. బరువు తగ్గడానికి ఏది బెటర్ అంటే? కంటి సమస్యలు (రెటినోపతి) దయాబెటిస్ రెటీనాలోని రక్తనాళాలపై ప్రభావం చూపుతుంది, ఇది దయాబెటిక్ రెటినోపతి అనే పరిస్థితికి దారితీస్తుంది. ఇది దృష్టి సమస్యలను కలిగిస్తుంది మరియు చికిత్స చేయకుండా వదిలేస్తే, తీవ్రమైన దృష్టి నష్టం లేదా అంధత్వానికి కూడా దారితీస్తుంది. పాదాల సమస్యలు మధుమేహం వలన పాదాలలో రక్త ప్రసరణ సరిగా జరగదు మరియు నరాల దెబ్బతింటుంది, దీని వలన వ్యక్తులు పాదాల పుండ్లు, ఇన్ఫెక్షన్లు మరియు నెమ్మదిగా గాయం నయం అయ్యే అవకాశం ఉంది. తీవ్రమైన సందర్భాల్లో, ఇది పాదం లేదా కాలు యొక్క విచ్ఛేదనానికి దారితీస్తుంది. చర్మ పరిస్థితి పొడి



చర్మం, ఫంగల్ మరియు బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు, దురద మరియు నెమ్మదిగా గాయం నయం చేయడం వంటి వివిధ చర్మ సమస్యలకు మధుమేహం దారితీస్తుంది. అధిక రక్త చక్కెర స్థాయిలు బ్యాక్టీరియా మరియు శిలీంధ్రాల పెరుగుదలకు అనుకూలమైన వాతావరణాన్ని అందిస్తాయి. సంక్రమణ ప్రమాదం పెరిగింది మధుమేహం రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది, వ్యక్తులు ఇన్ఫెక్షన్ల బారిన పడే అవకాశం ఉంది. మధుమేహం ఉన్నవారిలో సాధారణ అంటువ్యాధులు మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లు, చర్మ వ్యాధులు మరియు పునరావృతమయ్యే ఈస్ట్ ఇన్ఫెక్షన్లు. నోటి సమస్యలు మధుమేహం చిగుళ్ల వ్యాధి (పీరియాడోంటిటిస్) మరియు దంత క్షయం ప్రమాదాన్ని పెంచుతుంది. రక్తంలో అధిక చక్కెర స్థాయిలు నోటిలో బ్యాక్టీరియా పెరుగుదలకు దోహదం చేస్తాయి మరియు నోటి ఇన్ఫెక్షన్లతో పోరాడే శరీర సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. మానసిక ఆరోగ్య సమస్యలు దయాబెటిస్ డిప్రెషన్ మరియు యాంగ్జయిటీ వంటి మానసిక ఆరోగ్య రుగ్మతల ప్రమాదాన్ని పెంచుతుంది. మధుమేహం వంటి దీర్ఘకాలిక పరిస్థితిని నిర్వహించడం మానసికంగా సవాలుగా ఉంటుంది మరియు ఒక వ్యక్తి యొక్క మొత్తం శ్రేయస్సును ప్రభావితం చేస్తుంది. (నిరాకరణ: ఇక్కడ ఇవ్వబడిన సమాచారం ఇంటి నివారణలు మరియు సాధారణ సమాచారంపై ఆధారపడి ఉంటుంది. దానిని స్వీకరించే ముందు తప్పనిసరిగా వైద్య సలహా తీసుకోవాలి. తెలుగు బోల్డ్ స్కై దీనిని ధృవీకరించలేదు.)

# ఆయుష్షుతో పాటు ఆరోగ్యం.. డబ్బు ఖర్చులేని సింపుల్ హెల్త్ సీక్రెట్స్!!

**చాలామంది తాము ఆరోగ్యంగా ఉండటం లేదని బాధపడుతుంటారు. ఏం చేసినా ఆరోగ్యం రావడంలేదని మదన పడుతుంటారు. మరికొందరు వయసు పెరుగుతున్న కొద్దీ ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతూ ఉంటారు. బాధలు, ఆలోచనలు, ఆందోళనలు పక్కన పెట్టి ప్రతీ ఒక్కరూ చెయ్యాల్సిన చిన్న చిన్న పనులు ఉన్నాయి. అవి డబ్బుతో కూడుకున్న పనులు కూడా కాదు. ఇక వాటిని అనుసరిస్తే కచ్చితంగా ఆరోగ్యం మీ సొంతం అయ్యి తీరుతుంది. ఇక ఆయుష్షు తో పాటు ఆరోగ్యం కోసం ఆలోచించే వారి కోసం సింపుల్ చిట్కాలను ఇక్కడ మీకందిస్తున్నాం. ఈ మూడే యువతలో అనారోగ్యాలకు కారణం ఒక వ్యక్తి ఆరోగ్యం కానీ ఆయుష్షు కానీ వారి జీవన విధానం పై ఆధారపడి ఉంటుంది. మనం తీసుకునే ఆహారం, మన లైఫ్ స్టైల్ , శారీరక శ్రమ, మానసిక ఒత్తిడిని బ్యాలెన్స్ చేసుకోవడం వంటి అంశాలపై మన ఆరోగ్యంతో పాటు మన ఆయుష్షు కూడా ఆధారపడి ఉంటుంది. ప్రస్తుత సమాజంలో పరుగుల ప్రపంచంలో ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టకుండా పరుగులు పెడుతున్న యువత, సమయానికి నిద్ర పోరు. సమయం ప్రకారం భోజనం చెయ్యరు. శరీరానికి చేటు చేసే జంక్ ఫుడ్స్ తినటానికి అలవాటు పడుతున్నారు.**





శారీరక శ్రమ అసలే లేదు. తీరా అనారోగ్యాల బారిన పడిన తర్వాత ఆరోగ్యం కోసం వెంపర్లాడుతున్నారు. ఈ మూడు పనులు క్రమపద్ధతిలో చేస్తే ఆరోగ్యం, ఆయుష్షు ఇక ఆ పరిస్థితి రాకుండా ఆరోగ్యంగా ఉండాలంటే కచ్చితంగా పాటించవలసిన చిన్న చిన్న నియమాలు ఉన్నాయి. ఆ నియమాలలో మొదటిది వ్యాయామం చేయటం. రెండవది సరైన ఆహారం. మూడవది కంటి నిండా నిద్ర. ప్రతిరోజూ వ్యాయామం చేయడం ద్వారా శరీరాన్ని దృఢంగా ఉంచుకోవడమే కాకుండా, మానసికంగానూ దృఢత్వం లభిస్తుంది. మనిషి ఆరోగ్యంగా ఉండటానికి వ్యాయామం ఎంతగానో దోహదం చేస్తుంది. ఒత్తిడిని తగ్గించడానికి వ్యాయామం ఎంతగానో ఉపయోగపడుతుంది. కాబట్టి ఆరోగ్యంగా ఉండాలనుకునే వారు తమ జీవితంలో వ్యాయామం చేయడాన్ని ఒక భాగం చేసుకోవాలి. ఈజీగా బరువును తగ్గించే నాలుగు వంటింటి పదార్థాలు ఇవే!! నిద్ర, ఆహారం విషయంలో గుర్తు పెట్టుకోవాల్సిన అంశాలివే సరైన సమయానికి నిద్రపోవడం, అనవసరమైన ఆందోళనలు మనసుకు తీసుకోకుండా ఉండడం, ప్రశాంతంగా జీవించడానికి ప్రాధాన్యతనివ్వడం, ఉదయాన్నే సూర్యోదయాన వాకింగ్ చేయడం వంటి లక్షణాలు మనిషి ఆయుర్దాయాన్ని, ఆరోగ్యాన్ని పెంచుతాయి. రోజూ కనీసం 8 గంటలైనా నిద్రపోవాలి. నిద్ర మనిషికి లేచిన తరువాత పని చేసే శక్తిని, ఉత్సాహాన్ని ఇస్తుంది. ఇక ఆహారం విషయంలో జాగ్రత్త వహించాలి. తాము ఏం ఆహారం తీసుకుంటున్నాం? ఏ సమయానికి భోజనం చేస్తున్నాం? తాము తినే ఆహారంలో పోషకాలు ఎన్ని ? వంటి వివరాలను గుర్తించి తదనుగుణంగా ఆహారం తీసుకోవాలి. బయట జంక్ ఫుడ్స్ కు గుడ్ బై చెప్పాలి.రూ. 8 కోట్ల విలువైన ఫ్లాట్ కొనుగోలు చేసిన సమంత.. ఎక్కడంటే..! జీవనశైలి మార్పులతో మంచి ఆరోగ్యం... ఆపై మంచి ఆయుష్షు వ్యాయామం, ఆహారం, నిద్ర మూడు విషయాల్లో జాగ్రత్తలు తీసుకుని జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చు అని వైద్య నిపుణులు పదే పదే చెబుతున్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాటు చేసుకుంటే రోగాల బారి నుండి బయటపడతారు. అంతేకాదు అనారోగ్యాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉన్నవారి ఆయుష్షు కూడా పెరుగుతుంది. అందుకే ఆయుష్షు, ఆరోగ్యం రెండూ కావాలంటే ఈ జీవన విధానం అలవాటు చేసుకోండి.